www.ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
ఆదివారం 30- 11 - 2025 సంపుటి : 22 సంచిక : 69
పేజీలు : 12 + 12వెల : రూ. 7/-
నిఖార్సైన జర్నలిజం
Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupati, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



ఒక్క ఎమోజీతో చెక్ పెట్టిన ఇరువురు
త్వరలోనే పెళ్లి అంటూ కుటుంబ సభ్యుల వెల్లడి

స్మృతి, పలాశ్‌ల వివాహం

## రద్దంటూ పుకార్లు

**ముంబై,నవంబర్29(నినాదం):** భారత మహిళల జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడిన క్రమంలో అనేక పుకార్లు షికారు చేస్తున్నాయి. వీరి వివాహం మొత్తానికే రద్దయ్యిందన్న వార్తలు ప్రచారం సాగాయి. వారు వివాహాన్ని పూర్తిగా రద్దు చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్తలకు స్మృతి-పలాశ్ దిష్టి రక్ష ఎమోజీతో చెక్ పెట్టారు. వారిరువురూ తాజాగా తమ ఇన్‌స్టాగ్రామ్ బయోలో దిష్టి రక్ష ఎమోజీని చేర్చుకున్నారు. దీంతో వారిరువురి మధ్య ఎటువంటి సమస్యలు లేవనే విషయంపై స్పష్టతనిచ్చినట్లైంది.

02

## విశాఖ హోటళ్లలో దారుణం

నాసిరకం, పాచిపోయిన ఫుడ్ సరఫరా
అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారుల హెచ్చరిక

విశాఖపట్టణం, (నినాదం): పర్యాటక నగరంగా పేరుగాంచిన విశాఖపట్నంలో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు కస్టమర్ల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పేరుకు మాత్రమే హంగులతో ఆకర్షిస్తూ, లోపల మాత్రం రోజుల తరబడి నిల్వ ఉంచిన పాచిపోయిన ఆహారాన్ని వేడి చేసి వడ్డిస్తున్నారు.



02

మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా..

# రెండు కార్లు ఢీ

## ఐదుగురు మృత్యువాత

కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి
మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన
మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు



***కర్నూలు,(నినాదం):*** *కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు.*


కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32),అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తా పడింది. ఆ సమయంలో బస్సులో 29మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

## ప్రమాదంపై సిఎం దిగ్భ్రాంతి

**కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు** మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసర వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

02

తక్షణ సహాయక చర్యలకు ఆదేశం
క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన



తిరుమల కల్తీనెయ్యి కేసు

## మరో 11మంది..

నిందితులుగా చేర్చిన అధికారులు




**తిరుమల,(నినాదం):** తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

02

అక్స్‌ఫర్డ్ చర్చలకు రాకుండా

## అబద్ధాల ప్రచారం

భారత్‌పై నోరు పారేసుకున్న పాక్ ప్రతినిధులు
గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి



02

న్యూఢిల్లీ, నినాదం): తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా తప్పుకోవడం అలవాటు చేసుకున్న పాకిస్తాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. వివరాల్లోకి వెళితే.. యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్- పాక్ అధికారుల మధ్య చర్చజరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణెళి, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది.

ఒకే కుటుంబంలో

## తీరని విషాదం

అంతుచిక్కని వ్యాధితో ముగ్గురు బాలల మృతి
ఘటనతో అప్రమత్తం అయిన అధికార యంత్రాంగం
గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి పర్యవేక్షణ



02

**లక్నో,నవంబర్29(నినాదం):** ఉత్తరప్రదేశ్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తీవ్ర జ్వరంతో బాధ పడుతూ గంటల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన ఆ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపింది. విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. నెబువా నౌరంగియా బ్లాక్‌లోని గులార్హియా తోలా గ్రామంలో వరుసగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. వారి మృతికి కారణాలు తెలియరాలేదు.

కర్నాటకలో మళ్లీ

## రాజకీయ సెగ

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ
ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు
2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి




02

**బెంగళూరు, నవంబర్29 (నినాదం):** కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు.

ఐబొమ్మ రవి నుంచి

## కీలక సమాచారం సేకరణ

ఐ అంటే ఇంటర్నెట్ అని వివరించిన రవి
మూడు రోజుల కస్టడీ అనంతరం చంచల్‌గూడకు తరలింపు




02

రజాధాని రైతుల నుంచి

# డబ్బులు డిమాండ్

సిఆర్‌డిఏ అధికారులతీరుపై మండిపడ్డ సిఎం
కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరిక
మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్లు
మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు



**అమరావతి (నినాదం): :** రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. వారు జెఎసిగా ఏర్పడి ప్రభుత్వంతో సంప్రదింపులకు సిద్దంగా ఉండాలన్నారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం.

ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం అని చంద్రబాబు చెప్పారు.. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించానని అన్నారు. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో

02

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ
2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,నవంబరు29 (నినాదం):** గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమికి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి



34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు
కెసిఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏంతెలుసు
కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,నవంబరు29 (నినాదం):** కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొందరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాధను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని

2వ పేజిలో..

# రజాధాని రైతుల నుంచి..

లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం అన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు. రైతులకు సంబంధించిన ప్రతి పనికి సిఆర్‌డిఏ అధికారులు డబ్బులు డిమాండ్ చేయడంపై విచారణ చేయిస్తాం అన్నారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమిని త్యాగం చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తారా అని మండిపడ్డారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది నాటికి అమరావతి నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది.. రాజధాని ప్రాంతంలో కాకుండా మిగిలిన ప్రాంతాల్లో లేఔట్స్ కి త్వరలోనే అనుమతి ఇస్తాం.. క్యాపిటల్ గెయిన్స్ కు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందన్నారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించాం.. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది.. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తాం.. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం.. త్వరలోనే ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తామని సూచించారు.

### అక్స్‌ఫర్డ్ చర్చలకు రాకుండా

## అబద్దాల ప్రచారం

### భారత్‌పై నోరు పారేసుకున్న పాక్ ప్రతినిధులు

### గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

న్యూఢిల్లీ,నవంబర్29(నినాదం): తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా తప్పుకోవడం అలవాటు చేసుకున్న పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. వివరాల్లోకి వెళితే.. యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్–పాక్ అధికారుల మధ్య చర్చజరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణెళి, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ÷సైల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు. అయితే, ఈ చర్చలో పాల్గొనకుండా భారత్ అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్ చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదని ఎక్స్‌లో రాసుకొచ్చింది. అయితే పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణెళి కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నాయాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందంతో చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే.. చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే.. తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది. పాక్ చర్చలో పాల్గొనాల్సి వస్తే బేలతనం బయటపడుతుందనే ఇలా చేసి ఉంటుందని అనుకుంటున్నారు.

## ఒకే కుటుంబంలో తీరని విషాదం

### అంతుచిక్కని వ్యాధితో ముగ్గురు బాలల మృతి

### ఘటనతో అప్రమత్తం అయిన అధికార యంత్రాంగం

### గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి పర్యవేక్షణ

లక్నో,నవంబర్29(నినాదం): ఉత్తరప్రదేశ్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తీవ్ర జ్వరంతో బాధ పడుతూ గంటల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన ఆ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపింది. విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. నెబువా నౌరంగియా బ్లాక్‌లోని గులార్హియా తోలా గ్రామంలో వరుసగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. వారి మృతికి కారణాలు తెలియరాలేదు. పింటు గౌర్ అనే వ్యక్తి కుమార్తె మంజు(7) వారం క్రితం అనారోగ్యానికి గురైంది. స్థానిక వైద్యుడి వద్ద చికిత్స అందించినప్పటికీ బాలిక కోలుకోలేదు. ఈ క్రమంలో మరో ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకే గౌర్‌కు చెందిన చిన్న కుమార్తె ఖుషి (3), కుమారుడు కృష్ణ (5) కూడా జ్వరంతో మృతి చెందారు. ముగ్గురు చిన్నారుల మృతి నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వీరి మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి.. గ్రామంలోని మిగిలిన పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. దర్యాప్తు అనంతరం పిల్లల మృతికి గల కారణాలు వెలువడతాయన్నారు. ఆరోగ్యశాఖ బృందం ఇప్పటివరకు గ్రామంలో 57 మంది పిల్లలకు మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించినట్లు ఓ అధికారి తెలిపారు. అవసరమైన వారికి మందులు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి గల కారణాలను. నీటి నమూనాలను పరిశీలిస్తున్నారు. అలాగే ఆహార పదార్థాలపైనా ఆరా తీస్తున్నారు.

## స్మృతి, పలాశ్‌ల వివాహం రద్దంటూ పుకార్లు

### ఒక్క ఎమోజీతో చెక్ పెట్టిన ఇరువురు

### త్వరలోనే పెళ్లి అంటూ కుటుంబ సభ్యుల వెల్లడి

**ముంబై,నవంబర్29(నినాదం):** భారత మహిళల జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడిన క్రమంలో అనేక పుకార్లు షికారు చేస్తున్నాయి. వీరి వివాహం మొత్తానికే రద్దయ్యిందన్న వార్తలు ప్రచారం సాగాయి. వారు వివాహాన్ని పూర్తిగా రద్దు చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్తలకు స్మృతి–పలాశ్ దిష్టి రక్ష ఎమోజీతో చెక్ పెట్టారు. వారిరువురూ తాజాగా తమ ఇన్‌స్టాగ్రామ్ బయోలో దిష్టి రక్ష ఎమోజీని చేర్చుకున్నారు. దీంతో వారిరువురి మధ్య ఎటువంటి సమస్యలు లేవనే విషయంపై స్పష్టతనిచ్చినట్లైంది. ఇటీవల ఆమె ఇన్‌స్టా ఖాతాలో పెళ్లికి సంబంధించిన పోస్టులు కన్పించకపోవడం నెట్టింట చర్చనీయాంశంగా మారింది. పలాశ్‌తో ఎంగేజ్‌మెంట్‌ను ధ్రువీకరిస్తూ.. ఎంగేజ్‌మెంట్ రింగ్‌ను చూపిస్తూ స్మృతి పోస్టు చేసిన వీడియో ఆమె ఇన్‌స్టాలో కనిపించలేదు. ఇదే వీడియోను స్మృతి స్నేహితురాళ్లు జెమీమా, శ్రేయాంక కూడా సోషల్ మీడియా ఖాతాల నుంచి తొలగించడంతో పలాశ్‌కు, ఆమెకు మధ్య మనస్పర్థలు వచ్చాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అదే సమయంలో పలాశ్ ముచ్చల్ మరో మహిళతో మంధానను కించపరుస్తూ చాట్ చేసినట్లు ఆరోపిస్తున్న స్క్రీన్‌షాట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దీంతో పలు వదంతులు వ్యాపించాయి. శుక్రవారం పలాశ్ తల్లి అమిత, ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ.. ఇప్పుడు అంతా బాగానే ఉందని, త్వరలో వారిద్దరి వివాహం జరుగుతుందని వివరించారు. 'స్మృతి మంధాన, పలాశ్ ముచ్చల్ ఇద్దరూ ప్రస్తుతం కష్టాల్లో ఉన్నారు. పలాశ్.. స్మృతిని అర్ధాంగిగా ఇంటికి తీసుకురావాలని కలలు కన్నాడు. నేను కూడా వారికి ప్రత్యేకంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకున్నా. ఇప్పుడంతా బాగానే ఉంది. వారిద్దరి వివాహం అతిత్వరలో జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సమయంలో స్మృతి–పలాశ్ ఇన్‌స్టాలో తమ బయోను అప్‌డేట్ చేయడం గమనార్హం. ఈ ప్రకటనతో ఇక పుకార్లకు తెరపడే అవకాశం ఉందని అభిమానులు ఆశిస్తున్నారు.


## ప్రమాదంపై సిఎం దిగ్భ్రాంతి

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్టు సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. కర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఐదుగురు చనిపోవడం.. మృతుల్లో చిన్నారులు ఉండటంపై విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రయాణికులు ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు మరోసారి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై ప్రయాణికుల నిర్లక్ష్యానికి తావు లేకుండా పర్యవేక్షణ పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు చేశారు. కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రులు ఆదేశించారు. ఈ ఘటన జరగడం ఎంతో బాధాకరమని.. మృతుల కుటుంబాలకు మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు సంతాపం తెలిపారు.

## రాజధాని భూములపై త్రిసభ్య కమిటీ భేటీ

### ఎంపిక చేసిన ప్లాట్లకు వాస్తు సమస్యలు

### రైతులు కోరితే మరోచోట కేటాయిస్తామన్న మంత్రి పెమ్మసాని



**అమరావతి,నవంబర్29(నినాదం):** సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాజధాని రైతులపై త్రిసభ్య కమిటీ సమావేశం జరిగిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ అధికారులతో త్రీ మెన్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. 156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఒక వేళ వాస్తు బాగాలేని రైతులు తమకు వేరే చోట కావాలని చెప్తే కేటాయిస్తారని అన్నారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని.. ఒక నెలలోనే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సెపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంఠాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు. వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు, లంక భూములపై చర్చించనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామకంఠాల్లో ఎవరికైతే ఎలాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాలు నేపథ్యంలో అన్నీ వెరి÷ఫై చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. లంక భూములు విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్ అండ్ బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుందన్నారు. ఆర్ అండ్ బి ఇవ్వాల్సిన పరిహారాన్ని సీఆర్డీఏ ముందుగా చెల్లిస్తుందన్నారు. 9 గంటలకు అని సమయం ఇచ్చామనని.. అయితే కొందరు రైతుల అలస్యంగా వచ్చారని తెలిపారు. వచ్చే సమావేశం నాటికి అందరినీ పిలుస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

### కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హీరోలను విలన్లుగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం మీద కుట్ర జరిగిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను బాంబులు పెట్టి కూల్చివేసే ప్రయత్నం జరిగిందన్నారు. గులాంల ఎగురులాట కొంత కాలమే... వచ్చే కాలమంతా గులాబీలదే అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

### ఐబొమ్మ రవి నుంచి

## కీలక సమాచారం సేకరణ

### ఐ అంటే ఇంటర్నెట్ అని వివరించిన రవి

### మూడు రోజుల కస్టడీ అనంతరం చంచల్‌గూడకు తరలింపు

హైదరాబాద్,నవంబరు29 (నినాదం): ఐబొమ్మ పూర్తిపేరు 'ఇంటర్నెట్ బొమ్మ' అని ఈ కేసులో అరెస్టయిన ఇమంది రవి వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలని అనుకున్నట్లు తెలిపాడు. డొమైన్‌లో సాంకేతిక సమస్యతో 'ఎల్' అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వెల్లడించాడు. శనివారంతో నిందితుడి రెండో విడత కస్టడీ పూర్తయ్యింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని 3 రోజులపాటు ప్రశ్నించి.. కీలక సమాచారం సేకరించారు. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాల్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవేనని చెప్పాడు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపర్చారు. ఈ క్రమంలో అతను పోలీసుల ముందు సంచలన విషయాలు వెల్లడించాడు. రవి మెయిల్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు.. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్స్‌లో 21వేలకు పైగా సినిమాలను గుర్తించారు. పైరసీ వెబ్‌సైట్స్ నుంచి సినిమాలు రికార్డింగ్ చేసినట్టు గుర్తించారు. ఓటీటీలో వచ్చే సినిమాలను కూడా రికార్డింగ్ చేసినట్టు రవి అంగీకరించినట్లు తెలిసింది. రికార్డింగ్ చేసిన ఆడియోలు, వీడియోల క్వాలిటీ పెంచేందుకు.. కరేబియన్ దీవుల్లో ఔట్‌సోర్సింగ్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి రవి పోలీసులకు వివరించాడు. తాను నిర్వహించిన వెబ్‌సైట్లపై కూడా క్లారిటీ ఇచ్చాడు. ఐబొమ్మ పూర్తిపేరు ఇంటర్నెట్ బొమ్మగా వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని.. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని భావించినట్లు తెలిపాడు. అయితే డొమైన్‌లో సాంకేతిక సమస్యతో ఓ అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవే అని రవి అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

## ఐదేళ్లలో ఒక్క డిఎస్సీ ఘనత

### వైకాపా అధినేత జగన్ తీరుపై

### మండిపడ్డ కేంద్రమంత్రి

భీమవరం,నవంబరు29 (నినాదం):గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క రిక్రూట్‌మెంట్ కూడా జరగలేదని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ విమర్శించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై శ్రీనివాస్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భీమవరం ఎస్ఆర్కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వర్మ, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో దేశంలో ఒక్క డీఎస్సీని నిర్వహించని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వమేనని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పెద్ద ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. అనకాపల్లిలో నిర్మించబోయే ఆర్ఎస్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ద్వారా 90 వేల మంది నిరుద్యోగులకు త్వరలో ఉద్యోగాలు రానున్నాయని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.


**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ – II, చెన్నై.**
**6వ అంతస్తు, అదనపు కార్యాలయ భవనం, శాస్త్రి భవన్,**
**హాడోస్ రోడ్, నుంగంబాక్కం, చెన్నై 600 006**
**OA No.243/2007(DRT-I)**
**లో**
**TRC No.674/2022 (DRC 314/2019 DRT-I)**
**దిగువ వారి విషయంలో**

బ్యాంక్ ఆఫ్ బరోదా మరియు ఇతరులు ....సర్టిఫికేట్ హోల్డర్
-వర్సెస్-
మెస్సర్స్. బాస్ ప్రొఫైల్స్ లిమిటెడ్ మరియు 8 మంది ....సర్టిఫికేట్ రుణగ్రస్తులు

**అమ్మకపు ప్రకటనను పరిష్కరించే నోటీసు**
**(ఆదాయపన్ను చట్టం 1961కు రెండవ షెడ్యూల్ యొక్క రూల్ 53తో చదువబడుతూ రికవరీ ఆఫ్ డెట్స్ & బ్యాంక్రప్టసీ చట్టంలోని సెక్షన్లు 25 మరియు 29 చూడండి)**

గౌరవనీయులైన డెట్స్ రికవరీ ట్రిబ్యునల్–1 యొక్క ప్రిసైడింగ్ ఆఫీసర్‌చే ఓఎ నెం. 243 ఆఫ్ 2007లో జారీ చేయబడిన డెట్ రికవరీ సర్టిఫికేట్ 314/2019 **తేది.12.12.2019** అమలు చేయబడినది మరియు తరువాత డెట్ రికవరీ ట్రిబ్యునల్–1 యొక్క లెర్న్డ్ రికవరీ ఆఫీసర్‌చే **రూ.54,14,54,847/- (రూపాయిలు యాభై నాలుగు కోట్ల పద్నాలుగు లక్షల యాభై నాలుగు వేల ఎనిమిది వందల నలభై ఏడు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీని సర్టిఫికెట్ డెటార్ నుండి వసూలు చేయుటకు **డిఆర్‌సి నెం.314/2019 తేది.04.01.2020లో** డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

**2.** ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ గెజిట్ నోటిఫికేషన్ నం. ఎస్.ఓ.4717 (ఇ) **తేది.04-10-2022 న** అనుసరిస్తూ అధికార పరిధి కారణంగా సదరు డిఆర్‌సి ఈ గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్–2, చెన్నైకు బదిలి చేయబడినది మరియు ఈ ట్రిబ్యునల్‌లో సదరు **టిఆర్‌సి నెం. 674/2022**గా తిరిగి నంబర్ మార్చబడినది.

**3.** దిగువ సంతకందారు సర్టిఫికేట్ హోల్డర్ బ్యాంక్‌కు వారి ద్వారా తనఖా పెట్టబడిన సర్టిఫికేట్ డెటార్ల పేరున ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులను విక్రయించుటకు ప్రతిపాదించుచున్నారు.

**ఆస్తి షెడ్యూల్ వివరణ**

ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ మండలం, కాకినాడ మున్సిపాలిటీ, హెచ్/ఓ సూర్యారావుపేట, నరసన్న నగర్, 332 చ.గ.ల విస్తీర్ణం, సర్వే నెం.165 భాగం, పాత మున్సిపల్ వార్డ్ నెం.29, ఫ్లాట్ నెం. బి–8, మున్సిపల్ డోర్ నెం.66-3-5ఎ, గల భూమి మరియు భవనం, **సరిహద్దులు: తూర్పు:** పి. శేషయ్య యొక్క ఇల్లు ఫ్లాట్ నెం. బి-7-15-1'-9", **దక్షిణం:** డాక్టర్ మొహమ్మద్ రఫీ ఇల్లు 21'-1'-0", **పడమర:** రోడ్-15'-1-9", **ఉత్తరం:** రోడ్ 21-1'-0".

**తేది.19.12.2025 ఉదయం 11.30 గంటలకు** అమ్మకపు ప్రకటన రూపొందించడానికి మరియు దాని నిబంధనలను పరిష్కరించడానికి నిర్ణయించబడిందని మీకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది. మీరు సదరు ఆస్తి లేదా దానిలోని ఏదైనా భాగానికి సంబంధించిన ఏవైనా తాకట్టు రుణభారములు, ఛార్జీలు, క్లెయిమ్‌లు లేదా రుణ బాధ్యతలను ఈ క్రింది సంతకందారు దృష్టికి తీసుకురావాలని మిమ్మల్ని కోరడమైనది.

**సర్టిఫికేట్ రుణగ్రస్తులకు పంపిన 10.11.2025 నాటి రూల్ 53 నోటీసు అందించబడనందున ఈ రూల్ 53 నోటీసు ఇప్పుడు ఈ వార్తాపత్రికలో ప్రచురించబడుతోంది.**

**నవంబర్ 27, 2025 తేదీన** ఈ ట్రిబ్యునల్ సీల్‌తో నాద్వారా ఈ ప్రకటన జారీ చేయడమైనది.

**(ఎస్. సుదర్శన్)**
**రికవరీ అధికారి**


## విశాఖ హోటళ్లలో దారుణం

### నాసిరకం, పాచిపోయిన ఫుడ్ సరఫరా

### అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారుల హెచ్చరిక

విశాఖపట్టణం,నవంబరు29 (నినాదం): పర్యాటక నగరంగా పేరుగాంచిన విశాఖపట్నంలో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు కస్టమర్ల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పేరుకు మాత్రమే హంగులతో ఆకర్షిస్తూ, లోపల మాత్రం రోజుల తరబడి నిల్వ ఉంచిన పాచిపోయిన ఆహారాన్ని వేడి చేసి వడ్డిస్తున్నారు. రుచి కోసం రకరకాల రంగులు, హానికరమైన రసాయనాలు కలుపుతూ ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎన్నిసార్లు తనిఖీలు చేపట్టినా యాజమాన్యాల తీరు మారకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి హోటళ్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తాము తినే పదార్థాలు తాజావా కాదా అని నిర్ధారించుకోవాలని హచ్చరించారు. నగరంలో హోటళ్ల అరాచకం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, ఆహార భద్రతా ప్రమాణాల శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో అధికారులకు కళ్లు బైర్లు కమ్మే దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. దాదాపు ఏ రెస్టారెంట్ చూసినా కల్తీగా మారిపోయింది. ఈ ఏడాది ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విస్తృత తనిఖీల్లో 40 హోటళ్లు, రెస్టారెంట్లలో కిలోల కొద్దీ నిల్వ ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా 17 హోటళ్లలో అత్యంత దారుణ స్థితిలో ఉన్న ఆహారాన్ని గుర్తించి, వాటిపై కేసులు నమోదు చేశారు. అక్కయ్యపాలెంలోని నరసింహ నగర్ లో ముంతాజ్ హోటల్ ఈ ఏడాది జూన్ నెలలో జరిపిన తనిఖీల్లో ఇక్కడ కుళ్లిపోయిన కోడిగుడ్లు,

చికెన్, చేప, రొయ్య వంటకాలను గుర్తించారు. హోటల్‌పై కేసు కూడా నమోదు చేశారు. అలాగే, ఏంవీపీ కాలనీలో గల ఆహా ఏమి రుచులు రెస్టారెంట్ లో ఆగస్టు 22న జరిపిన దాడుల్లో ఈ రెస్టారెంట్లో నాలుగైదు రోజులకు మించి నిల్వ ఉన్న 85 కిలోల చికెన్, మటన్, రొయ్యలు, చేపలను అధికారులు గుర్తించారు.మరో హోటల్ సెలబ్రేషన్స్ పై తనిఖీ చేయగా నిల్వ ఉంచిన బిర్యానీ లభించింది. అలాగే, నగరంలో దాదాపు 1000 వరకు హోటళ్లు, రెస్టారెంట్లలో ఉన్న ఎక్కడ తనిఖీ చేసినా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు దొరకడంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ హోటల్స్ తీరు మారడం లేదు. రోజుల తరబడి నిల్వ చేసిన ఆహార పదార్థాలను తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## దూసుకొస్తున్న దిత్వా తుఫాన్

### అధికారులతో హోంమంత్రి సమీక్ష... అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

# కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

**బెంగళూరు, నవంబర్29 (నినాదం):** కర్నాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్య మంత్రి సిద్దరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేం దుకుఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉద యం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరినివాసంలో అల్పాహార సమావేశం కోసంముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించారు. అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్ధరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లా డుకున్నట్టు సమాచారం. ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన తర్వాత, ఎవరు రాష్ట్రానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్ఠానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్దారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయం లో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. అయితే, అదే సమయంలో పార్టీ హై కమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పుకొస్తున్నారు. దీంతో ఈ ఇప్పుడు ఈ అంశం మీద అందరి దృష్టి పడింది. మరోవైపు, ఢిల్లీలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో స్ట్రాటజీ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ సమావే శానికి ఇరువురు నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయం కర్నాటక రాజకీయాల్ని కొత్త మలుపు తిప్పవచ్చు. దీంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కెసి వేణుగోపాలు ఆదే శంతో తాము ఇద్దరం భేటీ అయ్యామని డిప్యూటి సిఎం డికె శివకుమార్ చెప్పారు. తాము 2028 ఎన్నికల గురించి చర్చించా మని సిఎం సిద్ధరమాయ్య అన్నారు. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నా మని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు.నెలరోజుల ముందు నుంచి అంద రిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా– జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచే శారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొం టోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ÷నైల్ అని పేర్కొన్నారు.

సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా..

ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

# సైబర్ మోసాలపై పోలీస్ కళాబృందంతో అవగాహన




**గోదావరిఖని,నవంబరు29(నినాదం):** గోదావరిఖని విఠల్ నగర్‌లో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్, సైబర్ మోసాలు, డ్రగ్స్ ప్రమాదాలు, మహిళల భద్రత వంటి అంశాలపై నాటకాల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలని గోదావరిఖని వన్టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి సూచించారు. డ్రగ్స్ విక్రయం కనిపించిన వెంటనే సమాచారమివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనూష, స్టేషన్ సిబ్బంది, బ్లూ కోల్ట్స్ సభ్యులు పాల్గొన్నారు.

# అల్లూరు చిన్న వ్యాపారికి గణతంత్ర దినోత్సవ ఆహ్వానం



**గోదావరిఖని,నవంబరు29(నినాదం):** పెద్దపల్లి జిల్లా అల్లూరు ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారి బాలసాని నిర్మలకు జనవరి 26, 2026న న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రభుత్వం ఆహ్వానం పంపింది. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ స్వయంగా నిర్మలను అభినందించారు. పీఎం స్వనిధి పథకంలో మొదటి నుంచి మూడో విడత వరకు రుణాలు పొందుతూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసిన నిర్మల, నగదు రహిత లావాదేవీల ద్వారా 5,340 క్యాష్‌బ్యాక్ సంపాదించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. ఆ విజయాలతో ఆమెకు, ఆమె భర్త రవికుమార్ గౌడ్‌కు మేప్మా మిషన్ డైరెక్టర్ నుంచి ఆహ్వానం లభించింది.

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

## సిద్దిపేటలో హరీష్ రావు బైక్ ర్యాలీ.. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ నివాళి

**హైదరాబాద్,నవంబర్29(నినాదం)**: రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. సిద్దిపేటలో అంబేడ్కర్ విగ్రహానికి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోనూ దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ భవన్‌కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ.. కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డిలో అమరవీరులకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్ ఇతర బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.

# 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

## ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్

**హైదరాబాద్,నవంబర్29(నినాదం)**: దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు. కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు. పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యమని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయని.. జై తెలంగాణ అని నినదిస్తున్నాయి.. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు.

# తిరుమల కల్తీనెయ్యి కేసు

## మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు

తిరుమల,నవంబర్29(నినాదం): తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

# ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Home Finance

[illegible]

**డిమాండ్ నోటీసు**

[illegible]

| క్ర. సం. | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|---|
| 1 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 2 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 3 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 4 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 5 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 6 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 7 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 8 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 9 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 10 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 11 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |
| 12 | [illegible] | [illegible] | 18.11.2025 [illegible] | [illegible] |

[illegible]

తేది: 18.11.2025

# న్యాయ అవగాహన అవుట్ రీచ్ కార్యక్రమం విజయవంతం





**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, వివేకానంద నగర్ కాలనీ, సుమిత్ర నగర్, అనంత లా కళాశాల గ్రామీణ ప్రాంతాల్లో న్యాయ విద్యను ప్రోత్సహించే తన నిబద్ధతలో భాగంగా, 28 నవంబర్ 2025న సంగారెడ్డి జిల్లా చింతల్‌చెరువులోని కార్మెల్ స్కూల్‌లో తన వార్షిక న్యాయ సహాయం మరియు న్యాయ అవగాహన అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం కళాశాలలోని ఫైనల్ ఇయర్ విద్యార్థులు LLB జనరల్ - 5 సంవత్సరాలు, LLB (Hons) - 5 సంవత్సరాలు LLB జనరల్ - 3 సంవత్సరాలు) నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో యువ విద్యార్థుల లో కీలక న్యాయపరమైన అంశాలపై అవగాహన పెంచే లక్ష్యంతో కార్మెల్ స్కూల్‌కు చెందిన 1,100 మందికి పైగా విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అవుట్‌రీచ్‌లో భాగంగా, మొత్తం ఐదు విద్యార్థి బృందాలు వివిధ సామాజికంగా సంబంధించిన అంశాలపై ప్రభావవంతమైన ఆకర్షణీయమైన న్యాయ అవగాహన స్కిట్‌లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులు విచ్చేసి కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు. బ్రదర్ మరియానంద్ రెడ్డి, ప్రిన్సిపాల్, కార్మెల్ స్కూల్ డాక్టర్ ఎం.వి. చంద్రమతి, ప్రిన్సిపాల్, అనంత లా కళాశాల బ్రదర్ అల్బినస్ బా, వైస్ ప్రిన్సిపాల్, కార్మెల్ స్కూల్‌బీ బి. లక్ష్మి ప్రసన్న, లీగల్ ఎయిడ్ ఇన్‌ఛార్జ్, అనంత లా కళాశాల. సామాజికంగా సంబంధిత అంశాలను సమాచారంతో కూడిన, సృజనాత్మక పద్ధతిలో ప్రదర్శించిన విద్యార్థుల ప్రయత్నాలను ప్రముఖులు ప్రశంసించారు. పిల్లలలో న్యాయ అవగాహన యొక్క ప్రాముఖ్యతను వారు నొక్కిచెప్పారు మరియు గ్రామీణ సమాజాలకు న్యాయ అక్షరాస్యతను అందించడంలో అనంత లా కళాశాల యొక్క నిరంతర ప్రయత్నాలను కొనియాడారు. హక్కులు, చట్టాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవసరమైన జ్ఞానంతో గ్రామీణ ప్రజలకు సాధికారత కల్పించడానికి కళాశాల ఇటువంటి అర్థవంతమైన అవుట్‌రీచ్ కార్యకలాపాలను కొనసాగించడానికి ఉద్దేశించింది.




# సర్పంచ్ పదవి కోసం ఎస్సై ఉద్యోగానికి రాజీనామా!

## పుట్టిన ఊరికి సేవ చేయడమే లక్ష్యం అంటున్న మాజీ ఎస్సై పులి వెంకటేశ్వర్లు.



**కోదాడ/రూరల్ (నినాదం):** సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఓ ఎస్సై తన ఉద్యోగానికి రాజీనామా చేసిన ఘటన వైరల్ గా మారింది. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ ఎస్సై పులి వెంకటేశ్వర్లు ఇంకా 5 నెలలు సర్వీస్ ఉండగానే అకస్మాత్తుగా వీఆర్ఎస్ తీసుకుని స్వచ్ఛంద పదవి విరమణ చేశారు. తన స్వగ్రామం కోదాడ మండలం గుడిబండ నుంచి పోటీకి ఎస్సై వెంకటేశ్వర్లు సిద్ధమయ్యారు. పుట్టిన ఊరికి సేవ చేయడమే నా లక్ష్యం అని..అందుకే సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి సిద్దపడి తన ఎస్సై ఉద్యోగానికి రాజీనామా చేశానని వెంకటేశ్వర్లు తెలిపారు. సర్పంచ్ పదవి అంటే అప్పుల పాలవ్వడమేనంటూ ఓ వైపు మాజీ సర్పంచ్ లు వాపోతున్న నేపథ్యంలో చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామానికి సేవ చేస్తానంటూ వెంకటేశ్వర్లు ముందుకు రావడం విశేషం. రాజకీయాల్లో రాణించే లక్ష్యంతో తరుచూ ఐఏఎస్, ఐపీఎస్ నుంచి చిన్న ఉద్యోగుల వరకు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగడం చూస్తుంటాం. అలా ఎన్నికల బరిలోకి దిగిన అధికారులు, ఉద్యోగులలో కొందరే తాము అనుకున్న రాజకీయలక్ష్యాలను, పదవులను అందుకుంటున్నారు. అయితేనేమి న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలలో కీలకమైన చట్టసభలలో అడుగుపెట్టి..కార్యనిర్వాహక పగ్గాలు అందుకోవాలనుకునే ఉద్యోగులు తరుచూ రాజకీయాల్లోకి వచ్చి తమ అదృష్టాన్ని పరిక్షించుకుంటున్నారు. తెలంగాణలో ఐఏఎస్ వెంకట్రామ్ రెడ్డి, డీటీవో చంద్రశేఖం (బీఆర్ఎస్), ఆంధ్రలో ఐఏఎస్ అధికారి ఏ.ఎండి. ఇంతియాజ్(వైసీపీ) రాజకీయాల్లోకి వచ్చారు. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ సొంత పార్టీనే పెట్టారు. ఇలా చెప్పుకుంటు పోతే ఉద్యోగాలకు రాజీనామాలు చేసి.. రాజకియాల్లోకి చేరిన నేతలు చాలమందినే ఉన్నారు. అలాంటి వారి పరంపర కొనసాగుతుండటం విశేషం.

# జిల్లా స్థాయి సైన్స్ ఇన్స్ ఫైర్ అవార్డులు సాధించిన గురుకుల పాఠశాల బాలికలు




**మల్యాల ,నవంబర్ 29(నినాదం) :** జగిత్యాల జిల్లాలో శని వారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ (2025-26)ఇన్స్ ఫైర్ అవార్డ్స్ (2024-25)ఎగ్జిబిషన్ సంయుక్త నిర్వహణలో భాగంగా జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో తాటిపెల్లి గురుకుల పాఠశాల లో 2 సంవత్సరం బైపిసి చదువుతున్న ఎ లక్ష్య ప్రథమ స్థానం లో నిలిచింది సబ్ థీమ్ వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు మొక్కల కు ప్రత్యామ్నాయలు అలాగే యంపిసి చదువుతున్న విద్యార్థి ని శరణ్య సెమినార్ లో ప్రథమ స్థానం అంశం: సాధించి ప్లాస్టిక్ నియంత్రణ , రిక్రియేషన్ మ్యాథమెటికల్ మోడలింగ్ లో 6వ తరగతి చదువుతున్న బి సాన్విక ద్వితీయ స్థానం లో నిలిచింది అంశం:హనోయి టవర్ ఈసందర్భంగా మండల విద్యాధికారి జయసంహ రావు ,ప్రిన్సిపాల్ మానస,పి ఈ టి మధులిక,గైడ్ టీచర్లు శారద,అనిత, నాగరాజు తదితరులు ఉన్నారు.

# ప్రతి రైతుకు యూరియా అందేలా పక్కా ప్రణాళిక

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

### యూరియా అమ్మకాల పర్యవేక్షణ.. యాప్ ను ప్రతి ఒక్క డీలర్ వినియోగించాలి

### యాప్ పై ఎరువుల డీలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్




**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 29(నినాదం):** జిల్లాలోని ప్రతి రైతుకు అవసరమైన యూరియా అందేలా పక్క ప్రణాళిక రూపకల్పన చేశామని,జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ పై ఎరువుల డీలర్లకు నిర్వహించిన,శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గత ఏడాది కంటే 7 నుంచి 8 వేల మెట్రో టన్నుల యూరియా సరఫరా అధికంగా జరిగినప్పటికీ వానాకాలం సమయంలో యూరియా సమస్య ఉత్పన్నమైందని,తనిఖీల లో 4 డీలర్ల షాప్ లోను సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు.యాప్ ద్వారా రైతులు పద్ధతి ప్రకారం సాగు చేసే పంటల ఆధారంగా యూరియా అమ్మకాలు జరపాలని తెలిపారు. రైతులు సాగు చేస్తున్న పంట,ఎంత యూరియా అవసరం అవుతుంది, ఇప్పటి వరకు ఎంత యూరియా కొనుగోలు చేశారు,ఇంకా ఎంత అవసరం ఉంది వంటి వివరాలు యాప్ లో నమోదవుతాయని అన్నారు.రైతు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా ఈ యాప్ ద్వారా నియంత్రించే అవకాశం ఉందని అన్నారు. ఎరువుల డీలర్లు తప్పనిసరిగా యూరియా విక్రయం సమయంలో ఈ యాప్ వినియోగించి యూరియా అమ్మకం వివరాలను వీటిలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. యూరియా కృత్రిమ కొరత సమస్య యాప్ ద్వారా తొలగిపోతుందని అన్నారు. యాసంగి సీజన్ కు అవసరమైన మేర యూరియా పెద్దపల్లి జిల్లాలో అందుబాటులో ఉందని,ప్రతి ఒక్క రైతుకు యూరియా చేరేందుకు ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.ఈ యాప్ ను ప్రతి ఒక్క డీలర్ తప్పనిసరిగా వినియోగించుకొని రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని,యాప్ వినియోగించని డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,పి.డి.ఏ అంజని,యూరియా డీలర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య

**జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం) :** తన భర్త సంపాదన సరిపోవడం లేదని మానసికంగా కృంగిపోతు పాతకాల విజయరాణి (35) అనే వివాహిత ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. మృతురాలి తండ్రి గంగారపు చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం, జమ్మికుంట మండలంలోని కేశవపూర్ గ్రామానికి చెందిన పాతకాల కిరణ్ కుమార్ కు 16 సంవత్సరాల విజయ రాణి ని ఇచ్చి వివాహం చేశామని మా అల్లుడు కిరణ్ కుమార్ పెయింటింగ్ వర్క్ చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడని వారికి ముగ్గురు కుమారులు ఉన్నారని తెలిపారు. తమ అల్లుడు పనిచేసే వచ్చే ఆదాయం సరిపోడం లేదని ఆ డబ్బుతో జీవించడం కష్టంగా ఉందని తరచూ మాతో చెప్పుకుంటూ బాధపడేదని అందులో భాగంగానే శుక్రవారం తమ కూతురిని చూడడానికి కేశవపూర్ కు రావడం జరిగిందని అదే ఉదయం 9 గంటల సమయంలో అందరం ఇంట్లో ఉండగా వెనక్కి వెళ్లిన తమ కూతురు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని వెంటనే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం జమ్మికుంట పట్టణంలోని శ్రీ విజయ సాయి ఆస్పత్రికి తీసుకొని రాగా శనివారం మృతి చెందిందని మృతురాలి తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్29(నినాదం):** చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 'డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఓసి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ ఉంటుందని, హెలిపాడ్ పరిసరాల్లో గ్రీన్ రూమ్ వాహనం, భద్రతా చర్యలు, పరిశుభ్రత వంటి అంశాలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టేట్ చాంబర్ వద్ద కూడా పరిశుభ్రతను నిర్ధారించి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ శిలాఫలకం వద్దకు చేరుకునే వివిఐపీల రవాణా కోసం మినీ బస్సులు ఏర్పాటు చేసి, ఈ ప్రక్రియను పాల్వంచ తాసిల్దార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. శిలాఫలకం వద్ద పూల అలంకరణ, గ్రీన్ మ్యాట్ ఏర్పాట్లు, వీఐపీల ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాల ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సింగరేణి మైనింగ్ కాలేజ్ ఏర్పాటుతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందే వరకు జరిగిన చారిత్రాత్మక ఘట్టాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు కూడా ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో జరగాలని తెలిపారు. వీఐపీల స్వాగతం మరియు సన్మాన కార్యక్రమాల్లో పాల్గొనబోయే విద్యార్థులు, ప్రొఫెసర్లు ముందుగానే ఖరారుచేయాలని సూచించారు. ఉదయం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు కూడా చేయాలని సూచించారు.

అగ్నిమాపకశాఖ తగిన సంఖ్యలో ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు హెలిపాడ్, కాన్వాయ్ మార్గం, సభా ప్రాంగణం వద్ద అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి తగిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతర్గత రహదారుల మరమ్మత్తులు, అకాడమిక్ బ్లాక్ భవనాల వైట్‌వాష్ వంటి మౌలిక పనులను పంచాయతీ శాఖ అత్యవసరంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. రహదారులు, వేదిక, సౌండ్ సిస్టమ్ వంటి పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆర్అండ్‌బి శాఖకు ఆదేశాలు జారీ చేశారు. మిషన్ భగీరథ అధికారులు సభా ప్రాంగణం, గ్యాలరీలలో తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ జనరేటర్లు మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలు, విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక సర్వీసులు నడపాలని సూచించారు. ఇంటర్ కళాశాల, ఐటీఐ, పాలిటెక్నిక్, అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు సభలో విచ్చేలా రవాణా శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు భోజన సదుపాయం మహిళా సంఘాల సభ్యుల సమీకరణ పర్యవేక్షించాల్సిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనను ఆదేశించారు. సభా ప్రాంగణం వద్ద పుట్టగొడుగుల పెంపకం, సోలార్ డ్రైయర్, లైవ్లీహుడ్ ప్రాజెక్టులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అనుమతులు రేపటి కల్లానే పూర్తిచేయాలని, డిసెంబర్ 1 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రోటోకాల్ అమలు, వీఐపి ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో వ్యవహరించాలని సూచించారు.

సమీక్ష అనంతరం కలెక్టర్, ఎస్పీ, అధికారులు కలిసి శిలాఫలకం పరిసరాలు, సభా ప్రాంగణం, వేదిక, రవాణా మార్గాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి, తగిన సూచనలు జారీ చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటన ఓ కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఈ పర్యటనను ఘనవిజయవంతం చేయడానికి శాఖలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకుగాను భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమం మొత్తం ప్రోటోకాల్‌కు పూర్తిస్థాయిలో అనుగుణంగా సాగేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని విభాగాల సమన్వయంతో బలమైన భద్రతా ప్రణాళికను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సీఎం కాన్వాయ్ ఆగే ప్రతి స్థలం, మార్గమధ్య ప్రాంతాలు, సభా ప్రాంగణం, శిలాఫలకం వద్ద ఏర్పాటు చేసిన వేదికల వద్ద సిబ్బందిని తగిన బందోబస్తుతో మోహరించామని వివరించారు. అలాగే వీఐపీల రాకపోకలకు సంబంధించిన ప్రత్యేక వాహన పాసులు, వాహనాల నిల్వ, ప్రవేశ నియంత్రణ, గేటు నిర్వహణ వంటి అంశాలను ఖచ్చితమైన పరిశీలనతో అమలు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఇంటెలిజెన్స్ వింగ్, ట్రాఫిక్ వింగ్, లా అండ్ ఆర్డర్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయనున్నాయని చెప్పారు. సభకు భారీగా వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే ప్రణాళిక చేసినట్టు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల తాగునీటి సరఫరాకు చర్యలు

### మంత్రి తుమ్మల

### పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం):** ఖమ్మం నగరంలో 24 గంటలపాటు నాణ్యమైన త్రాగునీటి సరఫరా కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మంత్రి తుమ్మల నగరం లోని 35వ డివిజన్‌లో పర్యటించి, 50.25 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగర అభివృ ద్ధి పనులు దీర్ఘకాలం నిలిచేలా, నా ణ్యత తో పూర్తిచేయాలని సూచిం చారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రం గా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతగా పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణలో కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమిషనర్‌కు పూర్తి స హకారం అందించాలని సూచించా రు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్లు మం జూరు అయ్యాయని, చేపట్టాల్సిన పనులపై అధికారులు, ప్రజా ప్రతిని ధులు కలిసి డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. డిసెంబర్‌లో అమృత్ పనులకు టెండర్ పిలిచి, వచ్చే వేసవికల్లా పనులు పూర్తి చేసి నగరానికి 24ఐ7 త్రాగునీటి సరఫరా అందించేలా చర్యలుతీసుకుంటామని చెప్పారు. అదనంగా నగరంలో డ్రైయిన్ నిర్మాణానికి మరో 200 కోట్ల పనులు కొనసాగు తున్నాయని వెల్లడించారు. ఖమ్మం ఖిల్లాకు రోప్‌వే సౌకర్యం, లకారం చెరువు వద్ద శిల్పారామం, వెలుగు మట్ల వద్ద అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభి షేక్ అగస్త్య, కార్పొరేటర్లు, అధికారు లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నా రు.

# అందరి ఆశీస్సులతో డీసీసీ అధ్యక్షులుగా నియమితులయ్యా..

### డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం) :** అందరి ఆశీస్సులతో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైనట్లు నగేష్ రెడ్డి తెలిపారు. శనివారం అయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగేష్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 1న నగరంలోని లక్ష్మి కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఏఐసిసి, పీసీసీ, నిజామాబాద్ ఎమ్మెల్యేలు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి పీసీసీ అధ్యక్షలు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే లు హాజరవుతారని అన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నుడా చైర్మన్ కేశ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నాయకులు జావిద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి మాధవి దేవికి ఘన స్వాగతం



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా కేంద్రానికి అధికారిక కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం శనివారం ప్రభుత్వ అతిథి గృహానికి చేసుకున్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి కి జిల్లా అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. వి. ఎన్ భారత లక్ష్మీ, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంతెని రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు లు పూల మొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి జిల్లా వివరాలు, అమలు అవుతున్న ప్రగతిపతకాలు, వర్షాకాల నేపథ్యంలో రైతులు సాగు చేసిన పంట పరిస్థితులు జస్టిస్ మాధవి దేవికి వివరించారు. జాతీయ న్యాయసేవ ప్రాధికార సంస్థ నాల్సా నిర్వహించే కార్యక్రమాలకు చేదోడుగా నిలుస్తున్నామని ఆయన తెలిపారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రతి జాతీయ లోక్ అదాలత్ కు జిల్లా పోలీస్ శాఖ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు జస్టిస్ మాధవి దేవికి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ ఆలోచనధార నుండి వెలువడి నవంబర్ 16 న జిల్లా వ్యాప్తంగా నిర్వాహించిన స్పెషల్ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థతో కలిసి నడిచినట్లు వివరించారు. న్యాయం కోసం పరితపించే, అభ్యర్థించే ప్రతి పౌరునికి న్యాయసేవలు అందించడంలో జిల్లా పరిపాలన, పోలీస్ శాఖలు, జ్యూడిషియారీ ఉమ్మడిగా ఉండి విధులు నిర్వహిస్తేనే అనుకున్న చట్ట ప్రయోజనాలు ప్రజల దరికి త్వరితిగతిన చేరుతాయని జస్టిస్ మాధవి దేవి అన్నారు. అధికారిక వ్యవస్థల లక్ష్యం రాజ్యాంగ ఫలాలు ప్రజలపరం చేయడమేనని ఆమె అన్నారు.

# కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజమే

### తెలంగాణ జాగృతి రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షుడు నవీన్ రెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం) :** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజమని తెలంగాణ జాగృతి రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షుడు నవీన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021 ఏప్రిల్ 22న కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాం సాగర్ కు గోదావరి నీళ్లు చేరాయని, అవి కేవలం ఆ సంవత్సరం యాసంగి సీజన్ పంటలను కాపాడేందుకు మాత్రమే ఆ నీటిని ఉపయోగించారన్నారు. ఆ తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజాం సాగర్ కు నీటిని తరలించాల్సిన అవసరం రాలేదన్నారు. 2023 జూలైలో ఎస్ఆర్ఎస్ పీ పునరుజ్జీవం ప్రాజెక్టు ద్వారా 2.50 టీఎంసీల నీటిని ఎస్ఆర్ఎస్పీ లోకి ఎత్తిపోశారన్నారు. ఆ తర్వాత ఎగువ నుంచి వరద రావడంతో ఎత్తిపోసిన నీళ్లతో పాటు వరద నీళ్లు స్పెల్ వే గేట్ల ద్వారా గోదావరిలోకి.. ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలను దాటుకొని బంగాళాఖాతంలోకి చేరాయన్నారు. ప్రశాంత్ రెడ్డి మాటలు ఎలా నిజమవుతాయని ప్రశ్నించారు. ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవం ప్రాజెక్టు ఇరిగేషన్ చరిత్రలోనే అత్యంత అవినీతి మయమైందన్నారు. రూ. 1067 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు.. నాలుగేళ్లలోనే రూ.2 వేల కోట్లకు ఎలా చేరిందని ప్రశ్నించారు. తెలంగాణ జాగృతి నాయకుల అవంతి మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి నువ్వు రెండుసార్లు ఎలక్షన్లు గెలవడానికి కవిత కారణం కాదా అని ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాకు పది సంవత్సరాలు మంత్రిగా ఉండి నువ్వేం చేసావో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత మాట్లాడింది ముమ్మాటికి నిజమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుదం రవిచందర్ శ్రీనివాస్ గౌడ్, విజయలక్ష్మి, శేఖర్, రాజు, గురురాజు, మీసాల శంకర్, ఎండల ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, దొంత ప్రవీణ్ కుమార్, సాయి కృష్ణ ,శోభ, తదితరులు పాల్గొన్నారు.


## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన డీసీసీ అధ్యక్షుడు



**ఖమ్మం, నవంబర్ 29(నినాదం):** జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ..పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని శనివారం నగరంలోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి సత్యనారాయణకు శాలువా కప్పి అభినందించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, ముళ్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో బంపర్ ఆఫర్

### నీటిపన్ను తానే చెల్లిస్తానని హామీ



**పాలేరు, నవంబర్ 29(నినాదం):** నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన రావెళ్ళ కృష్ణారావు ఈ సారి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. తనను సర్పంచ్గా గెలిపిస్తే గ్రామంలోని అందరి ఇంటి నీటి పన్ను తానే చెల్లిస్తానని ఆయన గ్రామస్తులకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో మేనిఫెస్టో విడుదల చేశారు. దేవాలయాల ఉత్సవాలకు నిధులు, ఇంటింటికి ఉచిత మినరల్ వాటర్, పెళ్ళిళ్ళు, జాతరలకు ఉచిత డీజే, మైక్లు అందిస్తానని కూడా మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

# నాటి దీక్షాదివస్.. తెలంగాణ సాధించిన దివ్యాస్త్రం

### నేడు కాంగ్రెస్, బీజేపీ లను బొంద పెట్టే బ్రహ్మాస్త్రం

### స్థానిక సంస్థల ఎన్నికల 'యుద్ధానికి' బీఆర్ఎస్ సిద్ధం

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం):** నాటి దీక్షాదివాస్ తెలంగాణ సాధించిన దివ్యాస్త్రం. నేడు ప్రజావ్యతిరేక కాంగ్రెస్, బీజేపీ లను బొంద పెట్టే బ్రహ్మాస్త్రం అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో శని వారం పెద్ద ఎత్తున నిర్వహించిన దీక్షాదివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో కేసీఆర్ ది ఎప్పటికీ చెరిపేయలేని సంతకమన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరివల్ల కాదన్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టిన దీక్షా దివాస్ చరిత్రలో చెరిగిపోని సంతకం. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన దమ్మున్న నేత కేసీఆర్ అని, తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన యోధుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి స్వరాష్ట్ర కల సకారానికి పునాది పడిన రోజు అన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను 36 పార్టీలను ఒప్పించి ,మెప్పించి రాష్ట్రం సాధించిన గొప్ప ఉద్యమ నేత కేసీఆర్ అని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ చెట్టు తల్లి వేరు లాంటివారని ఎవడో వచ్చి పీకేయడానికి కేసీఆర్ మొక్కకాదని, వటావృక్షమని స్పష్టం చేశారు. అబద్దాల హామీలిచ్చి కాంగ్రెస్ కు ఓట్లెయాలని దండంపెట్టి నేడు అమలు చేయలేక ఆ హామీలకు పిండం పెడుతున్నారు. కేసీఆర్ ఇచ్చిన 24 గంటల కరెంటు వెలుగులు పోయి మళ్లీ చీకట్ల తెలంగాణ వచ్చిందని, రైతు బంధుకు రాం రాం పలికిండని, రెండు లక్షల రుణమాఫీ పేరుతో రైతులకు టోపీ పెట్టిండు అని, పెన్షన్లు మాయం చేసి అవ్వాతాతలకు గాయం చేసిండన్నారు. ఉద్యమ బాటలోఆశాలు, అంగన్ వాడీలు, ప్రభుత్వ ఉద్యోగులు, నిధుల కోసం గ్రామ పంచాయతీ సిబ్బంది పోరుబాట పట్టిండ్రన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించి ఉండకపోతే రేవంత్ సీఎం కాదు కదా చెప్రాసీ కూడా అయివుండేవాడు కాదన్నారు. ఇక్కడి బుద్దరు ఖాన్ మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడు కాలేడని, భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా? అల్జీమర్ సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కాగలరా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ది 60 లక్షల సైన్యమని మా కార్యకర్తలు వ్యక్తులు కాదు మహాశక్తులు అన్నారు. కేసీఆర్ 500 కే వీ ట్రాన్స్ ఫార్మర్ అయితే మా కార్యకర్తలు 3 పేజ్ కరెంటు అని ముట్టుకుంటే మాడి మసై పోతారన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత పెల్లు బికిందని, మళ్లీ వచ్చేది కేసీఆరేనంటూ ఎక్కడికక్కడ అన్నివర్గాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా గులాబీ గడ్డ కేసీఆర్ అడ్డా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా. మాజీ ఎమ్మెల్సీ వి.జి గౌడ్. మాజీ జడ్పీ ఛైర్మన్ విఠల్ రావు. ఆయేషా ఫాతీమా. మాజీ మేయర్ నీతుకిరణ్. ఉద్యమకారులు .బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్‌నగర్ మాజీ సర్పంచ్ మిస్సింగ్..!?

### ఎన్నికల వేళ ఇల్లందులో కలకలం

### మిస్సింగ్ వెనుక రాజకీయ కుట్ర కోణం...?

### పోలీసులకు కుటుంబసభ్యులు ఫిర్యాదు



బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**ఇల్లందు, నవంబర్ 29, (నినాదం):** సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సుభాష్ నగర్ మాజీ సర్పంచ్, ప్రస్తుతం అదే పంచాయతీ అభ్యర్థిగా పోటీలో ఉన్న వల్లాల మంగమ్మ మిస్సింగ్ తీవ్ర కలకలం రేపుతోంది. గడిచిన రెండు రోజుల నుండి తన భార్య కనిపించడం లేదని వల్లాల నరసయ్య అలియాస్ వంట నరసయ్య, ఆమె కుమారుడు మణికంఠ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..

గతంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా మండలంలోని సుభాష్ నగర్ పంచాయతీకి వల్లాల మంగమ్మ పోటీ చేసి గెలుపొందింది. శుక్రవారం రాత్రి నుంచి కనబడటం లేదు. భర్త కుమారుడు తెలిపారు. ఈనెల 28వ తేదీ రాత్రి నుంచి తన ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని తమ బంధువులు, తెలిసిన వాళ్ళ ఇండ్లలో వెతికినప్పటికి ఆచూకీ తెలియడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం ఇల్లందు పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ అయినట్లు ఫిర్యాదు చేశామన్నారు. తమ ఇంట్లో ఎలాంటి గొడవలు లేవని, తాము ఎవరితో ఘర్షణలు పెట్టుకోమని తెలిపారు.

**మిస్సింగ్‌పై బిఆర్ఎస్ అనుమానం**

డిసెంబర్ 3న సుభాష్ నగర్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా వల్లాల మంగమ్మ నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సమయంలో ఆనె మిస్సింగ్ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్-హరిసింగ్ నాయక్ దంపతులు సుభాష్ నగర్ లోని మంగమ్మ ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుటుంబ సభ్యులు సైతం మంగమ్మ ఆచూకీ తెలియకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు హరిప్రియ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో వల్లాల మంగమ్మ గెలుపు ఖాయమని ఈ నేపథ్యంలో రాజకీయంగా ఏమైనా కుట్రలు జరుగుతున్నాయా అనే విషయంపై ఇల్లెందులో సర్వత్ర చర్చ కొనసాగుతుంది. మంగమ్మ ఖచ్చితంగా గెలుస్తుందని ఇతర పార్టీ వాళ్ళు ఎవరైనా కిడ్నాప్ చేసి ఆ పార్టీ నుండి అభ్యర్థిగా పోటీ చేయించుకునేందుకు ఈ తంతు కొనసాగిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సైతం విచారిస్తున్నట్లు సమాచారం. ఇలా ఉంటే మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ భర్త వల్లాల నరసయ్య సైతం తాము బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు.

**మిస్సింగ్ వెనుక రాజకీయ కుట్ర కోణం..**

సుభాష్ నగర్ మాజీ సర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న వల్లాల మంగమ్మ మిస్సింగ్ వెనక రాజకీయ కుట్రం కోణం లేకపోలేదని పలు పార్టీలకు చెందిన నాయకులు స్థానికులు కార్యకర్తలు పంచాయతీ ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీకి గట్టి పోటీగా బిఆర్ఎస్ అభ్యర్థిగా వల్లాల మంగమ్మ పోటీలో ఉంటుందని ఈ క్రమంలో ఆమెను సైతం కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి ఆ పార్టీ నుండి పోటీ చేయించాలనే ఒత్తిడి సైతం పెరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మంగమ్మ ఎటూ తేల్చుకోలేక తీవ్ర వత్తిడి గురవుతున్నట్లు పంచాయతీ ప్రజలు, సర్పంచ్ అభిమానులు వాపోతున్నారు. అటు బిఆర్ఎస్ ఇటు అధికార కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయాలా అనే మీమాంసలో ఎవరికి కనిపించకుండా చివరి నిమిషంలో నామినేషన్ వేసే అవకాశం ఉందా అని తెలుస్తుంది. ఏది ఏమైనా గెలుపొందే అభ్యర్థుల పైన అటు అధికార పార్టీ ఇటు బలమైన పోటీలో ఉన్నటువంటి ఇతర పార్టీల నాయకులు వారి అభ్యర్థులను కాపాడుకోవడం కోసం మిస్సింగ్ కిడ్నాప్ తంతు కొనసాగిస్తున్నట్లు ఓటర్లు ప్రజాలు గుసగుసలాడుతున్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రారంభదశలో చికిత్స కీలకం

### • జిల్లా వైద్యాధికారి డా.డి.రామరావు



**ఖమ్మం, నవంబర్ 29(నినాదం):** నిన్న నిర్వహించిన కుష్టు వ్యాధి పై నెలసరి సమీక్ష సమావేశంలో, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా.డి.రామరావు గారు మాట్లాడుతూ, కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ఎరల్య్ డైగ్నోసిస్ (ప్రారంభ దశలో గుర్తింపు), ఎరల్య్ ట్రీట్మెంట్ (తక్షణ చికిత్స) మరియు నిరంతర ఫాలోఅప్ అత్యంత ముఖ్యం అని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేప్రోజీ %చీశీఖుశ్రీ% పర్సన్స్ లు ప్రతి నేల వారి ఆశా సమావేశంలో కుష్టు వ్యాదిపై చర్చించి ఆశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మరియు కుష్టు వ్యాధిపై మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని అనుమానిత కేసులపై సమగ్ర స్క్రీనింగ్ చేపట్టాలి, ఫీల్డ్ స్థాయిలో డేటా సేకరణ, ఫాలోఅప్, ఔషధాలు సమయానికి అందించడంపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని సూచించారు. మరియు వ్యాధి లక్షణ లను గురించి వివరించుతూ, చర్మంపై రంగు మారిన లేదా తెల్లటి మచ్చలు, ఆ మచ్చల ప్రదేశాల్లో స్పర్శ, చెమట పట్టక పోవడం చేతులు, కాళ్లు మొద్దుబారడం, నరాలు మందపాటు లేదా నొప్పి లేకుండా గాయాలు కావడం ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. డా.డి.రామరావు గారు సమాజంలో ఇంకా కుష్టు వ్యాధిపై అపోహలు, తప్పుదోవ పట్టించే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని తొలగించడానికి ఆశా కార్యకర్తల ద్వారా ప్రజల్లో అవగాహన, ఇంటింటి ప్రచారం, గ్రామసభలు, ఆరోగ్య విద్యా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సరైన సమాచారం చేరవేయాలని సూచించారు. కుష్టు వ్యాధి చికిత్సతో పూర్తిగా నయమయ్యేది కాబట్టి భయం లేదా వివక్ష అవసరం లేదని వివరించారు. ఈ సమావేశంలో పి ఎం ఓ భోజ నాయక్, డీపీమో లు మరియు జిల్లాలోని వివిద ప్రాథమిక ఆరోగ్య కేంద్రల నుండి వచ్చిన లెప్రసి నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

### రఘునాధపాలెంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### జిల్లా యువ నాయకుడు తుమ్మల యుగంధర్



**ఖమ్మం, నవంబర్ 29(నినాదం):** ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండల కేంద్రంలో125 కుటుంబాలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మాలకొండ రాధా కిషోర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కార్యకర్తల కృషి చేయాలని అన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి రామారావు, మంద వెంకట్, తదితరులు ఉన్నారు.


# రాజధాని రైతుల నుంచి డబ్బులు డిమాండ్

**సిఆర్‌డిఏ అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం**

**కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరిక**

**మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్లు**

**మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు**



**అమరావతి, నవంబర్29(నినాదం):** రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. వారు జెఏసిగా ఏర్పడి ప్రభుత్వంతో సంప్రదింపులకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం అని చంద్రబాబు చెప్పారు.. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో కొంత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించానని అన్నారు. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం అన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు. రైతులకు సంబంధించిన ప్రతి పనికి సిఆర్‌డిఏ అధికారులు డబ్బులు డిమాండ్ చేయడంపై విచారణ చేయిస్తాం అన్నారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమిని త్యాగం చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తారా అని మండిపడ్డారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తున్నాం. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది నాటికి అమరావతి నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది.. రాజధాని ప్రాంతంలో కాకుండా మిగిలిన ప్రాంతాల్లో లేఅవుట్స్ కి త్వరలోనే అనుమతి ఇస్తాం.. క్యాపిటల్ గెయిన్స్ కు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉన్నాయన్నారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించాం.. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది.. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తాం.. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం.. త్వరలోనే ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తామని సూచించారు.

## తదుపరి సిఎస్‌గా సాయిప్రసాద్

**ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం**

**అమరావతి, నవంబర్29(నినాదం):** ఏపీ నూతన సీఎస్‌గా జి.సాయిప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 2026 మార్చి ఒకటో తేదీ నుంచి సాయిప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఎస్ కె. విజయానంద్ పదవీకాలాన్ని మరో మూడు నెలల పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. ఈ మేరకు జీవో నంబర్ 2230ను విడుదల చేసింది ప్రభుత్వం. మరోవైపు.. పదిమంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228 జారీ చేశారు సీఎస్ విజయానంద్.

## సతీష్ హత్యవెనుక భూమన కరుణాకర్ రెడ్డి పాత్ర

**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి**

**తిరుపతి, నవంబర్29(నినాదం):** పరకామణి కేసులో ఫిర్యాదుదారుడు సతీష్ హత్యవెనుక భూమన కరుణాకర్ రెడ్డి పాత్ర ఉందని... నిజాలు బయటకు రాకూడదనే అతన్ని హత్య చేశారని టీడీపీ నేత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి ఆరోపించారు. అతి త్వరలోనే భూమనతో పాటు దుష్టచతుష్టయం జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. 'భూమన నువ్వు నైలు నదిలో ఉన్న మొసళ్లను కాదు... జైలు సెల్‌లో దోమలను, సెల్‌లోని గోడలకు ఉన్న బల్లులను లెక్కిస్తువులే సిద్ధంగా ఉండు' అంటూ పట్టాభి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుమల పరకామణి కేసుకు సంబంధించి పట్టాభి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి కేసు రాజీ తీర్మానం జరిగిన పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పక్కన కూర్చుని ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోను ఈ సందర్భంగా పట్టాభి బయటపెట్టారు. నిజమైన దుష్ట చతుష్టయం వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, చెవిరెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలే అంటూ కామెంట్స్ చేశారు. చోరీ బయటపడిన ఏప్రిల్ 19 నుంచే ఆ కేసును నీరు గార్చటానికి వీరందరూ పూనుకున్నారని ఆరోపించారు. అందుకే కేసు పెట్టేప్పుడే 379, 381 మాత్రమే పెట్టారని.. సెక్షన్ 409ని ఉద్దేశపూర్వకంగా పెట్టలేదని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డికి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన తిరుమల వన్ టౌన్ సీఐ కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. ఏప్రిల్ 29న దొంగతనం బయటపడితే... మే 12న, మే 18న ఆస్తులు రాయించుకున్నారని... మే 30న చార్జిషీట్ వేశారన్నారు. జూన్ 19న టీటీడీ పాలకమండలి సమావేశంలో టేబుల్ అజెండాగా పెట్టారని ఆయన తెలిపారు. చార్జిషీట్ వేయక ముందే ఆస్తులు ఎలా రాయించు కుంటారని ప్రశ్నించారు. పరకామణి చోరీ వెనుక వీరు లేకపోతే... ఇంత త్వరత్వరగా ఎందుకు స్పందించారని నిలదీశారు. టీటీడీ రూల్ నెంబర్ 159 ప్రకారం ఆస్తులు రాయించుకోవాలంటే 30 రోజుల ముందు పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని... అలా ఏమీ జరగలేదని చెప్పుకొచ్చారు. టీటీడీ ఛైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి అయిన వెంటనే లోక్ అదాలత్‌లో రాజీకి తీర్మానం చేశారని పట్టాభి అన్నారు. అలాగే.. భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి ఆస్తులు 2004లో తుడా ఛైర్మన్, 2006లో టీటీడీ ఛైర్మన్ కాక ముందు ఎంత? ఆ తరువాత ఎంత అనే వివరాలను మీడియా సమావేశంలో పట్టాభి వెల్లడించారు. 2004కు ముందు రెండు చిన్న ప్లాట్లు ఉన్న భూమన కరుణాకర్ రెడ్డికి ఆ తరువాత కోట్ల రూపాయలు విలువ చేసే ఎకరాలకు ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. భూమన కరుణాకర్ రెడ్డి, అభియనయ్ రెడ్డిల ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తులు కొన్ని సంవత్సరాలను చూడమంటూ మీడియాకు చూపించారు. అబద్దాలను తడబడకుండా చెప్పే వైసీపీ స్కూళ్లకు ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రెడ్డి అని... ఆయన శిక్షణలో వీరంతా తడబడకుండా అబద్దాలు చెప్పటంలో దిట్టలు అయ్యారంటూ ఎద్దేవా చేశారు.

## 'శావల్యాపురం-బాపట్ల' రైల్వేలైన్ సాధిద్దాం

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



**చిలకలూరిపేట, నవంబర్29(నినాదం):** పల్నాడు రూపురేఖలు మార్చేందుకు శావల్యాపురం–బాపట్ల రైల్వే లైన్ సాధిద్దాం అని మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నూతన రైల్వే లైన్ ఏర్పాటు కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న 'శావల్యాపురం–బాపట్ల రైల్వే లైన్ సాధన సమితి' ప్రతినిధులు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిశారు. శావల్యాపురం–బాపట్ల మధ్య ప్రతిపాదిత నూతన రైల్వే లైన్ ఏర్పాటు ఆవశ్యకతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి బలంగా తీసుకెళ్లాలని సమితి ప్రతినిధులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. ?ఈ నూతన రైల్వే లైన్ పల్నాడు జిల్లాకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు వివరించారు. లైన్ ఏర్పాటైతే జిల్లా రూపురేఖలే మారిపోతాయని, ముఖ్యంగా జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి చెంది, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వారు తెలిపారు. సమితి వినతిని ఆలకించిన ప్రత్తిపాటి పుల్లారావు సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యతపై తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. అందుకోసమే ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను సంప్రదించానని అన్నారు. ఈ ప్రతిపాదనను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వెల్లడించారు. నూతన రైల్వే లైన్ రావడం పల్నాడు ప్రజల చిరకాల స్వప్నంగా అభివర్ణించారు. ప్రభుత్వాల సహకారం, మనందరి కృషి ద్వారా ఈ రైల్వే లైన్‌ను ఖచ్చితంగా సాధిద్దాం అని ఆయన ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

## విశాఖ హోటళ్లలో దారుణం

**నాసిరకం, పాచిపోయిన ఫుడ్ సరఫరా**

**అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారుల హెచ్చరిక**



**విశాఖపట్టణం, నవంబర్29(నినాదం):** పర్యాటక నగరంగా పేరుగాంచిన విశాఖపట్నంలో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు కస్టమర్ల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పేరుకు మాత్రమే హంగులతో ఆకర్షిస్తూ, లోపల మాత్రం రోజుల తరబడి నిల్వ ఉంచిన పాచిపోయిన ఆహారాన్ని వేడి చేసి వడ్డిస్తున్నారు. రుచి కోసం రకరకాల రంగులు, హానికరమైన రసాయనాలు కలుపుతూ ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎన్నిసార్లు తనిఖీలు చేపట్టినా యాజమాన్యాల తీరు మారకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి హోటళ్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తాము తినే పదార్థాలు తాజావా కాదా అని నిర్ధారించుకోవాలని హెచ్చరించారు. నగరంలో హోటళ్ల అరాచకం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, ఆహార భద్రతా ప్రమాణాల శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో అధికారులకు కళ్లు బైర్లు కమ్మే దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. దాదాపు ఏ రెస్టారెంట్ చూసినా కల్తీగా మారిపోయింది. ఈ ఏడాది ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విస్తృత తనిఖీల్లో 40 హోటళ్లు, రెస్టారెంట్లలో కిలోల కొద్దీ నిల్వ ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా 17 హోటళ్లలో అత్యంత దారుణ స్థితిలో ఉన్న ఆహారాన్ని గుర్తించి, వాటిపై కేసులు నమోదు చేశారు. అక్కయ్యపాలెంలోని నరసింహ నగర్ లో ముంతాజ్ హోటల్ ఈ ఏడాది జూన్ నెలలో జరిపిన తనిఖీల్లో ఇక్కడ కుళ్లిపోయిన కోడిగుడ్లు, చికెన్, చేప, రొయ్య వంటకాలను గుర్తించారు. హోటల్‌పై కేసు కూడా నమోదు చేశారు. అలాగే, ఎంవీపీ కాలనీలో గల ఆహా ఏమి రుచులు రెస్టారెంట్ లో ఆగస్టు 22న జరిపిన దాడుల్లో ఈ రెస్టారెంట్లో నాలుగైదు రోజులకు మించి నిల్వ ఉన్న 85 కిలోల చికెన్, మటన్, రొయ్యలు, చేపలను అధికారులు గుర్తించారు. మరో హోటల్ సెలబ్రేషన్స్ పై తనిఖీ చేయగా నిల్వ ఉంచిన బిర్యానీ లభించింది. అలాగే, నగరంలో దాదాపు 1000 వరకు హోటళ్లు, రెస్టారెంట్లలో ఉన్న ఎక్కడ తనిఖీ చేసినా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు దొరకడంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ హోటల్స్ తీరు మారడం లేదు. రోజుల తరబడి నిల్వ చేసిన ఆహార పదార్థాలను తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## ఏపీవైపు దూసుకొస్తున్న దిత్వా తుఫాన్

**మూడురోజుల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన విపత్తుల నిర్వహణ సంస్థ**



**అమరావతి, నవంబర్29(నినాదం):** దిత్వా తుఫాను ఆంధ్రప్రదేశ్ వైపునకు దూసుకుని వస్తోంది. దీంతో పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను ప్రభావం కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రస్తుతానికి ఇది కారైకాల్‌కి 150 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 280 కిలోమీటర్లు, చెన్నైకి 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిందని వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతుందని వివరించారు. ఉత్తర వాయవ్య దిశగా కదులుతున్న తుఫాను చెన్నైకి అతి సమీపానికి వస్తుందని వివరించారు. ఈరోజు రాత్రికి తుపాను 60కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని చెప్పుకొచ్చారు. తీరానికి సమాంతరంగా ప్రయాణిస్తూ ఆయా ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. మూడు రోజుల్లో ఏపీలో కొన్నిచోట్ల భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ, ఇంకొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రెండు రోజుల వరకు తుఫాను తీరం దాటే పరిస్థితి లేదని అన్నారు. తీరం దాటకుండానే తుఫాను క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆదివారం తెల్లవారుజామునకు తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. తుఫాను ప్రభావం దృష్ట్యా మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని కోరారు. మూడు రోజులపాటు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించారు.

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- **రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత**



**కర్నూలు, నవంబర్29(నినాదం):** కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాటక వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళు తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

## కర్నూలు ప్రమాదంపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

- **తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**
- **క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన**

**అమరావతి, నవంబర్29(నినాదం):** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసర వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్టు సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. కర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఐదుగురు చనిపోవడం.. మృతుల్లో చిన్నారులు ఉండటంపై విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రయాణికులు ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు మరోసారి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై ప్రయాణికుల నిర్లక్ష్యానికి తావు లేకుండా పర్యవేక్షణ పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు చేశారు. కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రులు ఆదేశించారు. ఈ ఘటన జరగడం ఎంతో బాధాకరమని.. మృతుల కుటుంబాలకు మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు సంతాపం తెలిపారు.

## రాజధాని భూములపై త్రిసభ్య కమిటీ భేటీ

**ఎంపిక చేసిన ప్లాట్లకు వాస్తు సమస్యలు**

**రైతులు కోరితే మరోచోట కేటాయిస్తామన్న మంత్రి పెమ్మసాని**



**అమరావతి, నవంబర్29(నినాదం):** సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాజధాని రైతులపై త్రిసభ్య కమిటీ సమావేశం జరిగిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ అధికారులతో త్రీ మెన్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. 156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఒక వేళ వాస్తు బాగాలేని రైతులు తమకు వేరే చోట కావాలని చెప్తే కేటాయిస్తారని అన్నారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని.. ఒక నెలలోనే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సెపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంఠాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు. వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు, లంక భూములపై చర్చించనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామకంఠాల్లో ఎవరికైతే ఎ÷–లాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాలు నేపథ్యంలో అన్ని వెర్ి÷ చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. లంక భూములు విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్ అండ్ బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుందన్నారు. ఆర్ అండ్ బి ఇవ్వాల్సిన పరిహారాన్ని సీఆర్డీఏ ముందుగా చెల్లిస్తుందన్నారు. 9 గంటలకు అని సమయం ఇచ్చామనని.. అయితే కొందరు రైతుల అలస్యంగా వచ్చారని తెలిపారు. వచ్చే సమావేశం నాటికి అందరినీ పిలుస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## నెల్లూరులో పెంచలయ్య హత్య కేసు..

**దర్యాప్తు వేగం పెంచిన పోలీసులు**

**నెల్లూరు, నవంబర్29(నినాదం):** నెల్లూరులో సంచలనం సృష్టించిన పెంచలయ్య హత్య కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. శుక్రవారం రాత్రి కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో కొందరు ముసుగుదారులు సీపీఎం ఆర్డీటీ కాలనీ శాఖ సభ్యుడు, ప్రజానాట్య మండలి కళాకారుడు పెంచలయ్య (38)పై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనపై నెల్లూరు రూరల్ పోలీసులు విస్తృత దర్యాప్తు ప్రారంభించారు. శనివారం తెల్లవారుజామున నిందితులు కోవూరులోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద దాక్కున్నారన్న సమాచారం ఆధారంగా పోలీసులు అక్కడ ముట్టడి చేపట్టారు. అయితే పోలీసులు చేరుకోగానే నిందితులు కత్తులతో దాడికి దిగడంతో కానిస్టేబుల్ ఆదినారాయణ గాయపడ్డారు. పరిస్థితి అదుపుతప్పడంతో పోలీసులు ప్రతిదాడిగా కాల్పులు జరపగా నిందితుడు జేమ్స్ మోకాలిలో గాయపడి అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరినీ జీజీహెచ్‌కు తరలించారు. ఇంకా పరారీలో ఉన్న తొమ్మిది మంది నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, పెంచలయ్య హత్యకు గల కారణాలపై పోలీసులు కీలక సమాచారం వెలికితీశారు. కల్లూరుపల్లికి చెందిన అరవ కామాక్షమ్మ అనే మహిళ ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా గుర్తించినట్లు తెలుస్తోంది. గంజాయి రవాణా, చోరీలు, ఇతర నేరాలకు సంబంధించిన గ్యాంగ్‌ను ఆమె ఆధారపడి నడుపుతున్నట్లు దర్యాప్తులో బయటపడింది. ఈ అక్రమచర్యలను విమర్శిస్తూ, ఆపాలని పెంచలయ్య పలుమార్లు సూచించడంతోనే కామాక్షమ్మ అసహనం వ్యక్తం చేసి, తన గంజాయి గ్యాంగ్‌కు చెందిన తొమ్మిది మందితో కలిసి హత్య చేయించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడిలో పాల్గొన్న ముసుగుదారులు హత్యకు ముందే పెంచలయ్యను స్కూటీపై వెళ్తుండగా వెంబడించి అమానుషంగా దాడి చేసినట్లు దర్యాప్తులో తేలింది. అరవ కామాక్షమ్మపై గతంలోనూ నేరచరిత్ర ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పెంచలయ్య హత్యతో కల్లూరుపల్లి ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, నిందితుల అరెస్టు కోసం పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలను మరింత వేగవంతం చేశారు.


## అనారోగ్యమని వెళితే క్షుద్రపూజల పేరుతో రూ.3.50 కోట్లు కొట్టేశాడు



**ఆదోని, నవంబర్29(నినాదం):** అనారోగ్యం బారినపడి మాంత్రికుడి వద్దకు వెళితే క్షుద్రపూజల పేరుతో రూ.3.50 కోట్లు కొట్టేశాడు. ఈ ఘటన ఏపీలోని ఆదోనిలో చోటు చేసుకుంది. తెలంగాణలోని పెచ్చెరు ప్రాంతానికి చెందిన దంపతులు అనారోగ్యం బారినపడటంతో ఆదోని మండలం బైలిగేరి గ్రామానికి చెందిన దుర్గాసింగ్ అనే వ్యక్తిని కలిశారు. ఈ క్రమంలో మీ పొలంలో నిధి ఉంది అంటూ నమ్మించాడు. నిధిని బయటకు తీయకుంటే మీ పిల్లలకు ప్రాణహాని ఉందని హెచ్చరించాడు. నిధిని బయటకు తీసేందుకు మొత్తం రూ.3 కోట్ల వరకు డిమాండ్ చేయగా ఆ దంపతులు అడిగిన మొత్తాన్ని విడతల వారిగా ఇచ్చారు. ఓ రోజు పొలంలో క్షుద్రపూజలు చేసి అమ్మవారి విగ్రహాన్ని తీశాడు. అది ఇంట్లో పెట్టుకుంటే డబ్బులు వస్తాయని, అమ్మితే కోట్ల రూపాయలు వస్తాయని నమ్మించాడు. మాంత్రికుడిని నమ్మిన దంపతులు అతడికి డబ్బులు ఇవ్వడంతో పాటు విగ్రహం అమ్మడం కోసం ఢిల్లీకి విదేశాల నుండి వస్తున్నారంటే పలుమార్లు డబ్బులు ఖర్చు చేసి అతడితో వెళ్లారు. చివరికి తాము మోసపోయామని గ్రహించిన దంపతులు ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే పార్థసారథిని కలిసి తమ బాధను చెప్పుకున్నారు. ఎమ్మెల్యే కేసును విచారించి వారికి న్యాయం చేయాలని డీఎస్పీని ఆదేశించారు.

## ఆహా.. ఓహో అని డప్పు కొట్టడమేంటీ?..

- **సీఎం చంద్రబాబుపై షర్మిల ఫైర్**



**అమరావతి, నవంబర్29(నినాదం):** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. "మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె కావాలా? అనేలా ఏపీ సీఎం చంద్రబాబు తీరు ఉంది. తొలి విడత సేకరించిన 54 వేల ఎకరాల్లో వరల్డ్ క్లాస్ నగరం అమరావతి ఎక్కడ? ఐకానిక్ సముదాయాల నిర్మాణాలేవి? రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో 29 వేల మంది రైతులకు ఇచ్చిన హామీల సంగతేంటి? 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక్క కిలోమీటర్ అయినా నిర్మాణం జరిగిందా? కళ్ళముందు సింగపూర్, జపాన్, డిల్లీ నగరాలు కనిపిస్తున్నట్లు, అమరావతి విశ్వనగరంలో ఇక భూములు లేనట్లు అప్పుడే రెండో విడత 16 వేల ఎకరాల భూ సేకరణ మొదలు పెడతారా? ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాకుంటే మరేంటి? అని వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. అదానీ, అంబానీకి బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా? అని ప్రశ్నించారు. ముంబాయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాలు.. భోగాపురం 2200 ఎకరాలు.. మరి అమరావతికి 5 వేల ఎకరాలు ఎందుకు? బీజింగ్, లండన్‌లలో ఒలంపిక్స్ నిర్వహించే స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల విస్తీర్ణమే. మరి అమరావతి స్పోర్ట్స్ సిటీకి 2500 ఎకరాలు ఎందుకు? గడిచిన 11 ఏళ్లలో ఒక్క పరిశ్రమ రాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీల కోసం భూములు అంటే నమ్మశక్యమేనా? అని అనుమానం వ్యక్తం చేశారు. రాజధాని భూములపై వెంటనే శ్వేతపత్రం ఇవ్వాలి. మలివిడత భూ సేకరణపై అనుమానాలను నివృత్తి చేయాలి. అఖిలపక్షాన్ని వెంటనే పిలవాలి. అమరావతి విశ్వనగరం అవ్వాలనేది మా ఆకాంక్ష. తొలివిడతలో సేకరించిన భూముల్లో రాజధాని కట్టకుండా మలి విడత భూములు ఇవ్వాలని, లేకుంటే మున్సిపాలిటీ అవుతుందని రైతులను బ్లాక్ మెయిల్ చేయడం దారుణం. ఇది భూములు ఇచ్చిన 29 వేల మంది రైతులను మోసం చేయడమే. రెండో విడత భూ సేకరణను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రాజధానికి లక్ష కోట్ల అప్పులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అమరావతి నిర్మాణం కేంద్రం భాద్యత. రాజధాని విభజన హామీ. స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి రాష్ట్రానికి వస్తే, రాజధానికి సహాయం అడగాల్సిన పేరు శాలువాలు కప్పి, ఆహా ఓహో అని డప్పు కొడతారా ? అమరావతి పేరుతో చేసే అప్పులు జీవితాలలో తీరేవేనా? అని అడిగారు.



# రాజకీయ పార్టీల నిబద్ధతకు పరీక్ష !

ఎడిటోరియల్

రాజకీయాల్లో సంకల్ప బలం ముఖ్యం. తమతో పాటు బడుగుబలహీన వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లామన్న ప్రయత్నం చేయాలి. ఎంతసేపు వారే పల్లకి మోయాలన్న ఫ్యూడల్ భావాలను వీడాలి. పల్లకి ఎక్కే అవకాశం వారికి కూడా కల్పించాలి. వారినీ సానబెట్టి రాటదేలేలా చేయాలి. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఇదే అదనుగా కాంగ్రెసేతర పార్టీలు కాంగ్రెస్‌ను తిట్టిపోస్తూ రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నాయి. నిజానికి రాజకీయంగా లబ్ది పొందాలంటే ఆయా వర్గాల్లో పట్టును సాధించాలి. అందుకు పార్టీ పరంగా ఆయా వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లాలి. హైకోర్టు తీర్పు తరవాత గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రభుత్వం పాతపద్ధతిలోనే స్థానిక ఎన్నికలకు సిద్ధం అయ్యింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. రిజర్వేషన్లు ఉంటేనే బిసిలను, ఎస్సీ,ఎస్టీలను ఆదరించడం కాదు...లేకున్నా వారికి రాజకీయంగా ప్రవేశం కల్పించాలి. ఇప్పుడు రాజకీయ పార్టీలు అదేపనిగా పాత వ్యవహారాలను తవ్వుతూ పోకుండా తమ పార్టీ పరంగా బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను రాజకీయాంగా పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయాలి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టగానే ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా వారికి అండగా నిలిచారు. అనామకులు ఎందరో రాజకీయంగా తెరపైకి చ్చారు. గుంటూరులో కాంగ్రెస్ దిగ్గజం ఆచార్య ఎన్‌జి రంగా లాంటి వారు అనామకుడి చేతిలో ఓటమి చెందారు. అలా ఆనాడు ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనంలో మహామహులు ఓటమి చెందారు. కొత్త తరం రాజకీయాల్లోకి వచ్చింది. అలా రాజకీయాల్లోకి వచ్చి నిలదొక్కుకున్న వారు నిలదొక్కుకున్నారు. ఆ తరవాత అదే ఒరవడి సాగింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీనవర్గాల రాజకీయ ప్రవేశాలకు నాంది పలికింది. కుల ప్రాతిపదికను మొదటి కమిషన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే, కులాన్ని ఒక సూచికగా తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం మండల్ కమిషన్ తీర్పులో స్పష్టం చేసింది. 1992లో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని ఇచ్చిన తీర్పు ఫలితంగా తమిళనాడు సహా ఎన్నో రాష్ట్రాల్లో ప్రతిష్టంభన ఏర్పడిరది. చివరికి ఇందిరా సహాని కేసు కూడా పరీక్ష ఎదుర్కొనక తప్పలేదు. తమిళనాడు 69శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ సుప్రీంకోర్టు విధించిన పరిధి వల్ల సందిగ్ధత ఏర్పడిరది. దీంతో అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, 69శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేట్టు, సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిధి నుండి రక్షణ పొందడానికి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేట్టుగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పావులు కదిపారు. అయితే ఇదంతా అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవహారాల్లో పోరాడాల్సిన అంశం. అప్పటి వరకు ఈ వర్గాలను దూరం చేసుకోవడం తగదు. నిజానికి ఈ వర్గాలను దగ్గరకు చేసుకునేందుకు ఇదో మహత్తర అవకాశంగా రాజకీయ పార్టీలు భావించాలి. సర్పంచ్ పదవి అన్నది ఎవరైనా రాజకీయంగా ఎదగడానికి పరమపద సోపానం లాంటిది. యువతను రాజకీయాల్లో ఆహ్వానిం చేందుకు, గ్రామాలను అభివృద్దిలో నిలిపేందుకు ఇదో మంచి అవకాశం. అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో వివిధ కులవర్గాలకు చెందిన సమర్థులైన యువతను నిలపాలి. చదువున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. నిజాయితీ రాజకీయాలను ప్రోత్సహించాలి. అందుకు రిజర్వేషన్లు లేనిచోట్ల ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలను నిలబెట్టాలి. వారంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశం వస్తుంది.దీంతో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ప్రాతిపదిక వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించక తప్పడం లేదు. మరొకవైపు శాసనసభలో చేసిన తీర్మానాలకు కట్టుబడి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌ను ఆశ్రయించాలనే ఉద్యమం కొనసాగుతోంది. ఈ విషయంలో ప్రచారం వేగంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా చేరింది. గ్రామాల్లో కూడా ఇప్పుడిప్పుడే యువత రాజకీయాల వైపు మొగ్గుచూపుతోంది. ఎంతకాలం వృద్ధ జంబుకాలే పార్టీల్లో వేలాడకుండా కొత్తతరాన్ని ఆహ్వానించాలి. సమాజంలో అట్టడుగుస్థాయి వర్గాలను వెతికి పట్టుకుని, వారిని రాజకీయాల్లో ముందుకు తీసుకుని రావాలి. ఎంతకాలం వారిని కేవలం కార్యకర్తలుగానే ఉపయోగించకునే దౌర్భాగ్యం నుంచి బయటపడి నవతరం నాయకత్వం అవతరించే దిశగా నేడు పార్టీలు అడుగులు వేయాలి. పార్టీపరంగా వారికి అండదండలు కల్పించాలి. సవాళ్లను ఎదుర్కోవడానికి నిరంతర అవగాహన కల్పించాలి. వారిని రాజకీయాల్లో రాటుదేలేలా చేయాలి. విద్యార్థి ఉద్యమాలతో రాటుదేలిన వారిని ముందుకు దింపాలి. ఇందుకు పార్టీపరంగా సమైక్య పోరాటం అనివార్యంగా గుర్తించాలి. తెలంగాణ శాసనసభలో చేసిన ఏకగ్రీవ తీర్మాణాలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపాయి. అదే స్ఫూర్తితో బీసీ సభ్యులను ఇప్పుడు గెలిపించుకోవాలి. పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికకు పార్టీ గుర్తు ఉండదన్న నెపంతో వీరిని పక్కన పెట్టాలని చూస్తే అసెంబ్లీ తీర్మానాలకు విలువ ఉండదు. అందువల్ల అన్ని పార్టీలు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచన చేసి, రిజర్వేషన్లు లేనిచోట్ల వివిధ వర్గాల అభ్యర్థులను నిలబెట్టి ముందుకు నడిపించాలి. రాజకీయాలలో ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా మనకు సమానత్వం ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో మనకు అసమానతలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రాజకీయాల్లో పదవుల పందేరంలో ఇప్పటికీ అంగ్రవర్గాలదే పైచేయిగా ఉంటోంది. మనం ఈ వైరుధ్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలి. లేకుంటే అసమానతలు ఎదుర్కొంటున్న వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంటే, అజమాయిషీ చెలాయిస్తున్న వారు అడుసులో కూరుకు పోతారు.

# పండితుల పామరులను అలరించిన విశిష్ట శైలి సిరి వెన్నెలది

## నవంబర్ 30... సిరివెన్నెల సీతారామశాస్త్రి వర్ధంతి



తెలుగు సంగీత సినీ వినీలాకాశంలో మూడున్నర దశాబ్దాల పైగా వేలాది పాటలు రాసిన చేయి తిరిగిన కలం శాశ్వతంగా ఆగి పోయి మూడేళ్లు అయింది. నిమో నియా (ఊపిరితిత్తుల క్యాన్సర్) కారణంగా హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో నవంబర్ 2021 24న చేరిన సిరివెన్నెల సీతారామ శాస్త్రి నవంబర్ 30 సాయంత్రం ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించి ఈ లోకాన్ని వదిలి వెళ్ళిన నేపథ్యం విదితమే. సిరివెన్నెల సీతారామశాస్త్రి అసలు పేరు చంబోలు సీతారామ శాస్త్రి. విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి మండలంలో మే 20, 1955 వ తేదీన వేద పండితుడు, డా.సి.వి.యోగి, అమ్మాజి (సుబ్బలక్ష్మి)కి జన్మించారు. అనకాపల్లి లోని మున్సిపల్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో చేరి, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలోనే ఆపేశారు. అనంతరం అనకాపల్లిలోని బీఎస్ఎన్ఎల్ శాఖలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో ఆర్ఎస్ఎస్‌లో చురుకైన పాత్ర పోషించారు. చిన్నతనం నుంచి సందేశాత్మక, దేశభక్తి గీతాలు రాయడం సీతారామశాస్త్రికి అలవాటు. అనేక కార్యక్రమాల్లో సైతం సొంతంగా పాటలు రాసి అలపించేవారు. 1983లో కాకినాడలో జరిగిన ఒక కార్యక్రమంలో సినీ దర్శకుడు కళాతపస్వి కె.విశ్వనాథ్ ను కలిసే అవకాశం కలుగగా, సీతారామ శాస్త్రి ప్రతిభను కె.విశ్వనాథ్ గుర్తించారు. ఆయన చిత్రంలో పాటలు రాసే అవకాశం ఇచ్చారు. సిరివెన్నెల సినిమాలో ఆయన రాసిన పాటలు ఎంతగానో జనాదరణ పొందాయి. అలా ఆ సినిమా పేరే సీతారామశాస్త్రి ఇంటి పేరుగా మారింది. రాసిన తొలి పాట 'విధాత తలపున'కే నంది అవార్డు దక్కించుకున్న ఘనత సీతారామ శాస్త్రికే దక్కిన అరుదైన గౌరవం. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో 800కు పైగా చిత్రాలలో, సిరివెన్నెల మూడు వేలకు పైగా పాటలు రాశారు.

విరించినై = బ్రహ్మను నేనై, విర చించితిని = రచించితిని, ఈ కవనం = ఈ కవిత్వం, విపంచినై = వీణనై, వినిపించితిని = వినిపిస్తున్నా, ఈ గీతం =ఈ పాటను అంటూ బ్రహ్మగా కొంగ్రొత్త రచనల పరంపర సృష్టించి, చదువుల తల్లి వీణ సాయంతో వినిపించడం ప్రారంభించిన సిరివెన్నెల సినీ లోకానికి, తెలుగు ప్రేక్షకుల మదిలో నిలిచిపోయే సుమధుర గీతాలెన్నింటినో రాశారు. తెలుగులో ప్రజానీకానికీ తెలిసిన, తెలియని సాహిత్య ప్రక్రియలన్నింటినీ పలకరించారు, ప్రజల హృద యాలకు చేర్చారు సిరివెన్నెల.విధాత తలంపున ప్రభవించినది... అంటూ ఆయన రాసిన మొదటి పాటే తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో ఆయనకు స్థానం సంపాదించి పెట్టింది. విధాత తలపున ప్రభవించినది.. సిరివెన్నెల రాసిన తొలి పాట. చివరిసారిగా.. అఖిల్ నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ చిత్రంలో చిట్టి అడుగు అనే పాట రాశారు.

– రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

# జర్నలిస్టుల బానిస బతుకులు ఇక చాలు!

## పాలసీ గందరగోళంపై డిసెంబర్ 3న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సమరభేరి!

**తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీవ్ర నిర్లక్ష్యం, విధానపరమైన అస్పష్టత మరియు గందరగోళ వైఖరిని నిరసిస్తూ జర్నలిస్టుల యూనియన్ పోరాటాన్ని ఉధృతం చేసింది. స్వరాష్ట్రం సిద్ధించిన పదేళ్ల తర్వాత కూడా జర్నలిస్టుల బతుకులు మెరుగుపడకపోవడం, హామీలు కాగితాలకే పరిమితం కావడంపై యూనియన్ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నూతన పాలసీపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా జర్నలిస్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోందని, ఈ గందరగోళమే తమను రోడ్డు ఎక్కేలా చేసిందని వారు ఆరోపించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లోని సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి, ప్రభుత్వానికి తాఖీదు జారీ చేశారు.**



ప్రభుత్వం యొక్క ఈ విధానపరమైన అస్పష్టత కారణంగా జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా నూతన అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి, అర్హులైన వర్కింగ్ జర్నలిస్ట్‌లందరికీ తక్షణమే కొత్త కార్డులను జారీ చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డిమాండ్ చేసింది. అంతేకాకుండా, అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించి, అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తూ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. నిలిపివేసిన జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలని, వృత్తి కమిటీలను ఏర్పాటు చేయాలని, సంక్షోభంలో ఉన్న చిన్న పత్రికలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై స్పష్టమైన పాలసీ నిర్ణయాలు ప్రకటించకపోతే, మహా ధర్నా ద్వారా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు గట్టి హెచ్చరిక జారీ చేశారు.

**సమస్యల సుడిగుండంలో జర్నలిస్టుల జీవితాలు**

తెలంగాణ రాష్ట్ర సాధనలో వర్కింగ్ జర్నలిస్టులు కీలకపాత్ర పోషించినప్పటికీ, తమ హక్కుల సాధన కోసం నేటికీ పోరాడాల్సిన దుస్థితి ఏర్పడటంపై యూనియన్ నాయకత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్రం సిద్ధించిన తర్వాత కూడా, మీడియా ప్రతినిధుల సంక్షేమానికి సంబంధించి ఎలాంటి శాశ్వత, పారదర్శకమైన విధానం అమలులోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. గత పదేళ్ల పాలనలో కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక హామీలు ఇవ్వడం జరిగిందే తప్ప, జర్నలిస్టుల ఆర్థిక, సామాజిక భద్రతకు భరోసా లభించలేదు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం సైతం పాత పాలకపక్షం అనుసరించిన నిర్లక్ష్య పంథాలోనే ప్రయాణిస్తుండటం, నూతన పాలసీ గురించి పదే పదే గందరగోళ ప్రకటనలు చేయడమే తప్ప, స్పష్టమైన జీవో (GO) జారీ చేయకపోవడం జర్నలిస్టులను నిరసనలకు పురికొల్పుతోంది.

**ఇంటి స్థలంపై కొలిక్కిరాని అంశం..**
**కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకం**

జర్నలిస్టులకు ఇంటి స్థలాల మంజూరు అంశం అనేక ఏళ్లుగా చర్చల్లోనే ఉంది. యూనియన్ల తరపున అనేకసార్లు విజ్ఞప్తులు చేసినా, ప్రభుత్వం నుంచి సరైన స్పందన లభించలేదు. సొంత ఇల్లు లేని వేలాది మంది జర్నలిస్టులు, వారి కుటుంబాలు అద్దె ఇళ్లలో జీవితాన్ని నెట్టుకొస్తున్నారని, వృత్తిపరమైన ఒత్తిడితో పాటు, ఆర్థిక భారం వారిని మరింత కృంగదీస్తోందని నాయకులు ఆవేదన చెందారు. ప్రభుత్వం తక్షణమే భూములను గుర్తించి, అర్హులైన జర్నలిస్టుల జాబితాను పారదర్శకంగా రూపొందించి, తక్షణమే పట్టాలను పంపిణీ చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో మరింత జాప్యం జరిగితే, కుటుంబాలతో సహా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

**ఆరోగ్య బీమా నిలిపివేతతో పెరిగిన సంక్షోభం**

జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు సంబంధించి గతంలో అమలులో ఉన్న బీమా పథకాన్ని నిలిపివేయడం లేదా పునరుద్ధరణలో జాప్యం చేయడం వల్ల వందలాది మంది జర్నలిస్టులు అత్యవసర వైద్య సేవలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరోనా వంటి సంక్షోభాల తర్వాత కూడా ఆరోగ్య భద్రతను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ మానవతా దృక్పథం లేమికి నిదర్శనం అని నాయకులు విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే మానవతా కోణంలో ఆలోచించి, నిలిచిపోయిన ఆరోగ్య బీమా పథకాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరించి, జర్నలిస్టు కుటుంబాలకు భరోసా కల్పించాలని వారు కోరారు.

**వృత్తి కమిటీలు, చిన్న పత్రికల రక్షణ**

జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం, అలాగే రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ (ఐ అండ్ పీఆర్) కార్యకలాపాల్లో పారదర్శకత కోసం వృత్తి కమిటీలను తక్షణమే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వీటిని ఏర్పాటు చేయడంలో జరుగుతున్న ఆలస్యం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టం చేస్తోందని యూనియన్ నాయకులు ఆరోపించారు. అంతేకాకుండా, తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలని, ప్రభుత్వ ప్రకటనల పంపిణీలో వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**డిసెంబర్ 3 అల్టిమేటం.. కార్యాచరణకు సిద్ధం**

తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం డిసెంబర్ 3వ తేదీలోగా స్పష్టమైన, పాలసీపరమైన నిర్ణయాలు ప్రకటించకపోతే, మహా ధర్నా ద్వారా తమ పోరాటాన్ని రాజీ లేకుండా కొనసాగిస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు పునరుద్ఘాటించారు. కేవలం అసంపూర్ణ హామీలతో జర్నలిస్టులను మరోసారి మోసగించడానికి ప్రయత్నిస్తే, అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగుతుందని యూనియన్ నాయకులు ప్రభుత్వానికి గట్టిగా హెచ్చరిక జారీ చేశారు.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# నాయకులకు ఉండాల్సిన ఉత్తమ గుణాలు

**త్వరలో రాష్ట్రం లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నగారా మోగింది డిసెంబర్ 11 మరియు 14 17 తేదీలలో మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. నాయకులు ఎలా వుండాలో తెలుసుకుందాం.**

పురాణాల్లో రాజుల గురించి విన్నాం చదివాం. ఆనాడు రాజులు ఆదర్శంగా ప్రజలకు జవాబుదారీగా ఉన్నారు. ప్రజలను కన్నబిడ్డలా చూసుకున్నారు. తమ పాలన గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవడానికి రాజప్రసాదం లో మారువేశాలతో సాధారణ వ్యక్తుల జనావాసాలు సంచరించారని చదువుకున్నాం. కాలం మారింది రాజులు పోయారు. రాజ్యాలు పోయాయి. రాజరికం పోయి ప్రజాస్వామ్యం వచ్చింది. రాజులనాటి కాలంలో రాజులు చెప్పిందే వేదం అయితే ప్రజాస్వామ్యంలో ప్రజలు తమకు నచ్చిన వారిని సమర్థులను ఎన్నుకుంటారు. అందుకే ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజలే పరిపాలకులుగా ఎన్నికయ్యే మహత్తరమైనది మన ప్రజాస్వామ్య వ్యవస్థ. కానీ ప్రజల కోసం సేవ చేసే నిజమైన నాయకుడు కొనసాగే ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలో ప్రలోభాలు డబ్బు, మద్యం వంటి వాటి ప్రభావంతో పాటు నేరచరిత్రలో అక్రమార్కుల సైతం అక్కడక్కడ చొరబడితే వ్యవస్థ స్ఫూర్తి క్రమంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్రమాదం నివారించాలంటే ఓటర్లు ఓటు హక్కు ద్వారా తమ నాయకుణ్ణి ఎన్నుకోవచ్చు. నాయకులు వ్యవస్థ నడిపించే సత్తా కలిగిన వారై ఉండాలి .వారి మనసుతో పాటు నడక, నడత ఆలోచనలు చేసే పనులన్నీ నిస్వార్థంగా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందించేలా స్ఫూర్తి మంతపై మొత్తానికి ఆదర్శంగా ఉండాలి. ముఖ్యంగా సర్పంచు ఎన్నికల్లో నిలబడే నాయకుల లక్షణాల్లో ఓటర్లు గమనించాల్సినవి ఏమిటి అంటే నాయకుడికి తన గ్రామ ప్రజల పట్ల తల్లి లాంటి మనసు ఉండాలి. ఉదాహరణకు కోడి తన పిల్లలను రెక్కల కింద దాచుకొని శత్రువుల భారీ నుండి కాపాడుతుంది. పిల్లల భద్రత విషయంలో శత్రువు ఎంత పెద్దదైన ఆత్మవిశ్వాసాన్ని మదిలో నింపుకొని ఎదురు దాడి చేస్తుంది. నాయకుడు కూడా తన గ్రామం లో ఏ ఆపద వచ్చినా నేను ఉన్నానని భరోసా ఇచ్చే విధంగా కడుపులో పెట్టుకొని చూసుకోవాలి.ప్రజలందరినీ సమదృష్టితో చూడగలగాలి. రానున్న కాలానికి ప్రజల అవసరాలు ఎలా ఉంటాయి. అందుకు అనుగుణంగా ఏమి చేయగలమో చూడగలిగే దార్శనిక దృష్టి అవసరము. అర్హులైన అత్యంత పేదరికంలో ఉన్న వారిని గుర్తించగలగాలి. ప్రభుత్వము అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయో లేదో గమనించాలి. ప్రజల సమస్యలను వారి దృష్టి కోణంలో చూసి వాటికి పరిష్కారాన్ని వెతికే ప్రయత్నం చేయాలి. మొత్తానికి తన గ్రామ ప్రజలపై రాజకీయాలకు అతీతంగా చల్లని చూపు కలిగి ఉండాలి.

మంచి మాటలు చేటు కలిగించే చెడు మాటలను వేరు చేసి వినగలిగాలి. విమర్శలకు కృంగిపోకుండా పొగడ్తలకు పొంగిపోకుండా రెండిటిని సమంగా విని సమతుల్యత పాటించాలి. రామాయణంలో సీతమ్మ గురించి పామరుడైన ఒక పౌరుడు చేసిన విమర్శ వ్యాఖ్యను విన్న శ్రీరాముడు అవి పట్టించుకోవద్దని ఎందరు వారించిన వినకుండా ప్రజల మనోభావాలకు పాలకులు జవాబుదారులుగా ఉండాలని ప్రవేశం చేయించారని చెబుతారు. ముఖ్యంగా ప్రతిపక్షం చేసే విమర్శలను ఓపికగా విని వాటిలో నిజ నిజాలు గుర్తెరిగి అందుకు అనుగుణంగా వ్యవహరిస్తే బాగుంటుంది. ప్రజల బాగోగులపై స్పందించే గుణం ఉండాలి. అలాంటప్పుడే ప్రజల హృదయాల్లో కొంత కాలం మంచి స్థానం పొందుతారు. సమస్యలు బాధలతో తన వద్దకు తెచ్చే వినతులను దయార్థ హృదయంతో స్వీకరించాలి. చేసే పనులు ఆచరణలో దయా గుణం ప్రతిబింబించాలి.

రాజకీయం అంటే వృత్తి కాదు అని గుర్తించాలి. ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వారు నిర్ణీత పదవీకాలం పూర్తి చేశాక తన జీవన గమనానికి కుటుంబ పోషణకు ఏదో ఒక వృత్తి ఎంచుకొని ముందుకు సాగేలా ఉండాలి. సర్పంచు వార్డు సభ్యులు అంటే పాలకుడు కాదు ప్రజల ప్రతినిధి మాత్రమే .తనకు ప్రజాక్షేత్రంలో ఉన్న సంబంధాలు ఒకటి అవసరాలను చట్టాలకు ఎలా అన్వయించవచ్చు తెలియజేయగలగాలి. పెద్దపెద్ద స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు సైతం భాగస్వామ్యాన్ని అందిస్తున్నాయి. ప్రజా సేవను అందించడంతో పాటు అవసరమైన చట్టాల రూపకల్పనలో భాగస్వామ్యం అనేది వారికి దక్కని తనకు మాత్రమే దొరికిన అవకాశం ఎంతో గొప్పదో అర్థం చేసుకోగలగాలి.

చేతులకు అవినీతి అక్రమాల మకిలి అంటకుండా చూసుకోవాలి .తన పరిధిలోని ప్రజలకు ఇబ్బందులు ఉన్నప్పుడు వారికి అభయహస్తం అందించేలా ఉండాలి. ముందు తరాలకు ప్రజాస్వామ్య ఫలాలు అందించేలా ప్రణాళికలు రాయగలగాలి.అవినీతి, అక్రమాల కి పాల్పడకుండా సాధారణ జీవితం గడిపి ఆర్టీసి బస్సులు,ఆటోలలో అసెంబ్లీ కి పోయిన శాసన సభ్యులు,పార్లమెంట్ సభ్యులు వున్నారు.ప్రజలకు సేవకులు గా వుండాలి.అధికార గర్వం , అహంకారం వుండకూడదు.ఇన్ని లక్షనాలు పోటీ చేసే నాయకుడు లో వుండాలి.సో సర్పంచు వార్డ్ మెంబర్స్ గా పోటీ చేసేవారు ఇన్ని సుగుణాలు కల్గి ఉండాలి

కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
తెలంగాణ సామాజిక రచయితల సంఘం
రాష్ట్ర అధ్యక్షుడు..9848445134

# 30 రోజులు ఈ 'గోల్డెన్ డ్రింక్' తాగితే

## మీ పొట్ట క్లీన్, ఇమ్యూనిటీ డబుల్!



నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, షార్ట్–చైన్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్రేగు గోడలను శాంతపరుస్తాయి, పోషకాల శోషణను ప్రోత్సహిస్తాయి. సున్నితమైన జీర్ణక్రియకు మద్దతు ఇస్తాయి. దీనిని గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకుంటే, ఇది జీర్ణకోశానికి దాదాపు లూబ్రికెంట్‌లా పనిచేస్తుంది. దీనివల్ల మలబద్ధకం తగ్గుతుంది, పేగుల గుండా ఆహారం కదలిక మెరుగుపడుతుంది. దీని పోషక గుణాలు శరీరంలోని సహజ నిర్విషీకరణ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి.

పసుపు–మిరియాల కలయిక రహస్యం

పసుపు, ముఖ్యంగా దాని క్రియాశీలక సమ్మేళనం అయిన కర్కుమిన్, బలమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. అయితే, కర్కుమిన్ ఒక్కటే శరీరంలో అంత త్వరగా శోషించబడదు. ఈ విషయంలో నల్ల మిరియాలు కీలక పాత్ర పోషిస్తాయి. నల్ల మిరియాల్లోని పైపెరిన్ (%ూఅజూవతీఅఅవ%) కర్కుమిన్ శోషణను 200% వరకు పెంచుతుంది. ఆరోగ్యకరమైన కొవ్వులు (నెయ్యి వంటివి) తో పసుపు కలిసినప్పుడు దాని బయోఅవైలబిలిటీ (శరీరం గ్రహించే సామర్థ్యం) మరింత పెరుగుతుంది.

30 రోజులు తాగితే కలిగే ప్రయోజనాలు

జీర్ణక్రియ మెరుగు: ఉదయం ఈ పానీయం తాగడం వలన జీవక్రియ ప్రేరేపించబడి, రోజు మొత్తం మెరుగైన జీర్ణక్రియకు మద్దతు లభిస్తుంది. ఇది కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది, ప్రేగు కదలికలను పెంచుతుంది, మరియు జీర్ణాశయాన్ని శాంతపరుస్తుంది.

మంట తగ్గుదల: ఈ మిశ్రమం శరీరంలో మంటను తగ్గించడానికి, కీళ్ల ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

రోగనిరోధక శక్తి: ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

గొంతు ఉపశమనం: తరచుగా జలుబు లేదా గొంతు నొప్పి ఉన్నవారికి ఈ మిశ్రమం ఉపశమనాన్ని అందిస్తుంది. వెచ్చని నీరు ఉపశమనాన్ని ఇస్తే, నెయ్యి గొంతును కప్పి, పసుపు సహజ యాంటీమైక్రోబయల్‌గా పనిచేసి, మిరియాలు రద్దీని తొలగించడానికి సాయపడతాయి.

ముఖ్యమైన జాగ్రత్తలు

అయితే, ఈ పానీయం అందరికీ సరిపోకపోవచ్చు. పిత్తాశయ సమస్యలు, తీవ్రమైన అసిడిటీ లేదా జిడ్డుగల చర్మం ఉన్నవారు దీనిని జాగ్రత్తగా లేదా నిపుణుల మార్గదర్శకత్వంలో మాత్రమే తీసుకోవాలి. నెమ్మదిగా జీవక్రియ జరిగే వారిలో నెయ్యి అధికంగా తీసుకోవడం వలన జీర్ణ సమస్యలు రావచ్చు. అదనంగా, పసుపు రక్తాన్ని పలచబరిచే మందులు వంటి కొన్ని మందులతో చర్య జరిపే అవకాశం ఉంది. మోతాదులో తీసుకుంటే, ఈ మిశ్రమం జీర్ణ మద్దతు, మంట నియంత్రణ మరియు రోగనిరోధక శక్తిని పెంచే ప్రయోజనాలను అందిస్తుంది.

గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ ఆరోగ్య ప్రయోజనాలపై ఆధారపడింది. దీనిని వృత్తిపరమైన వైద్య సలహాకు ప్రత్యామ్నాయంగా పరిగణించరాదు.



# షూ లేస్ కట్టుకునేటప్పుడు ఇబ్బందిగా ఉందా..?

## మీ ఆరోగ్యం డేంజర్‌లో ఉన్నట్టే..!

అవును, మీరు మీ షూ లేస్ కట్టుకోవడానికి వంగినప్పుడు, కింద నుండి ఏదైనా తీయడానికి వంగినప్పుడు అకస్మాత్తుగా ఊపిరి ఆడకపోవడం లాంటిది అనిపిస్తుందా? చాలా మంది దీనిని ఏదో అలసట, లేదంటే వృద్ధాప్య కారణం అనుకుంటారు.

కానీ కార్డియాలజిస్టులు ఇప్పుడు దీనిని తీవ్రమైన హెచ్చరిక సంకేతంగా చెబుతున్నారు. ఈ చిగుండె సమస్యకు ముందస్తు సంకేతం కావచ్చు అంటున్నారు. ప్రఖ్యాత అమెరికన్ కార్డియాలజిస్ట్ డాక్టర్ డిమిత్రి యారనోవ్ మాట్లాడుతూ, వంగేటప్పుడు శ్వాస ఆడకపోవడాన్ని బెండోప్నియా అని పిలుస్తారని, ఇది గుండె ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు ముందస్తు హెచ్చరిక సంకేతంగా చెబుతున్నారు. ఛాతీ నొప్పి లేదా వాపు వంటి సాధారణ న్న అసౌకర్యం పెద్ద గుండె వైఫల్య లక్షణాల ముందు ఇలాంటి సమస్య కూడా సాధారణంగా వ ఈ సమస్య తరచుగా కనిపిస్తుంది.

బెండోప్నియా అనేది వంగిన కొన్ని సెకన్లలోపు శ్వాస ఆడకపోవడం వంటి పరిస్థితిని సూచిస్తుంది. బూట్లు వేసుకున్నప్పుడు,



సాక్స్ వేసుకున్నప్పుడు లేదా నేల నుండి ఏదైనా ఎత్తినప్పుడు ఇలాంటి అనుభూతి చెందుతారు. వ్యక్తి నిటారుగా నిలబడగానే అసౌకర్యం తగ్గుతుంది. పెరిగిన ఒత్తిడిని గుండె తట్టుకోలేకపోతుందని లక్షణం సూచిస్తుంది. శరీరం వంగినప్పుడు ఉదరం, కాళ్ళ నుండి రక్తం వేగంగా గుండెకు తిరిగి వస్తుంది. గుండె ఇప్పటికే బలహీనంగా ఉండి, పంపింగ్ సామర్థ్యం తక్కువగా ఉంటే ఈ అదనపు ఒత్తిడి త్వరగా శ్వాస ఆడకపోవడానికి కారణమవుతుంది. ఈ చిన్న సంకేతాలు తరచుగా గుండె నుండి వచ్చే సందేశాలని ప్రజలు పట్టించుకోరని డాక్టర్ యారనోవ్ వివరించారు.

బెండోపినా మొదటిసారిగా 2014 అధ్యయనంలో గుర్తించబడింది. గుండె ఆగిపోయిన 102 మంది రోగులలో సుమారు 28 శాతం మందికి వంగినప్పుడు శ్వాస ఆడకపోవడం జరిగింది. ఈ పరిశోధనలు అధిక గుండె నింపే ఒత్తిడిని వెల్లడించాయి. అంటే గుండె రక్త పరిమాణంలో ఆకస్మిక పెరుగుదలను తట్టుకోలేకపోయింది. తదుపరి అధ్యయనాలు కూడా ఇదే విధమైన నమూనాను చూపించాయి. బెండోపినా తీసుకునే రోగులు రాబోయే మూడు నెలల్లో గుండె జబ్బుల కారణంగా ఆసుపత్రిలో చేరే ప్రమాదం గణనీయంగా ఎక్కువగా ఉందని ఒక అధ్యయనం కనుగొంది.

ఈ లక్షణం అసౌకర్యం మాత్రమే కాదు, భవిష్యత్తులో వచ్చే ప్రమాదానికి సంకేతం కూడా అంటున్నారు. కొంతమందికి ఊపిరి ఆడకపోయినప్పటికీ వంగినప్పుడు ఆక్సిజన్ స్థాయిలు తగ్గుతాయని కొత్త పరిశోధనలో తేలింది. దీనిని బెండింగ్ ఆక్సిజన్ సంతృప్త సూచిక అని పిలుస్తారు. ఈ రోగులకు రెండేళ్లలోపు గుండె ఆగిపోయే సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని కనుగొనబడిందని పరిశోధనలో గుర్తించినట్టుగా వెల్లడించారు.

# భారతీయ ఒక రూపాయి నోటు చరిత్ర

## నేడు తొలి నోటు విడుదల

*భారత దేశంలో ఒక్క రూపాయి నోటు ముద్రణ ఎప్పుడు జరిగిందో తెలుసా? వందేళ్ల క్రితం బ్రిటిష్ ఇండియాలో మొదటిసారి రూపాయి నోటును ప్రవేశపెట్టారు. నవంబర్ 30, 1917న తొలి రూపాయి నోటును బ్రిటిష్ పాలకులు విడుదల చేశారని రికార్డులు చెబుతున్నాయి. 1917 నుంచి 2017 మధ్య 125 రకాల విభిన్న నోట్లను ప్రాచుర్యంలోకి వచ్చాయి. దీని డిజైన్‌ను కూడా 28సార్లు మార్చారు. సంస్కృత పదమైన రూప్యకం నుండి రూపాయి వచ్చింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూపాయిని రూపాయి, రూపీ, రుపయ్యా అని పలుకుతారు. అస్సామీ, బెంగాలీ భాషల్లో మాత్రం రూపాయిని టాకా అని పిలుస్తారు. రూపాయికి వంద పైసలు. బ్రిటిష వారి కాలంలో రూపాయికి 16 అణాలు. 1957లో రూపాయికి 100 పైసలుగా నిర్ధారించి, ఈ పైసలను నయా (హిందీలో "కొత్త") పైసలుగా పిలిచారు.*









భారతీయ కరెన్సీలో తొలిసారిగా వచ్చిన నోటు ఇదే. ఇంగ్లాండ్‌లో ఈ నోటును తొలిసారిగా ముద్రించారు. వాస్తవానికి1877లో షిర్కార్ పేరిట కశ్మీర్లో రూపాయి నోటు జారీ చేశారు. తొట్ట తొలి రూపాయి నోటును 30 /11 / 1917న మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. దానిపై "%× జూతీశీఎఱంఎ శీ జుఖఎ%" అని రాశారు. అప్పటి బ్రిటిష్ పాలకుడు ఐదో కింగ్ జార్జ్ ఫొటో నోటుపై ఒక వైపున ఉండేది. తొలి రూపాయి నోటుపై ఎంఎంఎస్ గుబ్బే, ఏసీ మాక్‌వాట్టర్స్, హెచ్ డెన్నింగ్ అనే ముగ్గురు బ్రిటన్ ఆర్థిక కార్యదర్శుల సంతకాలు ఉండేవి. తెలుగు, ఉర్దూ సహా మొత్తం 8 భాషల్లో 'ఒక రూపాయి' అని నోటుకు మరోవైపు ముద్రించేవారు.

నిజాం రాజ్యంలో 1919లో రూపాయి నోటును విడుదల చేశారు. తర్వాత 1943, 1946 లోనూ వీటిని నైజాం మార్కెట్లో ప్రవేశపెట్టారు.

స్వాతంత్ర్యం తర్వాత తొలి రూపాయి నోటును 1948లో జారీ చేశారు. దానిపై మలయాళం మినహా 8 భారతీయ భాషల్లో వన్ రూపీ అని రాశారు. ఈ నోటు పరిమాణం, రంగు కూడా అంతకు ముందు నోట్ల కంటే విభిన్నంగా ఉండేవి. 1956లో కేరళ రాష్ట్రం ఏర్పాటయ్యాక రూపాయి నోటు మీద మలయాళం భాషను కూడా చేర్చారు. 1948 నుంచి 60 రకాల రూపాయి నోట్లు, వేర్వేరు సీరియల్ నంబర్లతో దర్శనం ఇచ్చాయి.

1949 వరకూ పాకిస్తాన్‌లోనూ రూపాయి నోటు చలామణిలో ఉండేది. నాటి ఆర్థిక కార్యదర్శి కేఆర్కే మీనన్ సంతకం చేసిన ఈ నోటు మీద బ్లాక్ ప్రింట్ వేసి పాక్‌లో చలామణి చేసేవారు. తర్వాత 1949లో వీటిని రద్దు చేశారు. 1949లో కొత్త డిజైన్ ప్రవేశపెట్టారు. దీనిపై అశోకుడి సారనాథ్ స్తూపంపై ఉన్న నాలుగు సింహాల గుర్తును ముద్రించారు. దీన్నే మరుసటి ఏడాది భారత అధికారిక చిహ్నంగా ప్రకటించారు. 1969లో గాంధీ స్మారకంగా రూపాయి నోటు మీద ఆయన చిత్రాన్ని ఉంచారు. 1970 వరకూ భారత కరెన్సీని దుబాయ్, బహ్రెయిన్, మస్కట్, ఒమన్ లాంటి పర్షియన్, గల్ఫ్ దేశాల్లో ఉపయోగించేవారు.

భారతదేశంలో అధికారక మారక ద్రవ్యంగా ఉపయోగించే వివిధ ద్రవ్య నోట్లలో ఒక రూపాయి నోటుకి ఒక ప్రత్యేకత ఉంది. భారతదేశంలో ఉపయోగించే ఒక రూపాయి నోటు మీద తప్ప, మిగతా అన్ని ద్రవ్య మారక నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటే ఒక రూపాయి నోటుపై మాత్రం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటుంది. అలాగే రూపాయి నోటు మీద తప్ప, మిగతా నోట్లపై రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంతకం ఉంటే ఒక రూపాయి నోటు పై సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ సంతకం ఉంటుంది. రెండు రూపాయలు లేదా అంతకన్నా ఎక్కువ విలువగల కరెన్సీ నోట్లు భారత రిజర్వ్ బ్యాంక్ ఆధీనంలోకి రాగా ఒక రూపాయి నోట్లు భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉంటాయి.

రూపాయి నోటుపై ఒక రూపాయి అని తెలియజేసేలా రూపాయి నోటుకు ఒక వైపున (వెనుకవైపున) ఒక లేబుల్ గా భారతీయ భాషలలోని ముఖ్యమైన భాషలలో "ఒక రూపాయ" అని ముద్రించబడి ఉంటుంది. రూపాయి నోటు ముద్రితమైన తొలినాళ్ళలో "ఒక రూపాయ" అని వివిధ భాషలలో తెలియజేసే ఈ లేబుల్ పై తక్కువ భాషలలో ముద్రితమవగా, 1994 లో ముద్రణ నిలిపి వేసే నాటికి 13 భాషలకు చేరుకుంది.

రూపాయి నోట్ పై 1994 నాటికి ప్రత్యేక లేబుల్ పై ఒక రూపాయ అని చూపించే భాషలు 13, అయితే ఈ లేబుల్ లో అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషు కనిపించదు, దీనిలో భారతీయ భాషలు మాత్రమే ఉంటాయి. కానీ మొత్తం మీద చూస్తే ఇంగ్లీషు అక్షరాలలో వ్రాసిన "%ూచీజు =ఖూజుజు%" అనే అక్షరాలే హైలెట్ గా ఉంటాయి.

రూపాయి నోటు యొక్క భాషల పలక మీద "ఒక రూపాయ" అని వ్రాయబడిన (వ్రాయబడుతున్న) భారతీయ భాషలు - 1.అస్సామీ, 2.బెంగాలీ, 3.గుజరాతీ, 4.కన్నడ, 5.కాశ్మీరీ, 6.కొంకణి, 7.మలయాళం, 8.మరాఠీ, 9.నేపాలీ, 10.ఒరియా, 11.పంజాబీ, 12.సంస్కృతం, 13.తమిళం, 14.తెలుగు, 15.ఉర్దూ (ఈ భాషలు ఇంగ్లీషు అక్షరమాల అనుసరించి అక్షర క్రమంలో కూర్చబడినవి, వీటిలో కొంకణి, నేపాలీ భాషలు కొత్తగా చేర్చ బడ్డాయి.

కేంద్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉంటే వెంటనే రూపాయి నోట్లను ముద్రించి లోటు బడ్జెట్ నుంచి గట్టెక్కడానికి అధికారాన్ని కల్పించారు.

ఈ నోట్ల ముద్రణ వ్యయం రోజురోజుకు పెరిగి పోవడంతో 1994 నుంచి నోట్ల ముద్రణ నిలిచిపోయింది. దాదాపు 20 ఏళ్ళ తరువాత 2015 లో భారత ప్రభుత్వం మళ్లీ రూపాయి నోటును ముద్రించి చెలామణిలోకి తీసుకొచ్చింది. 2015లో ముద్రించ బడిన ఈ కొత్త నోటుపై కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి రాజీవ్ మెహ్రిషి సంతకం ఉంటుంది. ఈ నోటును 2015 మార్చి 6 న రాజస్థాన్ లోని నాథ్ ద్వారా వద్ద గల శ్రీనాథ్‌జీ ఆలయంలో విడుదల చేశారు. ఈ నోటుకు వాటర్ మార్క్ సంకేతంగా "సత్యమేవ జయతే" అనే అక్షరాలు లేని అశోక స్థంభాన్ని ఉపయోగించారు. నోటు మధ్యలో అంతరంగా అంకెతో పాటు కుడి వైపున దేవనాగరి లిపిలో ముద్రించబడిన "భారత్" అనే అక్షరాలు పైకి కనిపించవు. ఈ నోటును ప్రధానంగా గులాబి, ఆకుపచ్చ రంగులతో రూపొందించారు. ఈ కొత్త రూపాయి నోటు 110 మైక్రాన్ల మందంతో ఉంటుంది.

చాలా మందికి పాతనోట్లను దాచుకునే అలవాటు ఉంటుంది. 1985లో వచ్చిన ఒక రూపాయి నోటును రూ.2.75 లక్షలకు వేలం పాటలో సొంతం చేసుకున్నారు. మరికొందరైతే ఒక రూపాయి నోట్లు ఉన్న వందకట్ట కోసం రూ. 15వేలు కూడా చెల్లించారు. 2017 జనవరి 21న ఒక రూపాయి నోటును వేలం వేయగా రూ. 2.27 లక్షలు పలికింది. 2017, ఏప్రిల్ ఒకటిన రూ.1.5 లక్షలకు, 2009 అక్టోబరులో రూ.1.3 లక్షలకు సొంతం చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
945058549

# పబ్లిక్ ఇష్యూల సందడి

## మీషో, ఏక్వస్ సహా 11 ఐపీఓలు.. 6 లిస్టింగ్‌లు





డిసెంబర్ మొదటి వారంలో ప్రైమరీ మార్కెట్‌లో పెద్ద సంఖ్యలో ఐపీఓలు సందడి చేయనున్నాయి. మీషో, ఏక్వస్, విద్యా వైర్స్ వంటి మూడు మెయిన్‌బోర్డు ఐపీఓలు సహా.. మొత్తం 11 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. వీటిలో మీషో అత్యధికంగా రూ.5421 కోట్లు సమీకరించనుంది. ఇవి కాకుండా ఎస్ఎంఈ కేటగిరీలో 6 సంస్థలు లిస్టింగ్‌కు రానున్నాయి. ఆ వివరాలు ఇవి..

మీషో ఐపీఓ: ప్రముఖ ఇ–కామర్స్ సంస్థ మీషో పబ్లిక్ ఇష్యూ డిసెంబర్ 3న ప్రారంభమై 5న ముగుస్తుంది. డిసెంబర్ 12న షేర్లు లిస్ట్ కానున్నాయి. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.105–111గా కంపెనీ నిర్ణయించింది. ఒక్కో లాట్ సైజ్ 135 షేర్లు. ఐపీఓలో భాగంగా రూ.4,250 కోట్లు విలువైన షేర్లను కంపెనీ ఫ్రెష్ ఇష్యూ ద్వారా జారీ చేస్తుండగా.. రూ.1,171 కోట్ల విలువైన 10.55 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తున్నారు.

ఏక్వస్ ఐపీఓ: ప్రెసిషన్ కాంపొనెంట్ల తయారీ సంస్థ ఏక్వస్ తొలి పబ్లిక్ ఆఫర్ డిసెంబరు 3న ప్రారంభమై 5న ముగియనుంది. ఐపీఓలో భాగంగా రూ.670 కోట్ల విలువైన తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 2.03 కోట్ల షేర్లను కంపెనీ విక్రయించనుంది. ధరల శ్రేణి రూ.118–రూ.124.

విద్యావైర్స్ ఐపీఓ: రూ.300 కోట్లు సమీకరించేందుకు ఈ కంపెనీ ఐపీఓకు వస్తోంది. ఇది కూడా డిసెంబర్ 3న ప్రారంభమై 5న ముగుస్తుంది. ధరల శ్రేణిని రూ.48–52గా నిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లకు లాట్ సైజ్ 288 షేర్లు.

ఎస్ఎంఈ కేటగిరీలో ఆస్ట్రాన్ మల్టీగ్రెయిన్, ఇన్‌విక్టా డయాగ్నోస్టిక్, స్పైబ్ అడెసివ్, క్లియర్ సెక్యూర్డ్ సర్వీసెస్, రావెల్ కేర్, హెల్లోజీ హాలిడేస్, నియోకెమ్ బయో సొల్యూషన్స్, లగ్జరీ టైమ్స్ సంస్థలు ఐపీఓకు వస్తున్నాయి. ఈ ఐపీఓల సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 1న ప్రారంభమై.. 3న ముగియనున్నాయి.

ఇదే కేటగిరీలో ఎస్ఎస్ఎండీ ఆగ్రోటెక్ (డిసెంబర్ 2న)బీ మదర్ న్యూట్రీఫుడ్స్, కేకే సిల్క్ మిల్స్ (డిసెంబర్ 3న)బీ ఎగ్జాటో టెక్నాలజీస్, లాజిసియల్ సొల్యూషన్స్, పర్పుల్ వేవ్ ఇన్ఫోకామ్ (డిసెంబర్ 5న) పబ్లిక్ ఇష్యూలు బీఎస్ఈ ఎస్ఎంఈ ఎక్స్ఛేంజీలో వచ్చేవారం లిస్ట్ కానున్నాయి.

### మళ్లీ పెరిగిన బంగారం ధర.. వెండి మరింత పైపైకి



బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు భారీగా పెరిగాయి. పసిడి రూ.1.30 లక్షల పైనే పలుకుతుండగా.. వెండి కిలో రూ.1.80 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శనివారం మధ్యాహ్నానికి 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర 1,32,900గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,19,000 ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. కిలో వెండి ధర ఏకంగా రూ.1,79,100కు చేరువైంది.

అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్ నెల పాలసీ కమిటీ భేటీలో వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు ఈ లోహాలకు ఉన్నపలంగా డిమాండ్ పెంచాయి. దీంతో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,210 డాలర్ల ఎగువన ట్రేడవుతోంది. వెండి సైతం రికార్డు గరిష్ఠాలకు చేరింది. 56.78 డాలర్ల వద్ద కొనసాగుతోంది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్ ఫిబ్రవరి డెలివరీ ఔన్సు 4,255 డాలర్లుగా ఉంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగా బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయని అనలిస్టులు పేర్కొంటున్నారు.

### లాభాల స్వీకరణతో మార్కెట్లు డౌన్

ముంబై: గురువారం ఇంట్రాడేలో జీవితకాల గరిష్ఠ స్థాయిలకు దూసుకుపోయిన ఈక్విటీ మార్కెట్ సూచీ లు వారాంతపు రోజైన శుక్రవారం నాడు నీరసపడ్డాయి. జీడీపీ గణాంకాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దూరంగా ఉండడం మార్కెట్‌ను కుంగదీసింది. శుక్రవారం రెండు రోజుల ర్యాలీకి తెర దించిన సెన్సెక్స్ 13.71 పాయింట్ల నష్టంతో 85,706.67 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 392 పాయింట్ల మేరకు పెరిగి 85,969.89 గరిష్ఠ స్థాయిని నమోదు చేసింది. మరోవైపు నిఫ్టీ 12.60 పాయింట్లు నష్టపోయి 26,202.95 వద్ద ముగిసింది. గరిష్ఠ స్థాయిల్లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకారానికి పాల్పడ్డారు. దీనికి తోడు విదేశీ నిధుల తరలింపు, ప్రపంచ మార్కెట్లలో ఊగిసలాట ధోరణి సూచీల కదలికలను ప్రభావితం చేసింది. వారం మొత్తం మీద సెన్సెక్స్ 474.75 పాయింట్లు, నిఫ్టీ 134.8 పాయింట్లు లాభపడ్డాయి.


డిసెంబరు 3న మీషో ఇష్యూ: ఈ–కామర్స్ కంపెనీ మీషో తొలి పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) డిసెంబరు 3వ తేదీన మార్కెట్ తలుపు తట్టనుంది. షేరు ధర శ్రేణిని రూ.105–111గా కంపెనీ నిర్ణయించింది. 5వ తేదీన ఇష్యూ ముగుస్తుంది. ఇష్యూలో భాగంగా రూ.4,250 కోట్ల విలువ గల తాజా షేర్లు మార్కెట్లో విడుదల చేయనున్నారు. 10.55 కోట్ల షేర్లను ఓఎఫ్ఎస్ బాటలో విక్రయిస్తారు.





### వాట్సప్, టెలిగ్రాంలకు కేంద్రం కీలక ఆదేశాలు..

## సిమ్ ఉంటేనే సేవలు!



వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, అరట్టై వంటి కమ్యూనికేషన్ యాప్స్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. సిమ్ బైండింగ్‌ను తప్పనిసరి చేసింది. అంటే డివైజ్‌లో సిమ్ కార్డు ఉంటేనే యాప్ సర్వీసులను పనిచేసేలా చూడాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ సూచించింది. టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025లో భాగంగా యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలందించే సంస్థలకు తాజాగా డాట్ ఈ ఆదేశాలు జారీ చేసింది. 90 రోజుల్లో ఈ నిబంధనలను అమలు చేయాలని పేర్కొంది.

కొత్త నిబందనల ప్రకారం.. కమ్యూనికేషన్ యాప్స్‌ను టెలి కమ్యూనికేషన్ ఐడెంటిఫైర్ యూజర్ ఎంటిటీస్ గా పేర్కొంటారు. యూజర్ ఏ సిమ్‌తో అయితే అకౌంట్ రిజిస్టర్ చేశారో, ఆ మాత్రమే ఆ ఫోన్‌లో ఉంటేనే యాప్ పని చేస్తుంది. సిమ్ తీసేస్తే లేదా ఫోన్ మార్చితే యాప్ ఆటోమాటిక్‌గా లాగౌట్ అవు తుంది. ఒకవేళ యూజర్ వెబ్ బ్రౌజర్‌లో ఈ సేవలను ఉపయోగిస్తే.. సదరు ప్లాట్‌ఫామ్ ప్రతి ఆరుగంటలకు లాగౌట్ అయ్యేలా చూడాలి. మళ్లీ సేవలు పొందాలంటే క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్ అవ్వాల్సి ఉం టుంది. కమ్యూనికేషన్ యాప్స్ దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్ కార్డుతో అనుసంధానం అయ్యేలా చూడడం ఈ రూల్ ముఖ్య ఉద్దేశం.

**ఎలాన్ మస్క్‌తో భారత సీఈఓ పాడ్‌కాస్ట్.. వీడియో వైరల్**

ప్రస్తుతం యాప్ ఇన్‌స్టలేషన్ సమయంలోనే సిమ్‌కార్డును ధ్రువీకరించుకుంటున్నారు. ఒకవేళ సదరు డివైజ్ నుంచి సిమ్‌కార్డు తొలగించినా, డీయాక్టివేట్ చేసినా సేవలు మాత్రం కొనసాగుతున్నాయి. దీంతో ఇతర దేశాల్లో ఉండే సైబర్ నేరగాళ్లు యాప్స్‌ను వినియోగించుకోవడం సాధ్యమవుతోంది. సిమ్ బైండింగ్ నిబంధనల వల్ల మోసపూరిత కార్యకలాపాలు తగ్గుతాయని సైబర్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వీటిని వాట్సప్, టెలిగ్రామ్ వంటి సంస్థలు ఎలా అమలు చేస్తాయో చూడాలి. ఎవరైతే డీయాక్టివేట్ అయిన సిమ్‌కార్డుతో వాట్సప్ వంటి యాప్స్‌ను వినియోగిస్తున్నారో వారు కూడా ఈ నిబంధనల వల్ల సేవలు పొందలేరు. ప్రస్తుతం యూపీఐ పేమెంట్ యాప్స్ సిమ్ ఉంటేనే సేవలందిస్తున్నాయి.

# అను"బంధాల" మధ్యన "పంచాయతీ" చిచ్చు

### తల్లీ, కూతుళ్ళ మధ్య "పంచాయతీ" పోరు..

## విత్ డ్రా అవుతారా? బరిలో నిలుస్తారా?

### డిసెంబర్ 3 వరకు వేచి చూడాల్సిందే..





**కోరుట్ల, నవంబర్ 29(నినాదం):** నిన్న, మొన్నటి వరకూ అన్యోన్యంగా సాగిన అను"బంధాల" మధ్య పంచాయతీ ఎన్నికల చిచ్చుతో పల్లెల్లో రాజకీయ వాడి"వేడీ" రాజుకుంటుంది. తల్లీ – బిడ్డా, అన్నా-తమ్ముళ్ళ, అక్కా చెల్లెల్ల అను"బంధాలు" పంచాయతీ ఎన్నికల చిచ్చు ఉచ్చులోకి లాగుతున్నారు. ఇందుకు తాజా ఉదాహరణ తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల మండలంలోని తిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి రాజారెడ్డి – గంగవ్వ దంపతుల కుమార్తె సుమలత – పల్లపు అశోక్ అనే వ్యక్తిని ప్రేమ పెళ్లి చేసుకుంది. తల్లిదండ్రులకు ఇష్టంలేని ప్రేమ పెళ్లి చేసుకున్న తల్లీ కూతురు ఒకే ఊళ్లో ఉన్నా ఒకరినొకరు పలకరింపు లేకపోగా, చూసీ చూడనట్టు వెళుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తల్లీ కూతురు ఇద్దరు సర్పంచ్ కోసం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల విడ్రాలు డిసెంబర్ 3వ తారీకు వరకు ఉన్నాయి. ఈ తల్లి కూతురు ఇద్దరు పంచాయతీ ఎన్నికల బరిలో నిలుస్తారా ? లేక ఎవరో ఒకరు అవుతారా? ఆ ఇద్దరిలో ఎవరో ఒకరు విత్ డ్రా కాకపోతే తల్లీ కూతుళ్ళ మధ్య పోటీ రసవత్తరంగా మారే పరిస్థితి కనబడుతుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అసలు తల్లీ కూతుర్ల మధ్య పోటీకి కారణాలు ఏమిటంటే కూతురు ఇష్టం లేని ప్రేమ పెళ్లి చేసుకోవడమే కారణమా?తల్లి కూతురుకి అవకాశం ఇస్తుందా? లేదా కూతురు తల్లికి అవకాశం ఇస్తుందా? డిసెంబర్ మూడో తారీకు వరకు వేచి చూడాల్సిందే..! ఇక నిన్న మొన్నటి వరకూ అన్యోన్యంగా ఉన్న పచ్చని పల్లెల్లో పంచాయతీ ఎన్నికల చిచ్చుతో రాష్ట్ర వ్యాప్తంగా రాజుకుంటున్నాయి.

# సాటిలేని డబ్బింగ్ చిత్రాల పాటల మేటి వెన్నెలకంటి



మాటరాని మౌనమిది... మౌన వీణ గానమిది మహర్షి సినిమాలోని పాట వినగానే వెంటనే వెన్నెలకంటి గుర్తుకు రాక మానరు. వెన్నెలకంటి పూర్తి పేరు వెన్నెల కంటి రాజేశ్వర ప్రసాద్. అయితే వెన్నెలకంటి గానే అయన సుపరి చితులు. వెన్నెలకంటి 1957 నవంబర్ 30న నెల్లూరులో జన్మించారు. హరి కథలు, అత్యాధ్మిక ప్రసంగాలు వినడం అంటే చాలా ఇష్టపడే వారు. కాలేజి రోజుల్లో "రస వినోదిని" రేడియో ప్రసంగాలు వినేవారు. 11 ఏళ్లకే కవితలు, పద్యాలూ రాశారు. 1975లో విజయవాడ రేడియో కేంద్రం కవితల పోటీలలో 9 కవితలు సెలెక్టు అయ్యాయి. జంధ్యాల రాసిన ఏక్ దిన్కా సుల్తాన్, ఈ చరిత్ర ఏ సిరాతో, ఎవ్వనిచే జనించు, దర్పణం వంటి నాట కాలలో నటించారు. సీనియర్ నటుడు, నిర్మాత, ప్రభాకర్ రెడ్డి చొరవ, ప్రోత్సాహం కారణంగా శ్రీరామ చంద్రుడు సినిమాలో చిన్ని చిన్ని కన్నయ్యకు వెన్నెల జోల పాట రాయడం ద్వారా తెలుగు చిత్ర సీమలో గీత రచయి తగా పరిచయం అయ్యారు. తరువాత అన్నా చెల్లెలులో పాటలు వ్రాసారు. నాయకుడు సినిమాతో అను వాదంలో ప్రవేశించారు. ప్రేమాగ్ని సినిమాకు తెలుగులో మాటలు వ్రాసారు. కమల్ హాసన్ కు సత్యభామ సినిమాకు డబ్బింగు వ్రాసారు. సుమారు 2000 పాటలు వ్రాసారు. నాగార్జున, బాలకృష్ణ, రజినీకాంత్, కమల్ హాసన్ లాంటి అగ్ర కథానాయకులందరికీ పాటలు రాసారు వెన్నెలకంటి. 100 సినిమాలకు పైగా డబ్బింగ్ సినిమాలకు తెలుగు డైలాగులు రాసారు. బిరియాని (2013), ఆవారా (2010), ఆకాశమంత (2009), ఒక్క మగాడు (2007), కొంచెం టచ్ లో ఉంటే చెపుతాను (2005), చంద్రముఖి (2005), పల్నాటి బ్రహ్మ నాయుడు (2003), టక్కరి దొంగ (2002), నరసింహ నాయుడు (2001), అన్నయ్య (2000), సమర సింహా రెడ్డి (1999),శీను (1999), దెయ్యం (1996),శ్రీకృష్ణార్జున విజయం (1996), భైరవ ద్వీపం (1994), ముగ్గురు మొనగాళ్ళు (1994), వన్ బై టూ (1993), అల్లరి ప్రియుడు (1993), స్వాతి కిరణం (1992), ఆదిత్య 369 (1991), ఏప్రిల్ 1 విడుదల (1991), తేనెటీగ (1991), భార్గవ్ (1991), శ్రీరామ చంద్రుడు (1989), చెట్టుకింద ప్లీడరు (1989), మహర్షి (1988), చిత్రాలకు పాటలు రాశారు.పంచం (1987) చిత్రాలకు పాటలు రాశారు. సినీ అభిమాన గేయ రచయితగా పేరు తెచ్చుకున్న వెన్నెలకంటి (63) 2021 జనవరి 5న మంగళవారం సాయంత్రం గుండె పోటుకు గురై చెన్నైలో అకాల మృతి చెందారు. వెన్నెలకంటి అకాల మరణం తెలుగు సినిమా పరిశ్రమలో విషాదం నింపింది.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్ 9440595494

## ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ రంగారెడ్డి నగర డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్ లో గాంధీనగర్ ఐలా అధ్యక్షులు స్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్మస్థాపనకై జన్మించిన దైవం హరిహర సుతుడు అయ్యప్ప అని, అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రాంరెడ్డి నగర్ వెల్ఫేర్ అధ్యక్షులు సతీష్ గట్టోజీ, వివేకానంద యూత్ అసోసియేషన్ అల్లా లక్ష్మీనాథ్, నందా నగర్ అధ్యక్షులు కార్తీక్ గౌడ్, సీనియర్ రమేష్ గౌడ్, అల్లావుద్దీన్, వేణు పాల్గొన్నారు.


## ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గించడానికి సైక్లింగ్ వ్యాయామం

### రామ్ దుర్వాసుల



**రాజేంద్రనగర్ నవంబర్ 29 (నినాదం):** నార్సింగి సైక్లింగ్ హబ్ నుంచి అప్పా జంక్షన్ వరకు దాదాపు 100 మంది కుటుంబాలు సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్నారని శనివారం గరుడవేగ గరుడ బజార్ డైరెక్టర్ రామ్ దుర్వాసుల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యోగులలో ఒత్తిడిని తగ్గించి,ఆరోగ్య పరిస్థితులపై శ్రద్ధ చూపించాలని సైక్లింగ్ అనే వ్యాయామం 12 కిలోమీటర్లు పోటీ ఈవెంట్ ను నిర్వహించడమన్నారు. ఉద్యోగుల ఆరోగ్యం సిస్థ జీవనశైలి,పర్యావరణ చైతన్యం మా సంస్థ చూపుతున్న ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇంతకు ముందు కూడా వాక్ నిర్వహించాము. ప్రతి రోజు కచ్చితంగా వ్యాయామం చేయాలి అని అన్నారు. ఉద్యోగులందరూ కుటుంబ సభ్యులతో రావడం మాకు చాలా సంతోషకరంగా ఉంది అని కొనియాడారు .సైక్లింగ్ వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటం, కీళ్ల నొప్పులు తగ్గడం, మానసిక ఆరోగ్యం మెరుగుపడటం, ఉపిరితిత్తుల పనితీరు పెరగడం వంటి అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్న ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి పునాది అని మేము విశ్వసిస్తున్నామన్నారు. మొదటి 3 టీములకు ప్రత్యేక బహుమతులు. పాల్గొన్న వారందరికి డైరెక్టర్ల చేత సర్టిఫికేట్లు ఇవ్వబడతాయి.

## ఘనంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి తిరుకల్యాణోత్సవం



**అల్వాల్, నవంబర్ 29 (నినాదం):** బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవుని అల్వాల్ లో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శ్రీ స్వామి వారి తిరు కళ్యాణోత్సవము భక్తుల మధ్య కన్నుల పండుగగా కొనసాగించారు కళ్యాణ ఉత్సవానికి మల్కాజ్గిరి పార్లమెంటరీ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆచార్య విజయ సారథి వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్, కార్య నిర్వహణ అధికారి మఠం వీరేశం, అర్చకులు రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, పునరుద్ధరణ కమిటీ సభ్యులు నిమ్మ సునీత, వెంకటరామిరెడ్డి, రామచందర్, శ్రీనివాస్ గౌడ్, శివరామకృష్ణ, సత్యనారాయణ ,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసేవరకు..

# పార్టీ శ్రేణులంతా కృషిచేయాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన "దీక్షా దివాస్" కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడుగడుగున అవమానాలు, వివక్షతకు గురైన ఈ ప్రాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన ద్వారా ఆవిర్భవించిన తెలంగాణను పదేళ్ల కాలంలో దేశంలోనే అగ్రపథాన నిలిపిన దార్శనికులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం కోసం తమ పదవులను సైతం తృణప్రాయంగా వదిలేసిన గొప్ప నాయకులు కేసీఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన తీరును, ఉద్యమ పంథాను నేటి యువతకు అవగాహన కల్పించాలన్నారు. రానున్న తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ ను మరోమారు సీఎం చేసే వరకు ప్రతీ నాయకుడు, కార్యకర్త ఒక దీక్షతో సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## దీక్ష దివస్‌కు బయలుదేరిన ఎమ్మెల్యే



**అల్వాల్, నవంబర్ 29 (నినాదం):** దీక్ష దివాస్ పురస్కరించుకొని గండి మైసమ్మ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.మల్కాజ్గిరి చౌరస్తా నుండి గండి మైసమ్మ వరకు వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి కార్యక్రమ స్థలానికి చేరుకున్నారు. అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో తెలంగాణ చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలను కూడా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ ఎమ్మెల్యే శ్రీ చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద గౌడ్, మాధవరం కృష్ణారావు, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంబీపూర్ రాజు, నవీన్ రావు, మల్కాజ్ గిరి లోక్ సభ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు మళ్లీ ముఖ్యమంత్రిగా అవతరించేలా ప్రతి ఒక్కరూ దీక్షతో, పోరాట పంతంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, మురుగేష్, అమీనుద్దీన్, చిన్న యాదవ్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, శోభన్ బాబు, దిల్లీ పరమేష్, హేమంత్ రెడ్డి, భాగ్యానంద్, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, సాయి గౌడ్, వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ మహిళా విభాగం, యువజన విభాగం పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దీక్షా దివస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, నవంబర్ 29 (నినాదం) :** దీక్షా దివస్ సందర్భంగా రాధిక చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి లు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ చేసిన ఉద్యమ పోరాటం, గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న తెగువతో నాలుగు కోట్ల మందిని ఏకం చేసి, కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి మెప్పించి కుల మతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్షా దివస్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఆదేశాలతో డ్రైనేజీని శుభ్రపరచిన సిబ్బంది



**కాప్రా, నవంబర్ 29 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ మీనాక్షి నగర్ కాలనీ లో డ్రైనేజ్ పైప్ లైన్ బ్లాక్ అయిందని కాలనీ అధ్యక్షుడు సురేష్ గుప్తా, కాలనీ వాసులు కార్పొరేటర్ కి తెలియజేయటం తో వెంటనే జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య సిబ్బందితో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్‌ను శుభ్రపరచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ (ఏఎంసీ డైరెక్టర్) నాగిళ్ల బాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు సురేష్ గుప్తా, మైలారం బాల్ నర్సింహా, పారిశుధ్య సిబంది పూర్ణ చందర్, బారత్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

### ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేందర్ యాదవ్



**జవహర్ నగర్, నవంబర్ 29 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేందర్ యాదవ్ జోస్యం చెప్పారు. బిజెపి పార్టీ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోళ్ల ఫారం బస్ స్టాప్ చౌరస్తాలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుండా జీవో నెంబర్ 46 ద్వారా తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదని బీసీలను మోసం చేసేందుకు కంకణం కట్టుకుందని దానికి అనుగుణంగానే జీవో నెంబర్ 46 ను తీసుకోవచ్చుందని దుయ్యబట్టారు. విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు దక్కవలసిన 42 శాతం రిజర్వేషన్లు ఎవరు ఆపలేరని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీసుకువచ్చిన 46వ జీవోను బీసీలను రాజకీయంగా విద్యా ఉద్యోగ పరంగా మోసం చేస్తూ 23% అని చెప్పి 17% ఇచ్చి బీసీలకు తీరని ద్రోహం చేసిందని తెలిపారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు అసహ్యం చుకుంటున్నారని ఈ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. అనంతరము బిజెపి నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగుల శంకర్ నేత, సంతోష్ గుప్తా, కర్లపూడి జోగారావు, సన్నీ, ముచ్చర్ల యాదగిరి, సందీప్ ముదిరాజ్, కోమాకుల రాజు, రాకేష్, లక్ష్మిరెడ్డి, రాజేశ్వరి, బొమ్మ యాదగిరి, శ్రీధర్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాలకు వినియోగించండి

### దుండిగల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఆకుల సతీష్, ఆంజనేయులు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 29 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మండలం, మల్లంపేట గ్రామం సర్వేనెంబర్ 258(4.5 ఎకరాలు)55(1 ఎకరం) ప్రభుత్వ భూమిలో వెలసిన చిన్నచిన్న ఆక్రమణలు తొలగించి, ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వ పాఠశాల, రైతు బజార్, బస్సు డిపో కోసం స్వాధీనం చేసుకొని వినియోగించాలని దుండిగల్ ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్, ఆంజనేయులు మాట్లాడుతూ మాల్లంపేట గ్రామం, సర్వే నెంబర్ 258 నందు4.25 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. ప్రభుత్వ భూమి నందు నాలుగు ప్రాంతాల్లో చిన్న చిన్న అక్రమ నిర్మాణాలు జరిగినాయి. ప్రభుత్వ భూమి నందు గతంలో రైతు బజార్ కోసం పనులు కూడా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వ భూమి నందు దాదాపు ఎకరం వరకు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు చోటు చేసుకున్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు ఆనుకొని ఉన్న 4.25 ఎకరాల (100 కోట్ల విలువైన) ప్రభుత్వ స్థలం 90% ఖాళీగా ఎలాంటి ఫెన్సింగ్ లేకపోవడం వల్ల రోజు ఆక్రమణకు గురవుతుంది. ఇట్టి విలువైన ప్రభుత్వ స్థలం మల్లంపేట ప్రభుత్వ పాఠశాల ప్రతి వర్షాకాలంలో వర్షపు నీటి వల్ల మునిగిపోతుంది. ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి గతంలో రైతు బజార్ కోసం కేటాయించిన విధంగా దీనిని కేటాయించడమే కాకుండా ఫెన్సింగ్ వేసి రక్షించాలని , ఈ ప్రభుత్వ స్థలాన్ని ఆనుకొని షెడ్ నిర్మించి వ్యాపారం చేస్తున్న వాటిని కూల్చివేయాలని కోరారు. ఇటీవల వెంచర్ వారు ఫెన్సింగ్ వేసిన దాంట్లో కూడా కొద్ది స్థలము వస్తుంది. తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి ఆక్రమణలను తొలగించడమే కాకుండా ప్రభుత్వ భూమిని పాఠశాల,రైతు బజార్ కోసం కేటాయించడం ద్వారా ఆక్రమణలకు గురి కాకుండా రక్షించడమే కాకుండా, ప్రజా అవసరాలకు వినియోగించిన లక్ష్యం నెరవేరుతుందని వినతిపత్రంలో తెలిపారు. సర్వే నెంబర్ 55 ప్రభుత్వ స్థలం సర్వే చేసి గుర్తించి, టెంపుల్ నందు బస్సు పార్కింగ్ కి సరిపోవడం లేదు. మల్లంపేటకు వచ్చే బస్సుల పార్కింగ్ కోసం, బస్ స్టాప్ కోసం కేటాయించాలని మనవి చేశారు. సర్వే నెంబర్ 55 ప్రభుత్వ భూమి పక్కనే రెండు వెంచర్లల్లో కొద్దిగా కలిసి ఉన్నది కాబట్టి సర్వే చేసి దాన్ని కూడా పరిరక్షించాలని ఇదే సర్వే నెంబర్లు షాపులను తొలగించి ఈ భూములను ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరారు. తక్షణమే స్పందించిన దుండిగల్ తాసిల్దార్ తప్పకుండా ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజా అవసరాలకు ఉపయోగపడే విధంగా రక్షించడమే కాకుండా వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పండు, హరిదాస్, బాలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మా స్థలాన్ని రక్షించాలని బాధితుల ఆవేదన



**అల్వాల్, నవంబర్ 29 (నినాదం):** తమకు చెందిన స్థలంలో కోర్టు స్టేటస్ కో ఉత్తర్వు ఉండగా కొందరు ఆక్రమణదారులు కబ్జా చేసి ప్రహరీ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని బాధితులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. శనివారం అల్వాల్ మండల పరిధి పాకాల కుంట సర్వే నంబర్ 571లో గల 20 ఎకరాల స్థలంలో 10 ఎకరాలు తమ తాతల నుండి తమకు వచ్చిందని, అది కోర్టు వివాదంలో ఉండగా లయోలా అకాడమీ వారు బోర్డు పెట్టి, పరారీ నిర్మాణం చేరుతున్నారని బాదితులు జ్ఞానేశ్వర్, వెంకటేశ్వర్ కుటుంబ సభ్యులు, లలితా కుటుంబ సభ్యులు, శ్రీమన్నారాయణ, ప్రతాప్ సహా మరికొందరు బాదితులు వెల్లడించారు. డిసెంబర్ 2024లో తాము కోర్టును ఆశ్రయించగా కోర్టు ఉత్తరువు ప్రకారం స్టేటస్కో వచ్చిందని, దానిని లెక్క చేయకుండా ఆక్రమణదారులు కబ్జా చేసి పరారీ గోడ ఏర్పాటు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులైన పోలీస్ స్టేషన్లో, మండల కార్యాలయంలో, జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని బాధితులు ఆరోపించారు. తమ దగ్గర దానికి సంబంధించిన ధ్రువపత్రాలు అన్నీ ఉన్నాయని, కబ్జాదారు ఇక్కడ బౌన్సర్లను ఏర్పాటు చేసి లోనికి రానీయకుండా అడ్డుపడుతున్నారని, స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులతో చర్యలు తీసుకొని తమ స్థలాన్ని రక్షించి, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి జ్ఞానేశ్వర్ రుద్రమదేవి వారాల చిత్ర పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

### ధర్నాను విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 29 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న జర్నలిస్టులకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ ఒకటిన నిర్వహించ తలపెట్టిన "ఛలో సమాచార భవన్" హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్(సమాచారభవన్) ఎదుట జర్నలిస్టుల ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. శనివారం ఆయన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్ తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నప్పటికీ జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని తెలిపారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, ఆరోగ్య భీమా పథకం అటకెక్కిందని, చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వమే తీరని అన్యాయం చేసిందంటే ఈ ప్రభుత్వం కూడా మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిటచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ చైర్మన్ కూడా కమిటీ పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేసినట్లు తెలుస్తోందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, మనసుంటే మార్గం ఉంటుందన్న ఆలోచనతో ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వొచ్చని అన్నారు.జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచడం తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ ఒకటిన తలపెట్టిన "ఛలో సమాచారభవన్" కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

## జీపీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తారు

### తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**వికారాబాద్, నవంబర్ 29( నినాదం):** మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు గెలవబోతున్నారని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్పబోతున్నారని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల చివరి రోజైనా శనివారం తాండూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దేముల్ మండలం అడ్కిచర్ల, తట్టెపల్లి, పెద్దేముల్, ఇందూర్, కందేనెల్లి, మంచనపల్లి, యాలాల్ మండలం అగ్గనూర్, దేవనూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు గెలవబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు కోహర్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం



**వికారాబాద్, నవంబర్ 29 (నినాదం):** వికారాబాద్ మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బి జే పి ముఖ్య కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామం లో అవకాశం ఉన్న చోట సర్పంచ్ గా మరియు వార్డ్ మెంబర్‌గా పోటీలో నిలబెట్టాలి అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై వ్యతిరేకతతో ఉన్నారు 6 గ్యారెంటీలు అని ప్రజలను మోసం చేశారని ప్రతి గ్రామం లో బీజేపీ బలపరిచిన అభ్యర్థుల ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నవీన్, పార్లమెంట్ కో కన్వీనర్ అమరేంద్ రెడ్డి, జిల్లా జడ్పి టీసి ఎన్నికల కన్వీనర్ బస్వలింగం, జిల్లా కౌన్సిల్ నంబర్ గోపాల్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వజ్రేష్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలిపిన నెమలి అనిల్ కుమార్



**కాప్రా, నవంబర్ 29 (నినాదం) :** మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ కి శు భాకాంక్షలు తెలిపిన గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్. వజ్రేష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు,నాయకులు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అందరు కలిసికట్టుగా పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడు, కోయలకొండ రాజేష్, డివిజన్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, లక్ష్మీపతి, సురేష్ గౌడ్, మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్సు, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు శ్రావణి గౌడ్, నజ్మా, రఘు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మేలు చేసే సైన్స్ ప్రాజెక్టులను రూపొందించాలి

**అల్ఫోర్స్ ఈ టెక్నోలో ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, నవంబర్ 29(నినాదం):** విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నా మన్నారు. మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు. విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. ప్రకృతితో మానవ జీవితం అనుసంధానించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్థకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు.జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం ఉండడం సంతోష దాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్,లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన కొరకు మొత్తం 807 సైన్స్ ఎగ్జిబిట్ లు, 126 ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిట్లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాల్ని ప్రదర్శనకు పెట్టామని, ప్రతి అంశం నుంచి ఉత్తమంగా వచ్చిన ఒక ప్రదర్శనను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్.భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించని రాయల్ బేకరీపై చర్యలు తీసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన చెల్పూరి రాము**



**జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని హుజురాబాద్ రోడ్డులో గల రాయల్ బేకరీ పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందించినట్లు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాము తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణంలోని శ్రీరామ హాస్పిటల్ ప్రక్కన గల రాయల్ బేకరీ పేరుతో నడుస్తున్న బేకరీ లో ఎలాంటి మ్యానుఫ్యాక్చరింగ్ అనుమతులు లేకుండా కేక్స్, పఫ్స్, బ్రెడ్స్, బిస్కెట్స్ తయారు చేస్తున్నారని గతంలో రాయల్ బ్రేక్స్ పై ఫుడ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయగా తనిఖీలు చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ బేకరీలో కాలం చెల్లిన కెమికల్స్ గుర్తించినారు అని అన్నారు. కాలం చెల్లిన కెమికల్స్ ను అక్కడే పారబోసి ఇట్లాంటి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని అప్పటి అధికారులు హెచ్చరించారని అయినప్పటికీ మళ్లీ అనుమతులు లేకుండా బేకరీ ఐటమ్స్ తయారు చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి తయారు చేయడానికి అనుమతి లేని బేకరీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## కమాన్ పూర్ గ్రామ సర్పంచ్‌గా నామినేషన్ వేసిన పంజాల రేణుక శ్రీనివాస్ గౌడ్



**కరీంనగర్, నవంబర్ 29(నినాదం):** కొత్తపల్లి మండలం. కమాన్ పూర్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పంజాల రేణుక శ్రీనివాస్ గౌడ్ శనివారం రోజున నామినేషన్ దాఖలు చేశారు. భారీ ర్యాలీ, కాంగ్రెస్ నాయకులు, తో కలసి ఎలగందల్ గ్రామ పంచాయతీ ఆఫీస్ లో నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా పంజాల రేణుక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కమాన్ పూర్ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి గా బరిలో నిలిచిన నాకు, ఒక అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మంత్రి పొన్నం ప్రభాకర్ అండ, దండం తో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సర్పంచిగా తనకు అవకాశం కల్పిస్తే కమన్పూర్ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం. శాయ శక్తుల కృషి చేస్తానని, పంజాల రేణుక శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ యువజన సంఘం అధ్యక్షులు పంజాల కృపా సాగర్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘటన స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ



**జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం) :** జమ్మికుంట మండలం శంభునిపల్లి గ్రామ శివారులో శుక్రవారం అనుమానాస్పదంగా లభ్యమైన మృతుడి వివరాలు తెలుసుకోవడం కోసం ఘటన స్థలాన్ని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి తో కలిసి సందర్శించిన లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి వెంకటరమణ. శుక్రవారం గోనె సంచిలో మూట కట్టి పడవేసిన సుమారు 32 సంవత్సరాల వయస్సు గల యువకుడి మృతదేహం లభ్యమైన విషయం విధితమే. దర్యాప్తులో భాగంగా శనివారం లా అండ్ ఆర్డర్ డిసిపి వెంకటరమణ హుజురాబాద్ ఏసిపి మాధవి జమ్మికుంట పట్టణ రామకృష్ణ గౌడ్ తో కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించి పలు సూచనలు సలహాలు చేసినట్లు తెలిసింది. విచారణ కొనసాగుతుందని త్వరలోనే మృతుడు ఎవరనేది తెలుసుకుంటామని సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని తెలిపారు.

## ఘనంగా దీక్షా దివాస్ నిర్వహించిన బిఆర్ఎస్

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ.రామకృష్ణ రావు**



**కరీంనగర్, నవంబర్ 29(నినాదం) :** కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ దీక్షా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు అధ్యక్షత వహించారు.కార్యక్రమ ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పోరాటంలో కేసీఆర్ దీక్ష పట్టాన్ని ప్రతిబింబించే ఫోటో ప్రదర్శనను కరీంనగర్ ఎంపీఎల్ గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ కోసం కేసీఆర్, పోరాటం, నాయకత్వంపై పలువురు రచయితలు రచించిన పుస్తకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు.అనంతరం జరిగిన సభలో బీఆర్ఎస్ నాయకులందరు విస్తృత స్థాయిలో పాల్గొనడం జరిగింది. వివిధ స్థాయిల నుంచి వచ్చిన నాయకులు కేసీఆర్ దీక్ష వారి జీవితాలపై, ఉద్యమ దిశపై, అలాగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంపై చూపిన ప్రభావంపై తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, హుజురాబాద్ ఎం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు సుంకె రవి శంకర్, రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్,వీర్ల వేంకటేశ్వర్ రావు, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, మాజీ జెడ్పి చైర్మన్ కనమళ్ళ విజయ, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దిక్షా-దివస్



**ధర్మపురి ప్రతినిధి, నవంబర్ 29,(నినాదం):** ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి బిసగొని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన " దిక్షా-దివస్ నవంబర్ 29" ని ఘనంగా నిర్వహించారు. కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దీక్షా దివస్ అనేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేసిన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజని 2009 వ సంవత్సరం నవంబరు 29న నిరాహార దీక్ష మొదలుపెట్టిన కేసిఆర్, డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రకటన వెలువడిన తరువాత తన 11 రోజుల దీక్షను విరమించారని కేసిఆర్ పోరాటాన్ని, నాటి ఉద్యమ స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి అశోక్ రావు, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మకంటి గంగారాం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బోజ్జ మహేష్,మాజి వార్డు సభ్యులు పిట్ట ప్రేమ్ సాగర్, సంబేట శంకరయ్య, కాళ్ల రాజేందర్, తోడేటి రాజయ్య, నలువాల కిషన్, లింగం రవి, బోజ్జ నర్సయ్య, చుంచు నారాయణ, బండపల్లి గంగన్న, ర్యాకల లింగన్న, కాళ్ల దర్మయ్య, బుచ్చన్న, మరియు మహిళలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను నిండా ముంచిన కాంగ్రెస్

**బిసిలకు నలబై రెండు శాతం**

**రిజర్వేషన్ పేరుతో ద్రోహం తలపెట్టింది**

**కరీంనగర్ లో జాగృతిలో పలువురి చేరిక**

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక తెలంగాణ జాగృతి**

**గుంజపడుగు హరిప్రసాద్ జాగృతి జిల్లా అధ్యక్షుడు**



**కరీంనగర్, నవంబర్ 29(నినాదం):**కరీంనగర్ జిల్లా కార్యలయంలో జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ ఆద్వర్యంలో సుభాష్ నగర్ ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు బసవేణి రాజేందర్, జంగా సాగర్ పిట్టల వెంకటేష్, బోండ్ల అజయ్, బోయిని దిలీప్, అరిగే ప్రేమ్ సాగర్, కుంభం శివ తదితరులు జాగృతిలో చేరడం జరిగింది. వారందరికీ జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కండువాలు కప్పి జాగృతి లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, జిల్లాలో తెలంగాణ జాగృతి బలోపేతంలో భాగంగా ప్రజా సమస్యలపై జాగృతి అధ్యక్షురాలు కవిత నాయకత్వంలో పోరాటం చేయడం జరుగుతుందని జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా జాగృతిలో చేరటానికి ముందుకు వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు నలబై రెండు శాతం బీసీ రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేస్తుందని ఈ నయవంచన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని అన్నారు.బిసిల హక్కుల సాధన కోసం కవిత పోరాటం చేస్తుందని అన్నారు. బిసిలకు న్యాయంగా చట్టబద్ధంగా రిజర్వేషన్ ఇచ్చేంతవరకు తెలంగాణ జాగృతి కవిత నాయకత్వంలో పోరాటం చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జాగృతి మహిళ విభాగం నాయకురాలు జంగ అపర్ణ, యువజన నాయకులు హుస్నాబాద్ రాజ్ కుమార్, జిల్లా నాయకులు గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ చేనేత వస్త్రాలయం పోస్టర్ ఆవిష్కరణ

**శ్రీ మార్కండేయ స్వామి**

**మాలాధారణ దీక్షలకు భక్తులు కదలాలి**



**జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం) :** హుజురాబాద్ లో శనివారం రోజు అఖిలభారత పద్మశాలి పురోహిత సంఘం మార్కండేయ స్వామి మాల ధారణ దీక్ష గురు స్వామి మార్గదర్శకులు పద్మ కులరత్న చిలుక నరసప్ప పద్మశాలి గురుస్వామి హుజురాబాద్ చేనేత సహకార సంఘంలో శ్రీ మార్కండేయ మాలధారణ దీక్షలో కొరకు ప్రచారంలో భాగంగా హుజురాబాద్ కు రావడం జరిగింది. డిసెంబర్ పదవ తేదీ నుండి జనవరి 21 మార్కండేయ స్వామి జన్మ దినం వరకు మాలలు వేసుకొని దీక్షను విరివింప చేయాలి అని తెలిపారు. శ్రీ మార్కండేయ స్వామి రథయాత్ర తో దీక్ష ముగుస్తుందని అన్నారు. ఇట్టి దీక్షలు స్త్రీలు పురుషులు, వయసు బేధం లేకుండా అన్ని కులాల భక్తి పరులు వేసుకో వచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, ఉపా ధ్యక్షులు వేముల యాదగిరి, సబ్బని రాజేంద్రవో, తెలం గాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, మోషం వెంకన్న, ఇప్పనపల్లి చంద్ర శేఖర్, కుడికాల సాయి, మైయకం రాజగోపాల్, అక్కెన సమ్మయ్య, రాజు, చేనేత సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన వైద్యుల అంజన్ కుమార్



**కరీంనగర్, నవంబర్ 29 (నినాదం) :** ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వైద్యుల అంజన్ కుమార్ శని వారం రోజున నగరంలోని పలు కుల సంఘాల జిల్లా అధ్యక్షులను వారి కార్యాల యాలలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా నాపట్ల అభిమానం ఆప్యాయత చూపుతున్న కుల పెద్దలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని వారితో నాకున్న ఈ అనుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని నా అభివృద్దిని కాంక్షిస్తూ, నా ఈ నియామకానికి పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు రుణపడి ఉంటానని వైద్యులు అంజన్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలి

**కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్**

**కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ**



**జమ్మికుంట నవంబర్ 29 (నినాదం):**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె. రామకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో శనివారం అకడమిక్ ఆడిట్ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ ఆడిట్ కు ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్, అకడమిక్ అడ్వైజర్ ప్రొ. కె. రామకృష్ణ, అసోసియేట్ ప్రొ. డా.ఎ. శంకరయ్యలు విచ్చేశారు. కళాశాలలోని ఆయా విభాగాలను వారు సందర్శించి, ఆడిట్ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని సూచించారు. అలాగే అధ్యాపకులు మరింత పరిశోధనలు చేయాలని సూచించారు. అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా కళాశాల అభివృద్ధికి కృషి చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రమేష్, అధ్యాపకులు కలిసి అకడమిక్ ఆడిట్ అడ్వైజర్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ , డా. ఎస్. ఓదెలు కుమార్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డా. కే. రాజేంద్రం, డా. కె. గణేష్, డా. శ్యామల, డా. కె. మాధవి, ఉమాకిరణ్, రాజ కుమార్, డా. ఎంబాడి రవి, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎల్. రవీందర్, డా. పి. సుష్మ, డా. పి. రవిప్రకాశ్, డా.శ్రీనివాస్, ఎన్. మమత, రమేష్, సాయికుమార్, అనూష, అరుణ్ రాజ్, శివ కృష్ణ, డా.పి. స్వప్న, దీనా, టి ఎస్ కే సి మెంటార్ ఆర్. శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతి, రఘు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌డ్యాం ఘటనపై ఎమ్మెల్యేను విచారణ చేయాలి

**ఇసుక రవాణా కు అనుమతులు ఇచ్చింది గత ప్రభుత్వమే**

**అక్రమ రవాణాను అడ్డుకున్న బల్మూరి వెంకట్ పై కేసులు పెట్టారు**

**కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక నిందలు వేస్తున్నారు**

**కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి సలీం**



**జమ్మికుంట, నవంబర్ 29 (నినాదం) :**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అతిథి పాత్ర పోషిస్తూ నియోజకవర్గం లో తిరుగుతున్నాడని ప్రజాపాలన గాలికి వదిలేసి కల్వకుంట్ల కుటుంబానికి సేవలు చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత ఎండి సలీం అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నాణ్యత లోపంతోనే చెక్ డాం కూలిందని ప్రజలు చర్చించుకుంటుంటే కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రం దానిని బాంబులతో ధ్వంసం చేశారంటూ ఆరోపణలు చేస్తున్నారని కచ్చితంగా బాంబులు ఎవరు పెట్టారో కౌశిక్ రెడ్డికి తెలుసు అని ఆయనను విచారిస్తే నిజానిజాలు బయటికి వస్తాయని సలీం తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని విచారిస్తే మరిన్ని నిజాలు బయటికి వస్తాయని సలీం మండిపడ్డారు. ప్రస్తుత ఎమ్మెల్యే గతంలో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ గా ఉన్నప్పుడు మానేరు నుండి లక్షలాది ట్రిప్పుల ఇసుకను రాత్రి పగలు తేడా లేకుండా రవాణా చేస్తే అప్పటి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రోడ్లపై లారీలను ఆపి ధర్నా చేసిన సందర్భాలు ఉన్నాయని ఇసుకను అడ్డు కుంటున్నాడని బల్మూరి వెంకట్ పై అక్రమ కేసులు బనాయించింది కౌశిక్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. దొంగే దొంగ అన్న చందంగా ఎమ్మెల్యే ప్రవర్తన ఉందని నాసిరకం నిర్మాణంతో గతంలో ఎనిమిది చెక్ డ్యాము లు కూలి పోయాయని అవి కూడా బాంబులు పెట్టి లేపారా ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం కోసమే కౌశిక్ రెడ్డి అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ గెలుపు కష్టంగా మారిందని ప్రజల దృష్టి దారిమల్లిస్తే ప్రయోజనం ఉంటుందని ఇలాంటి చౌకబారు ప్రకటనలు చేస్తున్నాడని సలీం పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు చైతన్యవంతులని గతంలో చేసిన పొరపాటు మళ్ళీ చేయాలని కచ్చితంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఏదైతే రిజల్ట్ వచ్చిందో అదే రిజల్ట్ రేపు రాష్ట్రవ్యాప్తంగా వస్తుందని అందులో హుజురాబాద్ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన తెలిపారు. ఇంకొకసారి ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.



# అచీవర్స్ హైస్కూల్లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**కరీంనగర్, నవంబర్ 29(నినాదం) :** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137 ఏ, అచీవర్స్ స్కూల్ వాసుదేవ హాస్పిటల్, సిద్ధి ఐ కేర్ సంయుక్తంగా స్థానిక అచీవర్ స్కూల్ నందు ఉచిత మెగా కంటి వైద్య శిబిరము ప్రారంభించబడింది. ఈ సందర్భంగా, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో విద్యార్థులలో కంటిలోపము సర్వసాధారణము అయిందని విటమిన్ ఏ, పోషకాహారం లోపించడం వల్ల కంటి చూపు తగ్గిపోతుందని తెలిపారు. అందువల్ల విద్యార్థులందరూ తప్పనిసరిగా తాజా ఆకుకూరలు, మంచి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు.పూర్వపు రోజుల్లో విద్యార్థులు టీవీ దగ్గరగా కూర్చుని చూస్తుంటే అతనికి కంటి చూపు లోపం ఉందని గుర్తించేవారని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు తప్పనిసరిగా గమనించవలసిన ముఖ్య విషయం ఏమంటే విద్యార్థులు బ్లాక్ బోర్డ్ పైన రాసిన సమాచారాన్ని విద్యార్థులు బోర్డుపై చూసి రాస్తున్నాడా లేదా పక్క విద్యార్థి పుస్తకం చూసి రాస్తున్నాడా అనేది గమనించాలని ఒకవేళ పక్క విద్యార్థి పుస్తకంలో చూసి నోట్స్ రాస్తున్నాడు అంటే అతనికి దృష్టిలోపం వచ్చిందని నిర్ధారించి ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు తెలపాలని కోరారు. దీనికి ముఖ్య కారణం మొబైల్ ఫోన్ల వాడకం ఎంత ఎక్కువగా ఉంటే అంత త్వరగా విద్యార్థి కంటి లోపానికి గురి అవుతున్నాడని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరము. ఆదివారం రోజున కొనసాగుతుందని అచీవర్స్ పాఠశాలలోని సుమారు 1000 మంది విద్యార్థులకు ఈ ఉచిత పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. విద్యార్థులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, జిల్లా గవర్నర్, అచీవర్స్ స్కూల్ ప్రిన్సిపల్ చెరిమల వెంకటేశ్వర్లు, డాక్టర్ వై. జ్యోతి ఆప్తాల్మాలజిస్ట్ సిద్ధి ఐ కేర్, అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కరీంనగర్ జిల్లా లీడర్స్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, కొంజర్ల మహేష్, పులాల శ్యామ్, విద్యాసాగర్ రెడ్డి, సుధాకర్, పండుగ నాగరాజు, అడ్వకేట్ సుద్ధపల్లి ప్రసాద్, నాజియా, రేణుక, అలయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థిగా జగదీశ్వరాచారి

**హుస్నాబాద్, నవంబర్ 29 (నినాదం) :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం జనగామ గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థిగా జగదీశ్వరాచారి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజెపి గ్రామ కార్యకర్తలు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు జనగామ గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో సర్పంచ్ అభ్యర్థిగా జగదీశ్వరా చారిని ప్రకటించటం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగబోయే సర్పంచ్ ఎన్నికల్లో జనగామ గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థిగా జగదీశ్వరా చారి గెలుపుకోసం అందరూ ఐకమత్యంగా కృషి చేయాలని, గత 10 సంవత్సరాలుగా పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదు, 2 సంవత్సరాల నుండి పాలిస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదని, కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి మాత్రమే గ్రామ పంచాయతి అభివృద్ధి కొరకు నిధులు వస్తున్నాయని, అందువల్ల కేంద్రం లో అధికారం లో ఉన్న బిజెపి అభ్యర్థిగా జగదీశ్వరచారిని గెలిపిస్తే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ సహకారంతో మరిన్ని ఎక్కువ నిధులు తీసుకొనివచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ఆదరించి జగదీష్వరచారి కి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామన్నారు.



# నామినేషన్ల స్క్రూటినీ ఏర్పాట్లకు సిద్ధం చేసుకోండి

## డిసెంబర్ 1న అన్ని మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

## పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి






**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు నిర్లక్ష్యానికి తావు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహసిల్దారులు, ఎంపీడీవోలతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. మొదటి విడతలో ఎన్నికలు జరగనున్న ఐదు మండలాలకు సంబంధించి నామినేషన్ల పరిశీలనకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.డిసెంబర్ ఒకటో తేదీన అన్ని మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు ఓటింగ్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన స్థలం, కంప్యూటర్లు, మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా డిసెంబర్ 4న ఒ.పి.ఒ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కు అవసరమైన ఫారం 14, ఫారం 17 శిక్షణ రోజు ఇచ్చే విధంగా చూడాలని సూచించారు.మొదటి విడతలో జరిగే ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ డిసెంబర్ 8న, రెండవ విడత వారికి డిసెంబర్ 12, మూడవ విడతకు డిసెంబర్ 14వ తేదీన సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని, అందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పోల్ అయ్యాక వాటిని స్ట్రాంగ్ రూమ్ లో భద్రం చేసి పోలీస్ కాపలా ఉండే విధంగా చేసుకోవాలని సూచించారు. పోలింగ్ ముందురోజు బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్ పోలింగ్ స్టేషన్లకు పంపించే విధంగా మండల కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు మండల స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ ఉపసంహరణ చేసుకునే అభ్యర్థుల నుంచి అనెక్సర్ -1 లో సంతకం తీసుకోవాలని, ఒకవేళ ఒక్కరే అభ్యర్థి పోటీలో మిగిలితే అభ్యర్థి నుండి అనెక్సర్ - 2 తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటరుకు సకాలంలో ఓటర్ స్లిప్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, డబుల్ ఓటర్లు, చనిపోయిన ఓటర్ల జాబితా సిద్ధం చేసి ప్రిసైడింగ్ అధికారికి ముందుగానే అందించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డిపిఓ తరుణ్ చక్రవర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి రఘుపతి రెడ్డి, డిఆర్డిఓ పిడి ఉమాదేవి, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓ లు తదితరులు పాల్గొన్నారు

# ఎస్.పీకే సాగర్‌కు టీడీపీతో ఎలాంటి సంబంధం లేదు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఎస్.పీ. కే. సాగర్ అనే వ్యక్తికి తెలుగుదేశం పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు, మంథని నియోజకవర్గ ఇంచార్జ్ అందె బాస్కరాచారి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ మొక్కిరాల జనార్దన్ రావు తెలిపారు. కే సాగర్ అనే వ్యక్తికి తెలుగుదేశం పార్టీలో ఏ పదవి కూడా లేదని ఇటీవల కొన్ని రోజులుగా తనను రాష్ట్ర నాయకుడుగా పేర్కొంటూ, పత్రికా ప్రకటనలు ఇస్తూ, తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్టు ప్రచారం చేయడం పూర్తిగా అసత్యమన్నారు. ఇప్పటికే అనేక సందర్భాల్లో ఆయనను హెచ్చరించినప్పటికీ, తప్పుడు ప్రచారాన్ని కొనసాగించడం విచారకరమని, ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు బహిరంగంగా సపోర్ట్ చేసిన వ్యక్తి. తర్వాత ఆ పార్టీని విడిచి, ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉన్నానని చెప్పుకోవడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు వారు వివరించారు. ఆయన చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీలను ప్రకటించలేదన్నారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏ పేర్లను అధికారికంగా ప్రకటించలేదని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని వారు కోరారు.

# గడ్డివానిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం




**భూపాలపల్లి, నవంబర్ 29, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా జంగేడు పరిధిలోని గడ్డిగానిపల్లి గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. భూపాలపల్లి తహశీల్దార్ అదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి పలు అంశాలపై మండల గిర్దవారు రామస్వామి అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు, చట్టం ప్రకారం సమాన రక్షణ మానవ గౌరవం కల్పించడం, తద్వారా సమాజంలో సహనం, సమానత్వం సామరస్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పౌరహక్కుల దినోత్సవం జరుపుకోవడం ద్వారా పౌరుల హక్కుల గురించి అవగాహన, వివక్షను అంతం చేయడంతో పాటు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం వంటి అంశాలపై వివరించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ పున్నంచందర్ , జీపీఓ బండి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది వరుణ్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించండి

### అన్ని పార్టీలు భేషరతుగా మద్దతు ప్రకటించాలి

### డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం):** పంచాయతీ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ కోరారు.శనివారం ఏదుల సర్పంచ్ అభ్యర్థి పరుశురాం యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎర్రగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు.అనంతరం రాచాల మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు ఎప్పటికీ పాలితులుగానే ఉండాల్సి రావడం విడ్డూరంగా ఉందన్నారు.ఓ అవకాశం బీసీలకు లభించిందని, ఇప్పుడిప్పుడే సమాజంలో బీసీ వాదం పెరుగుతున్న నేపథ్యంలో పార్టీలకతీతంగా నిస్వార్థంగా ప్రజల సమస్యలను పరిష్కరించగల బీసీ అభ్యర్థులను గెలిపించి పంచాయతీల్లో బీసీల ప్రాధాన్యతను పెంచుకుందామని కోరారు.కాంగ్రెస్ పార్టీ కూడా బీసీలకు 42 శాతం ఇస్తామని ప్రకటించిందని, దానికి అనుగుణంగా బీసీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాలని, మిగతా పార్టీలు కూడా బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యతను చాటి భవిష్యత్తు బిసి రాజ్యానికి బాటలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మశన్న, బీసీ పొలిటికల్ జెఏసి మండల అధ్యక్షుడు హనుమంతు, నాయకులు వివి గౌడ్, దేవర శివ, మహేందర్ నాయుడు, ధర్మేంద్ర సాగర్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ఆర్ఓల పాత్ర కీలకం

### కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాలపల్లి నవంబర్ 29, (నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముఖ్య సూచనలు అందించారు. ఎన్నికల నిర్వహణలో లాజిస్టిక్స్, మాన్‌పవర్ వినియోగం, నామినేషన్ స్వీకరణ నుండి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే దశ నుండి గెలుపొందిన అభ్యర్థుల జాబితా ప్రకటన వరకు నిర్వర్తించే ప్రతి పని అత్యంత బాధ్యతాయుతమైందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగించేందుకు స్టేజ్-2 అధికారులు పర్యవేక్షణ, సమన్వయం, భద్రత, పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రతి పంచాయతీకి అవసరమైన స్టేజ్-2 సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. తదుపరి మాస్టర్ ట్రైనర్లు కూసనపు కిరణ్‌కుమార్, రాజేంద్రప్రసాద్ స్టేజ్-2 అధికారుల విధులు, బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఎంపీడీవోలు, స్టేజ్-2 అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జితో ఎస్పీ భేటీ...



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్జి సిహెచ్ రమేష్ బాబుతో జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ బేటీ అయ్యారు. శనివారం జిల్లా జడ్జికి ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా చట్టం-శాసన వ్యవస్థ సమన్వయం, శాంతి భద్రతల నిర్వహణ, కేసుల వేగవంతమైన పరిశీలన వంటి అంశాలపై పరస్పర చర్చలు జరిపారు. జిల్లాలో న్యాయ వ్యవస్థ పోలీసు వ్యవస్థ మధ్య మరింత సమన్వయం పెంపొందించేందుకు చేపడుతున్న చర్యలపై వివరాలు అందించారు. జిల్లాలో శాంతి భద్రతల స్థితిగతులు, నేరాల నియంత్రణ, పౌరులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. పోలీసు-న్యాయ వ్యవస్థల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఇరువురు అభిప్రాయపడ్డారు.

# పంచాయితీ ఎన్నికలలో గులాబీదే విజయం

### గులాబీ శ్రేణులు ఐక్యమత్యంతో ముందుకు నడవాలి

### కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు నవంబర్ 29 (నినాదం):** పంచాయతీ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని మునుగోడు నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. కార్యకర్తలు ఐకమత్యంగా ఉండాలని, మరింత చురుకుదనంతో పని చేయాలని పిలుపునిచ్చారు. మునుగోడు మండల కేంద్రంలోని కార్యకర్త సమావేశంలో, ఆయన మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం, ప్రజా సమస్యల పై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని తెలిపారు. బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేయాలని సూచించారు. అలవి గాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ ద్రోహంపై ప్రతి గ్రామంలో బాకీ కార్డులను ప్రదర్శించాలని అన్నారు. సంపద దోచుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందని ఈ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ పార్టీ నాయకుల వలసలు

### నిరంజన్ రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

### సాదరంగా ఆహ్వానం..అండగా ఉంటానని భరోసా



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం):** పెద్దమందడి మండల కేంద్రంలో మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నుండి స్వాతి, హరి కుమార్ రెడ్డి, మాదిరెడ్డి లతోపాటు 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వాతి కి సర్పంచ్ అభ్యర్థిగా మద్దతు తెలిపారు. అదేవిధంగా అంకాయపల్లి తాండా నుండి మొత్యా నాయక్, చంద్రు, బుచన్న, నాగరాజుతో పాటు 100మంది కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మోత్యా నాయక్ కు సర్పంచ్ అభ్యర్థిగా మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ప్రజలు కెసిఆర్ ను ఓడించి తప్పు చేశామని, అభివృద్ధి అంటే కెసిఆర్ అని నమ్మి పార్టీలోకి వస్తున్న అందరిని సముచిత స్థానం కల్పించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రచార ఖర్చులను నమోదు చేయాలి

### జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రవి



**భూపాలపల్లి నవంబర్ 29, (నినాదం):** అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో ఖర్చులను ఖచ్చితంగా ఎన్నికల నియమావళి ప్రకారం నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పర్యవేక్షకులు రవి సూచించారు. శనివారం కొత్తపల్లిగోరి మండలంలో ఆయన పర్యటించారు. ఎన్నికల వ్యయ నియంత్రణ చర్యలను పరిశీలిస్తూ మండలంలో పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ఎన్నికల ఖర్చు పర్యవేక్షణ బృందాల పనితీరును ఆయన పరిశీలించి, వారి విధులను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రచార సామగ్రి, వాహన వినియోగం, సమావేశాలు, మైక్ లాంటి అంశాల్లో ఖర్చుల పర్యవేక్షణను కచ్చితంగా చేయాలని ఆయన ఆదేశించారు.ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వ్యయ పర్యవేక్షణ బృంద సభ్యులు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

### ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదేశి రామారావు

### టీపీయూఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా నవీన్, వేణుగోపాలరావు ఏకగ్రీవ ఎన్నిక



**కోదాడ( నినాదం):** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదేశి రామారావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నడిగూడెం మండల కేంద్రం లో జరిగిన టిపియుయస్ మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు పీఆర్ సీ కమిటీ గడువు ముగిసి రెండు సంవత్సరాలు పూర్తి అయినందున పెరుగుతున్న ధరల కు అనుగుణంగా ఫిట్మెంట్ ను ప్రకటించి నూతన పీ ఆర్ సీని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో నడిగూడెం జడ్ పీ హెచ్ యస్ లో విధులను నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు జుట్టుకొండ నవీన్ మండల అధ్యక్షులుగా సిరిపురం జడ్ పీ హెచ్ యస్లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కొండపల్లి వేణు గోపాల్ రావు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సుందరి శ్రీనివాసరావు సుధాకర్, ఫణి కుమార్, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్, శ్రీధర్, నరేష్, నవీన్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# అక్రమంగా దత్తత తీసుకుంటే అపహరించడం అవుతుంది

### జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం) :** అక్రమంగా దత్తత తీసుకోవడం అంటే పిల్లల్ని అపహరించడమే అవుతుందని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు, బాలల సంక్షేమ సమితి సభ్యులు వనజ, వైద్యాధికారి కిరణ్మయి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దత్తత మాసం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేందర్ అడాప్షన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దత్తత ప్రక్రియ గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా దత్తత తీసుకోవడం వల్ల మూడు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండు కలిపి విధిస్తారని వారు చెప్పారు. పిల్లలు లేని తల్లిదండ్రులు కేంద్రీయ దత్తత వనరుల కేంద్రం ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా మాత్రమే చట్టబద్ధ దత్తత తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ, నర్సింగ్ ఆఫీసర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఓల మండల అసోసియేషన్ అధ్యక్షుడిగా సురేష్



**మహాదేవపూర్ నవంబర్ 29, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల జిపిఓల అసోసియేషన్ అధ్యక్షుడిగా గద్దల సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిపిఓల జిల్లా అధ్యక్షుడు బందెల జితేందర్ ఆదేశాల మేరకు ట్రెజరర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల అసోసియేషన్ బాడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. జనరల్ సెక్రటరీగా పూతల శ్యామ్, ఉపాధ్యక్షుడిగా దాసరి రాజశేఖర్, ట్రెజరర్ గా శ్రీనూకల నాగరాజులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ కల్చరల్ సెక్రటరీ రఘుపతి, ఈ సి మెంబర్ శ్రీనివాస్ తో పాటు పలువురు జిపిఓలు పాల్గొన్నారు.

# విత్తన ముసాయిదా చట్టం అభిప్రాయ సేకరణపై సమావేశం



**మహబూబాబాద్ నవంబర్ 29( నినాదం):** వ్యవసాయ శాఖ అధ్వర్యంలో విత్తన ముసాయిదా చట్టం.2025 పై అవగాహన కల్పించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన విత్తన డీలర్లు ఫార్మర్ ప్రొడ్యూసర్, ఆర్గనైజేషన్ సభ్యులు మరియు వ్యవసాయ శాఖ అధికారులతో చర్చ గోష్టి నిర్వహించారు. ఇందులో భాగంగా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ మాట్లాడుతూ సీడ్ యాక్ట్ 1966 మరియు సీడ్స్ కంట్రోల్ ఆర్డర్ 1983 ను భర్తీ చేయడానికి డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు 2025 ప్రతిపాదించబడిందని నాణ్యమైన విత్తనాలు నాటే పదార్థాల ఉత్పత్తి విక్రయం సరఫరాను నియంత్రించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడిందని, రైతులకు నాణ్యమైన ప్రమాణాలు గల విత్తనాలు అందేలా చూడడం నకిలీ నాసిరకం విత్తనాల విక్రయాన్ని అరికట్టే చర్యలు తీసుకునేలా చేస్తుందని విత్తనాల దిగుమతులను సడలిస్తూ రైతుల హక్కులను రక్షించడానికి కూడా ఈ బిల్లు ఉద్దేశించబడిందని నిర్వాహణ పరంగా సులభ వ్యాపార వాతావరణం, నేరాలకు పాల్పడినట్లయితే కఠినమైన శిక్షలు అమలు చేయబడతాయని తెలిపారు. ఈ బిల్లుపై అభిప్రాయాలు సూచనలు స్వీకరించడానికి వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెబ్సైట్లో ముసాయిదా ఉంచబడిందని అన్నారు. డ్రాఫ్ట్ సి బిల్లు 2025 యొక్క ప్రధాన మార్పులు విత్తన రకాల నమోదు రైతుల సాంప్రదాయ రకాలు మరియు ఎగుమతి కోసం మాత్రమే ఉన్న రకాలను మినహాయించి అన్ని వాణిజ్య విత్తనాలకు నమోదు తప్పనిసరని 1966 చట్టంలో నోటిఫైడ్ చేసిన రకాలు ఆటోమేటిక్ గా నమోదు చేయబడతాయని వ్యాపార సంస్థల నమోదు విత్తన ఉత్పత్తిదారులు మాత్రమే కాదు ప్రొడ్యూసర్స్, డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్, నర్సరీస్ లు కూడా తప్పనిసరిగా నమోదు కావాలని విత్తనాలు సరఫరా ప్యాకెట్ మీద వాటి యొక్క పూర్తి వివరాలను పొందుపరచాలని క్యూఆర్ కోడ్ ఉండాలని నాణ్యత ప్రమాణాలు సర్టిఫికేషన్ ఉండాలని దిగుమతులకు అనుమతించిన నియంత్రణ వ్యవస్థకు లోబడి ఉంటుందని నేరాలకు పాల్పడిన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లకు 30 లక్షల వరకు పెనాల్టీ మరియు మూడు సంవత్సరాల శిక్షాకాలం వరకు జైలు శిక్ష ఉంటుందని రైతులు తమ పొలంలో పండించిన విత్తనాలు ఉంచుకోవడం, నాటుకోవడం అమ్ముకోవడం లాంటి హక్కులుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల కెవికే సైంటిస్ట్ దిలీప్, మరిపెడ ఏ.డి.ఏ విజయ్ చంద్ర, మహబూబాబాద్ ఏ డి.ఏ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అయ్యప్ప సన్నిధిలో కొనసాగుతున్న అన్నదానం



**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు పేరుపేరునా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా 54 వ రోజు బుధవారం 150 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా అనంతగిరి గ్రామానికి చెందిన పాలిక శ్రీనివాస్ - జానకమ్మ దంపతులు వ్యవహరించారు. ఈకార్యక్రమం లో కొండపల్లి వాసు గురుస్వామి, పందిరి వీరయ్య,కొండపల్లి కిషన్ రావు,సంగబోయిన అంతయ్య, పాలిక నరసింహారావు కొమెర వెంకన్న,గాదం శ్రీను,పోలిశెట్టి నరసింహారావు,గాదం చిన లింగయ్య, మొగరపు వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

# భీమన్న గుట్ట సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**గనిర్మల్ ప్రతినిధి, నవంబర్ 29.(నినాదం):** పట్టణంలోని భీమన్న గుట్ట భూముల సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు. శనివారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో నిర్మల్ ముదిరాజ్ సంఘ బృందం సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విషయమై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను రాగానే, ఆ ఆదేశాలను అనుసరించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎవరు ఈ విషయంపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. చేపట్టిన ఆందోళనలు విరమించాలని కోరారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటకారి సాయన్న, జిల్లా అధ్యక్షులు గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి, యువజన సంఘ అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి చరణ్, ఉపాధ్యక్షులు అర్జున్ రాజ్, శేఖర్, నలిమెల రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం ఆందోళనకారులతో దీక్ష విరమింపజేసిన ఆర్డీఓ. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు, భీమన్న గుట్ట సమస్య పరిష్కారం కొరకు గత ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్న వారితో ఆర్డీవో రత్నకళ్యాణి, నిమ్మ రసాన్ని అందజేసి దీక్షను విరమింప చేశారు. తమ ఆందోళనలను అర్థం చేసుకొని, సమస్య పరిష్కారం కొరకు చొరవ తీసుకున్నందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు, దీక్ష విరమింప చేసిన ఆర్డీవో కు దీక్ష చేపట్టినవారు కృతజ్ఞతలు తెలియజేశారు. దీక్ష విరమింపచేసిన వారిలో ఆర్డీఓ వెంట తహసిల్దార్ రాజు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 29(నినాదం) :** ప్రీ ప్రైమరీ పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి 29వ తేదీ వరకు 41 మంది ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు శిక్షణ అందించామన్నారు. జిల్లాలో 41 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, పాఠశాలలకు వచ్చే విద్యార్థులను అంగన్వాడి కేంద్రాల కంటే మెరుగ్గా విద్య అందుతుందనే నమ్మకాన్ని కలిగించాలన్నారు. ముఖ్యంగా 3 నుండి 6 సంవత్సరాల వరకు పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ అధికంగా ఉంటుందని, చిన్న పిల్లలకు చక్కని ప్రేమ ఆప్యాయతలతో బోధించాలని, వారి అభిరుచిని తెలుసుకోవాలన్నారు. వారితో పెయింటింగ్ వేయించాలని, పిల్లలకు సిలబస్ లోని అంశాలతో పాటు మంచి విలువలు నేర్పించాలన్నారు.
ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),**
**జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం) :** ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, త్రాగునీటి సౌకర్యం, ఇతర సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల మధ్యాహ్న భోజనం సిబ్బందిని, పారిశుద్ధ్య సిబ్బందిని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థుల క్రీడా అవసరాల కొరకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, నీటి అవసరాలకు పాఠశాల చేతిపంపు మరమ్మత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 28వ తేదీన విధులు నిర్వహించిన ఉపాధ్యాయుల నుండి విధి నిర్వహణలో అలసత్వానికి, సంఘటనకు కారణాలపై వివరణ తీసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. నారాయణ సింగ్ ను సస్పెండ్ చేస్తూ, అతనిపై వచ్చిన ఆరోపణలపై కౌటాల మండల విద్యాధికారిని వివరణ కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పాఠశాల తీరును నిర్ధారించుకోవాలని మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రమోద్ కుమార్, ఎంపీడీవో ప్రసాద్, ఎంఈఓ హనుమంతు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**గోదావరిఖని నవంబరు 29 ( నినాదం):** డిసెంబర్ 31 లోపే ఆసుపత్రి రిన్నోవేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం గోదావరిఖని (రామగుండం) ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో చేపట్టిన రినోవేషన్ పనులు డిసెంబర్ 31 నాటికి పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న క్రిటికల్ కేర్ భవనంలో అవసరమైన పరికరాలను త్వరగా తెప్పించుకొని సేవలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ , బ్లడ్ బ్యాంక్, సదరం బ్లాకు ను పరిశీలించారు. ఆసుపత్రి పాత భవనం వెనక సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. అనంతరం రామగుండం మండలం మల్యాలపల్లి లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. ఈ పర్యటన లో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెం డెంట్ డా. అరుణ, ఆర్.ఎం.ఓ డాక్టర్ కృపా బాయ్, ఇంచార్జ్ ఆర్.ఎం.ఓ. డాక్టర్ రాజు, టి.ఎస్.ఎం.ఐ.డి.సి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ ఓ చారిత్రత్మాక దినం

**తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ నేత కేసీఆర్ చేసిన దీక్ష చారిత్రకం**
**గర్రెపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడు జూపల్లి సందీప్ రావు**




**సుల్తానాబాద్, నవంబర్29 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ చేపట్టి న దీక్ష ది వాస్ ఓ చారిత్రక రోజని గర్రెపల్లి సింగిల్ విం డో చై ర్మన్ జూపల్లి సందీప్ రావు అన్నారు. శని వారం దీ క్ష దివాస్ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆ ర్ చిత్ర పటానికి పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణ పతి,మాజీ కౌన్సిలర్ కూకట్ల గోపి తో కలిసి పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుం డా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగా ణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమర ణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజుని అన్నారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీ లకమైన ఘట్టంగా దీక్ష దివస్ నిలుస్తుందన్నారు. ప్రత్యేక తెలంగాణ కళ కలగానే మిగిలిపోతుందే మో అన్న సమయంలో, అమరవీరుల నెత్తురుతో వారి త్యాగాలతో తెలంగాణ నేల తడిసి ముద్దవు తున్న సమయంలో ఎత్తిన జెండా విడవకుండా, ప దవులను గడ్డి పోచాల్లా విసురుతూ తెలంగాణ ప్ర జల్లో స్వరాష్ట్ర నినాదం ఇంకా బలంగానే ఉందని అనేకసార్లు నిరూపించి త్యాగాలకు త్రోవ్వచూపిన తీరు చరిత్ర పుటల్లో పదిలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్యువ నాయకులు సతీ ష్,బండి సంపత్ గౌడ్, విజయ్,అరెపల్లి సర్వేశ్, వి జయ్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షతో తెలంగాణకు దిక్సూచీ చూపిన కేసీఆర్

**కేసీఆర్ ఆమరణ దీక్షతో ఢిల్లీని వణికించిన రోజు**
**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని నవంబరు 29 ( నినాదం):** తెలంగాణ కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షే ఉద్యమానికి మలుపు తిప్పిందని, అదే దీక్షా దివస్ గా చరిత్రలో నిలిచిపోయిందని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన ఆయన, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ..ప్రత్యేక రాష్ట్రం రావాలంటే కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అంటూ ప్రాణాలన్ని పణంగా పెట్టి దీక్ష చేసిన రోజు ఇదే. ఆ పోరాట స్ఫూర్తి మరువలేనిది. సకల జనుల సమ్మెతో ఢిల్లీని వణికించి తెలంగాణ సాధించారనీ అన్నారు. త్యాగాల పునాదులపైనే తెలంగాణ ఏర్పడిందని, ఉద్యమంలో చేసిన రాస్తారోకోలు, ధర్నాలు, పోరాటాలు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలా ఇబ్బందులు పెడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణీ, గాదం విజయ, జనగామ కవిత, సరోజినీ, బాదె అంజలి, బుర్రి వెంకటేష్, దొమ్మేటి వాసు, జక్కుల తిరుపతి, కోడి రామకృష్ణ, కిరణ్ జీ, చింటూ, యాసర్ల తిమోతి, ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనరులపై కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసరచన

**ఇసుకమాఫియాకు అండగా ప్రజాప్రతినిధులు**
**గుంపుల చెక్ డ్యాంపై న్యాయవిచారణ చేపట్టాలి**
**ఎండుతున్న పంటలు**
**రైతులకు భరోసానిచ్చేదెవరు**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు సురేష్ రెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 29 (నినాదం):** ప్రకృతి వనరులను దోచుకోవడంలో గత బి.ఆర్.ఎస్ పార్టీ అవలంభించిన విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని, బి.జె.పి రాష్ట్ర కార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ,బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాములో మానేరువాగులో జరుగుతున్న అక్రమ ఇసుక దందాకు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయస్థానంలో పోరాటం చేశామని, తమవాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం సంబంధిత అధికారులకు రూ.50 కోట్ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని తెలిపారు.ప్రస్తుతం కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉందన్నవారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇసుకదోపిడి పెరిగిందని విమర్శించారు.ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని,మానేరు పేరుచెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు.

**ఎవ్వరినీ వదిలిపెట్టం అని హెచ్చరించారు.**

గుంపుల వద్ద చెక్ డ్యాం పేల్చివేసిన వారినెవ్వరినీ వదిలిపెట్టబోమని, న్యాయస్థానంలో దోషులుగా నిలబెడతామని పేర్కొన్నారు.చెక్ డ్యాం పేల్చివేతపై న్యాయవిచారణ జరిపించడానికి ఎమ్మెల్యే విజయరమణారావు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. జిలెటిన్ స్టిక్స్ వినియోగించి పేల్చారని ఇరిగేషన్ అధికారులు లేదు నాణ్యతాలోపమని ప్రస్తుత ఎమ్మెల్యే, లేదు లేదు కాంగ్రెస్ నేతలే కూల్చారని బి.ఆర్.ఎస్ నేతలు ఒకరిపై ఒకరు ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.చెక్ డ్యామును పేల్చినట్టు ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రైతుల కంట కన్నీరు తూడిచేదెవరు.**

చెక్ డ్యాము పేల్చివేయడం వల్ల వాగులో చుక్కనీరు లేకుండా పోయిందని,పంటలకు కావాల్సిన నీరులేక రైతులు కన్నీరు మున్నీరవుతున్నారన్న వారు రైతులకు నీరెక్కడి నుండి తెస్తారని నిలదీశారు. రైతుల కంట కన్నీరు తూడిచేదెవరన్నారు.రూ.వందల కోట్లు పెట్టి నిర్మిస్తున్న చెక్ డ్యాములపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల తీవ్ర అసహనం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్ డ్యామును పేల్చిన వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎన్టీపీసీ, రామగుండం,అంతర్గం స్టేషన్‌లను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ






**గోదావరిఖని,నవంబరు29(నినాదం):** రామగుం డం కమీషనరేట్ పెద్దపల్లి డీ.సీ.పీ బి. రామ్ రెడ్డి శనివారం ఎన్టీపీసీ రామగుండం, అంతర్గం పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం.రమేష్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు పుష్పగుచ్ఛాలు అందజేసి డీసీపీకి స్వాగతం పలికారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఎక్కువగా నమోదవుతున్న ఫిర్యాదుల స్వభావం, నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, రౌడీషీట్లు, అనుమానితుల వివరాలపై అధికారుల నుంచి నివేదికలు తీసుకున్నారు. సిబ్బంది విధుల నిర్వహణ, ప్రజలతో వ్యవహార శైలి, ఫిర్యాదులపై స్పందన వంటి అంశాలను కూడా డీసీపీ సమీక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలని, నిజాయితీతో విధులు నిర్వహించి పోలీసులపై ప్రజల నమ్మకం పెరిగేలా పనిచేయాలని సూచించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.

### నిమ్స్ ఆస్పత్రిలో రవీందర్‌ను పరామర్శించిన
# మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్ష**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం):** మోకాలి చిప్ప శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్నమాజీ మంత్రి అలోల్ల ఇంద్రకరణ్ రెడ్డి నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి రవీందర్‌ను పరామర్శించారు. రవీందర్ ఆరోగ్య పరిస్థితి, శస్త్రచికిత్స వివరాల గురించి ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని, అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా రవీందర్ పాత్ర, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ అయనమాట్లాడుతూ రవీందర్ త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు.

### మహావాది సుధీర్‌ను సన్మానించిన
# లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్

**మంథని వాసికి విదేశీ గడ్డపై సత్కారం**



**మంథనిటౌన్, నవంబర్29 (నినాదం):** ప్రముఖ క్రికెట్ కామెంటేటర్, క్రీడా విశ్లేషకులు మహావాది సుధీర్ ని దుబాయ్ లోని బిట్స్ పిలానీ విశ్వ విద్యాలయంలో ప్రముఖ మాజీ క్రికెటర్ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ ఎంతోకాలంగా మహావాది సుధీర్, విజయ్ లతో కలిసి క్రికెట్ కామెట్రీ చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. క్రికెట్ వ్యాఖ్యానంలో సుధీర్, విజయ్ లు మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన కొనియారు. బిట్స్ పిలానీ దుబాయ్ స్పోర్ట్స్ ఈవెంట్స్ లో ముఖ్య అతిథి గా లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహావాది సుధీర్ కామెంటేటర్ గా ఆంకర్ గా వ్యవహ రించారు. మహావాది సుధీర్ ని లెజెండరీ క్రికెటర్ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ అభినందిస్తూ సన్మానం చేశారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఈవెంట్లో సుధీర్ మహావాది, విజయ్ లను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించడం విశేషం.

# ఎన్నికల మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**కాగజ్ నగర్ నవంబర్ 29, (నినాదం) :** సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలకు జరుగుతున్న2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కొమురం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని సిర్పూర్ (టి ) మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగుతున్న ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బంది సమన్వయం,ఎన్నికల సామాగ్రి పంపిణీ అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, విధులలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే ఉన్నత అధికారులను సంప్రదించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు పోలింగ్ రోజు అమలు చేయవలసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి, భద్రత చర్యలు రవాణా, కమ్యూనికేషన్, త్రాగునీరు, విద్యుత్ ఇతర ప్రాథమిక సదుపాయాల లభ్యతను ముందుగానే పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నియమాలకు లోబడి నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, విధులలో సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను అయ్యప్ప స్వామి చల్లంగా చూడాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు**
**నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**





**సుల్తానాబాద్, నవంబర్29 (నినాదం):** ప్రజలను అయ్యప్ప స్వామి చల్లంగా చూడాలని పె ద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కోరారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ కేం ద్రంలోని శాస్త్రి నగర్ అయ్యప్ప ఆలయంలో నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అయ్యప్ప ఆ లయ ట్రస్ట్ చైర్మన్ సాయిరి పద్మ-మహేందర్ తో క లిసి ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప స్వామి ని దర్శించుకొని ఆలయ ఆవరణలో మొక్కలు నా టారు. పదహారేళ్లుగా అయ్యప్ప దీక్షపరులకు అ న్నదానం నిర్వహించిన శిబిరంలో నూతన అయ్యప్ప ఆలయ దేవాలయాన్ని నిర్మించిన సాయిరి ప ద్మ మహేందర్ దంపతులను అభినందించారు. ఆ లయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారా లు పూర్తిస్థాయిలో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వేద పండితులు రమేష్ శర్మ, గురు స్వామి మిట్టపల్లి మురళీధర్, కాంగ్రెస్ నాయకులు ముస్త్యాల రవీందర్, జైపాల్ రెడ్డి, నగునూరి అ శోక్, కందుకూరి ప్రకాష్, కుమార్ కిషోర్,ఉస్తేం గణే ష్, లచ్చన్న,వేగోళం శంకర్, అమిరిశెట్టి తిరుపతి, వెంకటేష్,సాంబయ్య,ఈర్ల శేఖర్, తిరుపతిరావు, ఎల్లె రాజు, శెట్టి శీను తదితరులు పాల్గొన్నారు.

నినాదం
ఆదివారం ၊ తెలంగాణ
30 నవంబర్ 2025
www.ninadam.co.in

# ప్రజలందరికీ సమన్యాయం బీఆర్ఎస్‌తోనే..

**ఢిల్లీ పాలకుల మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్**

**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

**కొత్తగూడెంలో నాటి ఉద్యమ జ్ఞాపకాలు స్మరించేలా దీక్షా దివస్ సమావేశం**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్29(నినాదం) :** బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగాలంటే, అది తమ పార్టీ పాలనలోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.గాంధీజీ చూపిన అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపించి కఠోరమైన దీక్ష చేబూని ఢిల్లీ పాలకుల మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ జాతిపిత అని కొనియాడారు.దీక్షా దివస్ సందర్భంగా కొత్తగూడెం తెలంగాణ భవన్ లో శనివారం జరిగిన సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు,బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ తదితర ప్రముఖులు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెండేళ్ల నుంచి రాక్షస పాలన సాగుతున్నదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ఊక దంపుడు ఉపన్యాసాలిచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు 42శాతం రిజర్వేషన్లతో పాటు బీసీల సంక్షేమం, అభివృద్ధికి 56 వాగ్దానాలు చేసి, ఆచరణలో మాత్రం ఏ ఒక్కటి కూడా అమలు పర్చలేదని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.ఎన్నికల నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు 23శాతం కాకుండా అందులో సగం సర్పంచ్ స్థానాలను కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేందుకు గాను కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టి ఈరోజుకు 16 ఏళ్లు పూర్తయ్యింద న్నారు.ఇది మర్చిపోలేని, మరుపురాని చారిత్రాత్మకమైన రోజు అని, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టడమే కాక అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పేరు ప్రఖ్యాతలు సూర్యచంద్రులు ఉన్నంత వరకు నిలిచి ఉంటాయని ఎంపీ వద్దిరాజు వివరించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంత్రిగా కేటీఆర్ ఉన్న పదేళ్లలో హైదరాబాద్ ఐటీ, ఫార్మా రంగాలలో అగ్రగామిగా నిలిచిందని,ఈ వాస్తవాన్ని నిన్న ఒక సందర్భంలో బీజేపీ నాయకులు కూడా ప్రస్తావించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ 25వ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభకు 10 లక్షలకు పైగా జనం తరలివచ్చి పార్టీకి, మహానేత కేసీఆర్ బ్రహ్మరథం పట్టడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారని, సమావేశానికి ముందు తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.మహానేత కేసీఆర్ నాయకత్వాన జరిగిన తెలంగాణ మహోద్యమానికి సంబంధించిన ఛాయా చిత్రపదర్శనను ఏర్పాటు చేశారు.రాష్ట్రాన్ని సాధించి పెట్టి తెలంగాణ ప్రజల దాస్య శృంఖలాలు తెంచిన మహానేత, అభివృద్ధి ప్రధాత కేసీఆర్ నిలువెత్తు ఫోటోకు ఎంపీ రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యేలు పాలాభిషేకం చేశారు.తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషా లు మౌనం పాటించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలజల్లిన తర్వాత సమావేశం ప్రారంభమైంది.కార్యక్రమంలో నాయకులు రంగనాథ్,కనకేష్ పటేల్,రాజా గౌడ్,తొగరు రాజశేఖర్,కే.నవతన్,అనుదీప్,శాంతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.దీక్షాదివస్ సందర్భంగా తెలంగాణ భవన్,దాని పరిసరాలు గులాబీ మయంగా మారింది, జెండాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, తోరణాలతో నిండిపోయింది.ఈ సమావేశానికి పలువురు ఉద్యమకారులు, గులాబీ కండువాలు ధరించిన బీఆర్ఎస్ శ్రేణులు సుమారు 3వేల మంది హాజరయ్యారు, వీరంతా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్"," వర్థిల్లాలి వర్థిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.సమావేశం అనంతరం కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# డంపింగ్ యార్డు తరలింపు

**రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటుకుచర్యలు .. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం) :** ఏదైనా ఒక సమస్యను తాత్కాలికంగా పరిష్కరించి చేతులు దులుపుకునే ఈ రోజుల్లో ఏ సమస్యకైనా శాశ్వత పరిష్కారాన్ని కనుగొనే నాయకులుండటం చాలా అరుదు. నినాదం వేదికగా వచ్చిన వరుస కథనాల ఆధారంగా స్థానిక ప్రజా సమస్యలపై స్వయంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ధర్మపురి మండల కేంద్రంలోని గోదావరి ఒడ్డున గల కళాశాల మైదానంలో చెత్త చెదారం పడవేస్తున్నారన్న వార్త నినాదం లో ప్రచురితం అయ్యింది. ఒకచోట ఉన్న చెత్తను మాత్రమే తొలగించి చేతులు దులుపుకోకుండా డంపింగ్ సమస్య ధర్మపురి లో పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని గోదావరి తీరంలో ఉన్న డంపింగ్ యార్డు సమస్యను సైతం పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం ధర్మపురి వీధుల్లో మున్సిపల్ అధికారులు , స్థానిక నాయకులతో కలియ తిరుగుతూ సానిటేషన్ సమస్యను తెలుసుకున్నారు.కాలినడకన డంపింగ్ యార్డు తిరిగి దుర్వాసన వలన సమీప ప్రాంత ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించారు. డంపింగ్ యార్డు సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. హైదరాబాదు నుండి వచ్చిన రీసైక్లింగ్ నిపుణులతో డంపింగ్ యార్డు పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే ఏడాది గోదావరి నది పుష్కరాల నాటికి పవిత్ర పుణ్యక్షేత్రమైన ధర్మపురిని మరింత స్వచ్ఛంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డును అక్కడి నుంచి పూర్తిగా తరలించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆధునిక రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి వీలుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ముగిసిన వెంటనే శాఖాధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, అమలు చర్యలను ఖరారు చేస్తామని స్పష్టం చేశారు. "పుష్కరాల ఏర్పాట్లు హడావిడిగా కాకుండా, ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్రంగా పూర్తి చేస్తాం" అని మంత్రి తెలిపారు. సీవరేజి ప్లాంట్ ఏర్పాటు పనులు కూడా ప్రగతి దశలో ఉన్నాయన్నారు. డంపింగ్ యార్డు మార్పు, రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కోసం ఎంత నిధులు అవసరమైనా ప్రజా ప్రభుత్వం వెనుకాడదని , ప్రజల భద్రత– సౌకర్యాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డును పరిశీలించడం ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించడం – సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేయడం పట్ల ధర్మపురి ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దినేష్ పలువురు నాయకులు గ్రామ ప్రజలు,యువత పాల్గొన్నారు.

## నినాదంకు స్పందన







# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు.!

**రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రజాపాలన సందర్భంగా బహిరంగ సభ**

**అధికారులు నాయకులు సమన్వయంతో పనిచేసి సభ విజయవంతం చేయాలి**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్, నవంబర్ 29 నినాదం :**డిసెంబర్ 3న హుస్నాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా శనివారం సాయంత్రం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించారు అనంతరం స్థానిక నాయకులతో ఏర్పాట్లు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పట్టణంలో బహిరంగ సభ ఏర్పాటు చేసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకపై ప్రజలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు సభ విజయవంతానికి అధికారులు కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు పటిష్ట చర్యలు ఏర్పాటు చేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బొమ్మ శ్రీరామ చక్రవర్తి సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ చేయడం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని రోడ్లపై కాకుండా కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలి


**జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్29 (నినాదం) :** రైతులు ధాన్యాన్ని రోడ్లపై కాకుండా కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ సూచించారు. ఆత్మకూరు మండలంలోని జూరాల, దేవరపల్లి గ్రామాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు రోడ్లపై ధాన్యం నిల్వ ఉంచడం పట్ల కేంద్రం నిర్వాహకులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ధాన్యాన్ని రోడ్లపై కాకుండా కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలని సూచించారు. తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణమే ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం దేవరపల్లి పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం రవాణాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు వాహనాలను పంపించాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.చివరగా ఆత్మకూరు మండలంలోని శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్ (రైస్‌మిల్లు) ను సందర్శించి పీపీసీ కేంద్రాల నుండి వస్తున్న ధాన్యం దిగుమతి, రవాణా తీరును పరిశీలించారు.ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు

NINADAM CINEMA

## బాలకృష్ణ మాత్రమే ఆ పాత్ర చేయగలడు




'అఖండ 2' కథ చెప్పినప్పుడు తనకు గూస్‌బంప్స్ వచ్చాయని నటుడు మురళీ మోహన్ అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ నటించిన చిత్రం 'అఖండ 2'. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో బాలకృష్ణ కాకుండా మరొకరు చేయలేరు అనిపించిందన్నారు. బాలకృష్ణ మాత్రమే ఈ పాత్ర చేయగలడని నిరూపించారని అన్నారు. పాత్ర అంత పవర్‌ఫుల్‌గా ఉందన్నారు. బాలకృష్ణతో 'అఖండ 2' చేస్తే అందరికీ పరమేశ్వరుడే కనిపించాలన్న లక్ష్యంతో బరిలోకి దిగినట్లు దర్శకుడు బోయపాటి శ్రీను అన్నారు. ఆయన దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా ముస్తాబైన చిత్రం 'అఖండ 2' హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. ఆ భగవంతుడే తనతో ఈ చిత్రం చేయించుకున్నాడని బోయపాటి అన్నారు.

## ఓటిటి వేదికగా శివ విడుదల చేస్తాం : నాగ్




ఒకప్పటి కల్ట్ క్లాసిక్ 'శివ' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మరోసారి సందడి చేసిన క్రమంలో.. ఇప్పుడీ చిత్రాన్ని ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని నాగార్జున చెప్పారు. తాజాగా గోవా వేదికగా జరిగిన ఇఫి వేడుకలో ఆయన పాల్గొన్నారు. 'శివ' గురించి, ఏయన్నార్ చిత్రాల గురించి మాట్లాడారు. శివ' రీరిలీజ్ వెర్షన్ ఓటీటీలో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి . ఇప్పటికే పలు సంస్థలతో చర్చలు జరిపాం. ఎంతో కష్టపడి దీన్ని 4కే వెర్షన్‌లోకి మార్చాం. అందరూ చూసి ఎంజాయ్ చేయాలనే తపనతోనే ఓటీటీలో విడుదల చేయాలని అనుకుంటున్నాం. ఇప్పుడు గొప్ప టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. సినిమాలను 4కే లోకి ఎలా మార్చాలో అర్థమైంది. ఏఐ వచ్చిన తర్వాత ప్రతి పని సులభమైంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో మంచి సాంకేతికత అందుబాటులో ఉందని చెప్పారు. ఏయన్నార్ అలనాటి అనేక అపూర్వ సినిమాలను 4కే వెర్షన్‌లోకి మార్చాలంటే నెగెటివ్స్ లేవని చెప్పారు. అధునాతన సాంకేతిక హంగులతో ఏయన్నార్ పాత చిత్రాలను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ఉన్నా.. రైట్స్, నెగెటివ్స్ లేకపోవడంతో సాధ్యం కావట్లేదని నాగార్జున తెలిపారు. తన 100వ చిత్రం నుంచి కూడా త్వరలోనే అప్‌డేట్స్ వస్తాయని తెలిపారు. అలాగే అఖిల్ తదుపరి చిత్రం 'లెనిన్' పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

## అప్పులు తీర్చిన ఆపద్బాంధవుడు శ్రీవిష్ణు

**దర్శకుడు వేణు వుడుగుల ఎమోషన్**



తెలంగాణ నేపథ్యంలో వాస్తవిక అంశాలతో కూడిన సినిమాలు తీసే దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వారిలలో వేణు వుడుగుల ఒకరు. నీది నాది ఒకే కథ(2018), విరాట పర్వం ఇలా తీసింది రెండు చిత్రాలే అయిన మంచి దర్శకుడిగా స్థానాన్ని నిలుపుకున్నాడు. తాజాగా అతడి నిర్మాణంలో వచ్చిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం సూపర్‌హిట్‌ను అందుకుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వేణు ఉడుగుల మాట్లాడుతూ.. తన మొదటి సినిమా హీరో శ్రీవిష్ణు చేసిన సహాయాన్ని గుర్తు చేసుకుని ఇటీవల భావోద్వేగానికి లోనయ్యారు. శ్రీవిష్ణు కథానాయకుడిగా వేణు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'నీది నాది ఒకే కథ' (2018). ఈ సినిమా సమయంలో తన ఆర్థిక ఇబ్బందుల గురించి వేణు తాజాగా మాట్లాడుతూ.. నా మొదటి సినిమా ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు, నేను కొన్ని తీవ్రమైన ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నాను. అప్పులు చాలా ఉండేవి. ఒకరోజు నన్ను శ్రీవిష్ణు చూసి ఎందుకు మీరు ఇలా ఉంటారు ఎప్పుడు ఏదో బాధతో అని అడిగాడు. ఏమైన అప్పులు ఉన్నాయా అంటూ తెలుసుకున్నాడు. నేను కూడా చిన్న చిన్నవే అంటూ చెప్పాను. దీంతో నా పరిస్థితి తెలుసుకున్న శ్రీ విష్ణు ఆ మరుసటిరోజే నాకున్న అప్పులన్నీ తీర్చేశాడు. ఆయనకు ఏం అవసరం ఇది చేయడానికి.. అయిన కూడా చేశాడు. ఆరోజు శ్రీవిష్ణు చేసిన సహాయాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నా సినిమాకు కేవలం హీరో మాత్రమే కాదు, నా కష్టకాలంలో నాకు అండగా నిలబడిన ఒక దైవంగా భావిస్తాను అంటూ వేణు చెప్పుకోచ్చాడు.

## స్పిరిట్‌లో హిందీనటి కాజోల్ నటిస్తుందా?



ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుండగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రి ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## వారణాసి టైటిల్ సమస్య ఎదుర్కొంటోందా?




ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. 2027లో రాబోతున్న ఈ సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించినప్పటి నుంచి సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'వారణాసి' అనే టైటిల్‌ను తెలుగులో గతంలోనే వేరే నిర్మాణ సంస్థ రిజిస్టర్ చేసుకున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తాజాగా ఈ టైటిల్ వివాదం పరిష్కారమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. వేరే నిర్మాణ సంస్థ కేవలం తెలుగులో మాత్రమే ఈ టైటిల్‌ను రిజిస్టర్ చేసుకోవడంతో, చిత్ర బృందం తెలుగు వెర్షన్ టైటిల్‌లో స్వల్ప మార్పు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సినిమా పలు భాషల్లో విడుదల కానున్నందున, తెలుగులో మాత్రం 'రాజమౌళి వారణాసి' అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇతర అన్ని భాషల్లో మాత్రం 'వారణాసి' అనే ఒరిజినల్ టైటిల్‌నే కొనసాగించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై చిత్ర యూనిట్ త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఖలేజా సినిమా టైంలో కూడా ఇలా టైటిల్ వివాదం ఎదుర్కోగా.. మేకర్స్ ఆలోచించి మహేశ్ ఖలేజా అనే పేరుతో విడుదల చేయగా.. వివాదం సద్దమణిగింది.

## ప్రభాస్ లుక్ కనిపించకుండా వంగా జాగ్రత్తలు

**ఆరు నెలలపాటు పబ్లిక్ ఈవెంట్‌లకు దూరంగా రెబల్**



ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రానున్న మోస్ట్-అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'స్పిరిట్' గురించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల మొదలవ్వగా, దర్శకుడు సందీప్ వంగా ప్రభాస్ లుక్ విషయంలో అత్యంత గోప్యత పాటిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం 'స్పిరిట్' సినిమాలోని ప్రభాస్ పాత్ర లుక్‌ను అభిమానులకు సర్‌ప్రైజ్‌గా ఉంచాలని సందీప్ వంగా గట్టిగా నిర్ణయించుకున్నారు. అందుకే, ఈ లుక్ లీక్ అవ్వకుండా ఉండేందుకు, రాబోయే ఆరు నెలల పాటు ప్రభాస్‌ని పబ్లిక్ ఈవెంట్స్‌కు దూరంగా ఉండాలని కోరినట్లు సమాచారం. పబ్లిక్ ఈవెంట్లు, ఎయిర్‌పోర్ట్‌లలో ప్రభాస్ కనిపిస్తే, ఆయన లుక్‌ను అభిమానులు లేదా మీడియా ఫోటోలు తీసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కొన్ని నెలల పాటు ఎలాంటి ప్రచార కార్యకలాపాలు లేదా బహిరంగ కార్యక్రమాలకు హాజరు కాకూడదని ప్రభాస్, సందీప్ వంగా నిర్ణయించుకున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నిర్ణయం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినా సందీప్ వంగా ప్రభాస్‌ను ఏ విధంగా ప్రెజెంట్ చేయబోతున్నారో చూడాలనే ఉత్సాహం మాత్రం వారిలో ఎక్కువగా ఉంది. 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్ రాజ్, కాంచన ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787
ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787